LGTV

# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 12, | సంచిక 313, | పేజీలు -12 | బుధవారం - 17 - సెప్టెంబర్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094




## చుక్కలనంటిన బంగారం ధర.. కొండెక్కిన వెండి..

- మొట్టమొదటిసారిగా రూ. 1.10 లక్షలు దాటిన తులం బంగారం ధర
- అంతర్జాతీయ ఉద్రిక్తతలతో పసిడికి భారీగా పెరిగిన డిమాండ్
- అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గించనుందనే అంచనాలు
- కిలో వెండి ధర కూడా రూ. 1.29 లక్షలకు పైగా నమోదు
- దేశంలోని ప్రధాన నగరాల్లోనూ భారీగా పెరిగిన రేట్లు

## డ్రగ్స్ దందా.. 16,000 మంది విదేశీయులను వెనక్కి పంపనున్న కేంద్రం

### డ్రగ్స్ కేసుల్లో చిక్కుకున్న 16,000 మంది విదేశీయుల బహిష్కరణ




మాదకద్రవ్యాల ముఠాలపై కేంద్ర ప్రభుత్వం భారీ చర్యలు

ఎన్‌సీబీ నివేదిక ఆధారంగా కేంద్ర హోం శాఖ నిర్ణయం

జాబితాలో బంగ్లాదేశ్, నైజీరియా, మయన్మార్ దేశీయులు

కొత్త వలస చట్టం నిబంధనల ప్రకారం బహిష్కరణ ప్రక్రియ

ప్రస్తుతం వివిధ రాష్ట్రాల్లో డిటెన్షన్ కేంద్రాల్లో ఉన్న విదేశీయులు

## విదేశీ సంస్కృతికి కిమ్ చెక్.. హ్యాంబర్గర్, ఐస్‌క్రీమ్ పదాలపై నిషేధం!




హ్యాంబర్గర్, ఐస్‌క్రీమ్ పదాలకు బదులుగా ఉత్తర కొరియా పేర్లు

విదేశీ సంస్కృతిని అరికట్టేందుకే ఈ నిర్ణయమన్న కిమ్

నిబంధనలు ఉల్లంఘిస్తే బహిరంగ మరణశిక్షల హెచ్చరిక

## ఏపీ వ్యాప్తంగా వెయ్యి ఆలయాలు నిర్మిస్తున్నాం

### టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు

ప్రతి నియోజకవర్గంలో ఆరు వరకు ఆలయాలు నిర్మించాలని టీటీడీ నిర్ణయం

బ్రహ్మోత్సవాలను పరిశీలించనున్న ఇస్రో

10 రోజుల పాటు వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు

తిరుపతి: తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణను ఈసారి భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) శాస్త్రవేత్తలు పరిశీలించనున్నారని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. మంగళవారం జరిగిన ధర్మకర్తల



మండలి సమావేశం అనంతరం ఆయన మీడియాకు కీలక నిర్ణయాలను వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా వెయ్యి ఆలయాలను నిర్మించాలని నిర్ణయించినట్లు బీఆర్ నాయుడు తెలిపారు. మిగతా..2లో

# అంధ విద్యార్థులకు సంగీతంలో శిక్షణ

## సీఎం గారూ.. నన్ను మళ్లీ నడిపించారు..థాంక్యూ!

- విద్యార్థులు పాడిన పాటల సీడీని ముఖ్యమంత్రి ఆవిష్కరణ
- అంధులైన విద్యార్థినీ విద్యార్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగీత వాయిద్య పరికరాలు అందజేత
- రెండు కాళ్లు కోల్పోయి ఇక జీవితం అయిపోయిందని తీవ్ర ఆందోళనకు గురైన విద్యార్థికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోత్సాహం
- రెండు కాళ్లు విరిగి అచేతన స్థితిలో ఉన్న వ్యక్తికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయూత



కరీంనగర్ జిల్లా: అంధులైన విద్యార్థినీ విద్యార్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగీత వాయిద్య పరికరాలను అందించారు. కరీంనగర్ జిల్లాలో సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంధ విద్యార్థులకు జిల్లా యంత్రాంగం సంగీతంలో శిక్షణ అందించారు. అంధ విద్యార్థులు జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రిని కలుసుకోగా, ఈ సందర్భంగా సంగీత వాయిద్య పరికరాలను మిగతా..2లో



తెలంగాణ వేదికగా జరిగిన జైళ్ల శాఖ 7వ జాతీయ స్థాయి డ్యూటీ మీట్ 2025 లో పతకాలు సాధించిన క్రీడాకారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ నెల 9 నుంచి 11 వ తేదీ వరకు 7 వ 'అఖిల భారత ప్రిజన్ డ్యూటీ మీట్- 2025' హైదరాబాద్ వేదికగా జరిగింది. దేశంలోని వివిధ రాష్ట్రాలు పాల్గొన్న ఈ డ్యూటీ మీట్ పోటీల్లో మొత్తం 133 పతకాల్లో తెలంగాణ 28 (21 బంగారు, 3 కాంస్య) పతకాలు సాధించింది. డ్యూటీ మీట్ ముగిసిన సందర్భంగా అధికారులు విజేతలతో కలిసి మర్యాద పూర్వకంగా ముఖ్యమంత్రి గారిని కలిశారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన వారందరినీ ముఖ్యమంత్రి గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా గారు, జైళ్ల విభాగం డీజీ సౌమ్య మిశ్రా గారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కేరళను వణికిస్తున్న 'మెదడును తినే అమీబా'.. ఈ ఏడాది 18 మంది మృతి!

### కలవరపెడుతున్న అరుదైన బ్రెయిన్ ఇన్ఫెక్షన్

ఈ ఏడాది 67 కేసుల నమోదు, 18 మంది మృతి

తాజాగా తిరువనంతపురంలో 17 ఏళ్ల కుర్రాడికి వ్యాధి నిర్ధారణ

అనుమానంతో స్విమ్మింగ్ పూల్ మూసివేసిన అధికారులు

ఢిల్లీ: 'అమీబిక్ మెనింగోఎన్సెఫాలిటిస్' అనే అరుదైన బ్రెయిన్ ఇన్ఫెక్షన్ కేరళలో కలకలం రేపుతోంది. 'మెదడును తినే అమీబా'గా పిలిచే ఈ వ్యాధి కారణంగా మరణాల సంఖ్య పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా తిరువనంతపురానికి చెందిన 17 ఏళ్ల టీనేజర్‌కు ఈ ఇన్ఫెక్షన్ సోకినట్లు అధికారులు ధ్రువీకరించారు. దీంతో ఈ ఏడాది ఈ వ్యాధి బారిన పడి మరణించిన వారి సంఖ్య 18కి చేరింది. తాజా కేసు విషయానికి వస్తే, బాధిత కుర్రాడు తన స్నేహితులతో కలిసి అక్కులం టూరిస్ట్ విలేజ్‌లోని స్విమ్మింగ్ పూల్‌లో స్నానం చేశాడు. ఆ మరుసటి



రోజే అతడికి వ్యాధి లక్షణాలు కనిపించడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వెంటనే ఆ స్విమ్మింగ్ పూల్‌ను మూసివేసి, నీటి నమూనాలను పరీక్షల నిమిత్తం సేకరించారు. ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ సెప్టెంబర్ 14న విడుదల చేసిన గణాంకాల ప్రకారం మిగతా..2లో



## తెలంగాణలో అసమర్థ పాలన కొనసాగుతోంది

### కేటీఆర్ విమర్శలు

నాలాలో కొట్టుకుపోయిన ముగ్గురు వ్యక్తులు మూడు రోజులు గడుస్తున్నా వెలికితీయకపోవడంపై ఆగ్రహం

## గాజాలో ఇజ్రాయెల్ మారణహోమం..

### ఐరాస కమిషన్ సంచలన నివేదికపై ఇజ్రాయెల్ ఆగ్రహం

గాజాలో ఇజ్రాయెల్ మారణహోమానికి పాల్పడిందన్న ఐరాస కమిషన్




జాతి నిర్మూలన ఉద్దేశంతోనే దాడులు జరుగుతున్నాయని నివేదికలో వెల్లడి

ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన ఇజ్రాయెల్ ప్రభుత్వం

## అక్రమంగా అమెరికాలో అడుగుపెట్టి నేరాలకు పాల్పడితే ఉగాండా జైలుకే..!: ట్రంప్?

### అక్రమ వలసదారులకు అమెరికా అధ్యక్షుడి లేటెస్ట్ వార్నింగ్




భారత సంతతి వ్యక్తి హత్య నేపథ్యంలో ట్రంప్ స్పందన

బైడెన్ సర్కారు అవలంభించిన విధానాల వల్లే ఈ హత్య




## 'నానో బనానా'కు నకిలీలు...

- ఆ మాయలో పడొద్దు: విజయవాడ పోలీస్ కమిషనర్ హెచ్చరిక
- సోషల్ మీడియాలో కొత్త ట్రెండ్ 'నానో బనానా'
- ఫొటోలను 3డీ చిత్రాలుగా మార్చే ఏఐ టూల్‌కు యువత ఆకర్షణ
- ఇదే పేరుతో నకిలీ యాప్‌లు, లింకులతో సైబర్ మోసాలు
- క్లిక్ చేస్తే ఫోన్‌లోకి వైరస్, వ్యక్తిగత డేటా చోరీ
- అసలైన యాప్‌లు మాత్రమే వాడాలంటూ పోలీసుల హెచ్చరిక
- మోసపోతే 1930కి కాల్ చేయాలని అధికారుల సూచన

## ఆరోగ్యశ్రీని చంపి యూనివర్సల్ ఇన్సూరెన్స్ పేరుతో ప్రభుత్వం చేసేది మోసం

### ఆరోగ్యశ్రీ పథకాన్ని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది

ఏడాదిన్నరగా రూ. 2500 కోట్ల బకాయిలు పెండింగ్‌లో పెట్టారని ఆరోపణ

ప్రైవేట్ బీమాతో ముడిపెట్టి పథకాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శ

ట్రస్ట్ విధానంలోనే ఆరోగ్యశ్రీని కొనసాగించాలని కాంగ్రెస్ డిమాండ్

అమరావతి: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేస్తోందని, పేదల ఆరోగ్య సంజీవనిగా ఉన్న




ఈ పథకాన్ని "అనారోగ్యశ్రీ"గా మార్చిందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ఆరోపించారు. నెట్వర్క్ ఆసుపత్రులకు ఏడాదిన్నర కాలంగా సుమారు రూ. 2500 కోట్ల బకాయిలు చెల్లించకపోవడమే ఇందుకు నిదర్శనమని ఆమె విమర్శించారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "పేదల ఆరోగ్య సంజీవని ఆరోగ్యశ్రీ. దివంగత నేత డాక్టర్ వైఎస్సార్ మానస పుత్రిక ఈ పథకం. మిగతా..2లో

## రైతుకు రూ.3, బయట రూ.32..

# బాబు ఇదేం పాలన?

చంద్రబాబు సర్కార్‌పై జగన్ ఫైర్

కర్నూలులో కిలో ఉల్లి రూ.3, టమాటా రూ.1.5కు పడిపోయిందని జగన్ ఆవేదన

ప్రభుత్వ కొనుగోలు హామీలు ప్రకటనలకే పరిమితమయ్యాయని ఆరోపణ

ప్రభుత్వం వెంటనే పంటలను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్




ఆంధ్రప్రదేశ్‌లో రైతన్నలు ఎదుర్కొంటున్న సంక్షోభానికి చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణే కారణమని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఉద్ఘాటించారు. పంటలకు గిట్టుబాటు ధరలు దక్కని పరిస్థితులను ప్రస్తావిస్తూ బాబు సర్కార్‌పై తన ఎక్స్ ఖాతాలో ధ్వజమెత్తారాయన. చంద్రబాబుగారూ.. పంటలకు ధరల పతనంలో మీరు సాధించిన రికార్డులు ఇంకెవ్వరికీ సాధ్యం కావు. కర్నూలులో కిలో ఉల్లి మూడు రూపాయలేనా! రూపాయిన్నరకే కిలో టమోటానా! ఇవేం ధరలు? రైతు అనేవాడు బతకొద్దా?. కొన్ని వారాలుగా రైతులు లబోదిబో మంటున్నా మీరు కనికరం కూడా చూపడంలేదు కదా? ఒక ముఖ్యమంత్రిగా ఉంటూ రైతులను ఆదుకోవడంలో ఇంత నిర్లక్ష్యం చూపుతారా? ఇక ప్రభుత్వం ఉండికూడా ఏం లాభం? ప్రజలు, రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోని ప్రభుత్వం ఉన్నా లేనట్టేకదా?.. మిగతా..2లో

# డ్రగ్స్ దందా.. 16,000 మంది విదేశీయులను వెనక్కి పంపనున్న కేంద్రం

ఢిల్లీ: మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. దేశవ్యాప్తంగా డ్రగ్స్ సంబంధిత కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న సుమారు 16,000 మంది విదేశీ పౌరులను దేశం నుంచి బహిష్కరించేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) సమర్పించిన నివేదిక ఆధారంగా ఈ భారీ బహిష్కరణ ప్రక్రియకు కేంద్రం శ్రీకారం చుట్టింది. ఇటీవలి కాలంలో మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధించి చేపట్టిన అతిపెద్ద చర్యల్లో ఇది ఒకటిగా నిలవనుంది. డ్రగ్స్ స్మగ్లింగ్ నుంచి రవాణా వరకు వివిధ రకాల నేరారోపణలు ఎదుర్కొంటున్న విదేశీయులను గుర్తించి, వారి జాబితాను ఎన్‌సీబీ సిద్ధం చేసింది. ఈ జాబితాను ఇప్పటికే హోం మంత్రిత్వ శాఖతో పాటు సంబంధిత ఏజెన్సీలకు అందజేసినట్లు సమాచారం. బహిష్కరణకు గురికానున్న వారిలో బంగ్లాదేశ్, ఫిలిప్పీన్స్, మయన్మార్, మలేషియా, ఘనా, నైజీరియా వంటి దేశాలకు చెందిన వారు ఉన్నారు. ప్రస్తుతం వీరంతా దేశంలోని పలు రాష్ట్రాల్లో ఉన్న డిటెన్షన్ కేంద్రాల్లో అదుపులో ఉన్నారు. కొత్తగా అమల్లోకి వచ్చిన వలస చట్టంలోని నిబంధనల ప్రకారం వీరిని వారి సొంత దేశాలకు పంపించే ప్రక్రియను చేపట్టనున్నారు.

# విదేశీ సంస్కృతికి కిమ్ చెక్.. హ్యాంబర్గర్, ఐస్‌క్రీమ్ పదాలపై నిషేధం!

ఉత్తర కొరియా: ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్ మరోసారి తన విచిత్రమైన నిర్ణయాలతో ప్రపంచం దృష్టిని ఆకర్షించారు. తమ దేశంలో పాశ్చాత్య సంస్కృతి ప్రభావం ఉండకూడదన్న ఉద్దేశంతో 'హ్యాంబర్గర్', 'ఐస్‌క్రీమ్', 'కరావోకే' వంటి సాధారణ పదాల వాడకంపై నిషేధం విధించారు. విదేశీ, ముఖ్యంగా దక్షిణ కొరియా పదజాలం స్థానంలో దేశీయ పదాలను మాత్రమే ఉపయోగించాలని కఠినమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కొత్త నిబంధనల ప్రకారం ఇకపై హ్యాంబర్గర్‌ను 'రొట్టెల మధ్య రుబ్బిన గొడ్డు మాంసం' (దాజిన్-గోగి గ్యోపాంగ్) అని పిలవాలి. అలాగే ఐస్‌క్రీమ్‌ను 'ఎసుకిమో'గా, కరావోకేను 'తెరపై సంగీత పరికరం'గా వ్యవహరించాలి. ముఖ్యంగా వోన్సన్ బీచ్ రిసార్టులో పనిచేసే టూరిస్ట్ గైడ్లకు ఈ విషయంలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు 'డైలీ ఎన్‌కే' అనే వార్తా సంస్థ నివేదించింది. పర్యాటకులతో మాట్లాడేటప్పుడు ప్రభుత్వం నిర్దేశించిన పదాలనే తప్పనిసరిగా వాడాలని వారికి స్పష్టం చేశారు. కేవలం పదాలకే ఈ నిషేధం పరిమితం కాలేదు. విదేశీ సంస్కృతి, ముఖ్యంగా శత్రు దేశాల నుంచి వచ్చే సమాచారంపై ప్రభుత్వం తీవ్రమైన అణచివేత ధోరణిని అవలంబిస్తోందని ఐక్యరాజ్యసమితి నివేదిక ఒకటి వెల్లడించింది. 2014 నుంచే ఈ ఆంక్షలు కఠినతరం కాగా, 2015లో విదేశీ మీడియా కంటెంట్ చూడటం, పంపిణీ చేయడమే కాకుండా, సామ్యవాద సిద్ధాంతానికి విరుద్ధమైన పదాలు వాడటాన్ని కూడా నేరంగా పరిగణిస్తూ చట్టాలు చేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారికి బహిరంగ మరణశిక్షలు సైతం విధిస్తున్నట్లు ఐరాస సమీక్షలో తేలింది. ప్రజల్లో భయాన్ని నాటడమే దీని వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశమని ఆ నివేదిక పేర్కొంది. 'సామ్యవాద వ్యతిరేక' కార్యకలాపాలను అరికట్టేందుకు ఓ ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఇళ్లపై దాడులు నిర్వహిస్తున్నప్పటికీ, చాలామంది పౌరులు రహస్యంగా విదేశీ కంటెంట్‌ను చూస్తున్నారని కూడా కథనాలు వస్తున్నాయి.

# చుక్కలనంటిన బంగారం ధర.. కొండెక్కిన వెండి..

ఢిల్లీ: బంగారం ధర సరికొత్త చరిత్ర సృష్టించింది. దేశీయ మార్కెట్లో మంగళవారం తులం (10 గ్రాములు) పసిడి ధర తొలిసారిగా రూ. 1,10,000 మార్కును దాటి జీవితకాల గరిష్ఠాన్ని నమోదు చేసింది. అంతర్జాతీయంగా నెలకొన్న రాజకీయ ఉద్రిక్తతలు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించవచ్చన్న బలమైన అంచనాల నేపథ్యంలో పెట్టుబడిదారులు బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా భావించడంతో ధరలు ఆకాశాన్నంటాయి. ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ (ఐబీజేఏ) వెల్లడించిన గణాంకాల ప్రకారం, మంగళవారం ఉదయం 10:17 గంటల సమయానికి 24 క్యారెట్ల బంగారం గ్రాము ధర రూ. 10,951గా ఉంది. అంతకుముందు ట్రేడింగ్‌లో 10 గ్రాముల ధర ఏకంగా రూ. 1,10,650కి చేరి ఆల్ టైమ్ రికార్డు సృష్టించింది. సోమవారం ముగింపు ధర రూ. 1,09,820తో పోలిస్తే ఇది గణనీయమైన పెరుగుదల. అంతర్జాతీయంగా కూడా స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు 3,679 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోందని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తెలిపింది. జరగనున్న అమెరికా ఫెడరల్ రిజర్వ్ సమావేశంలో వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల వరకు తగ్గించే అవకాశం 96.4 శాతం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీనికి తోడు డాలర్ బలహీనపడటం కూడా పసిడి పరుగుకు దోహదం చేస్తోందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. బంగారంతో పాటు వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో అక్టోబర్ ఫ్యూచర్స్ కిలో వెండి ధర రూ. 1,29,452 వద్ద ట్రేడ్ అయింది. ఎలక్ట్రిక్ వాహనాలు, సోలార్ ప్యానెళ్ల తయారీలో వెండి వాడకం పెరగడం కూడా ధరల పెరుగుదలకు కారణంగా నిలుస్తోంది. దేశంలోని ప్రధాన నగరాల్లోనూ బంగారం ధరలు భారీగా పెరిగాయి. 10 గ్రాముల పసిడి ధర ఢిల్లీలో రూ. 1,10,260, ముంబైలో రూ. 1,10,450, బెంగళూరులో రూ. 1,10,540, కోల్‌కతాలో రూ. 1,10,310గా ఉంది. అన్ని నగరాల కంటే చెన్నైలో అత్యధికంగా రూ. 1,10,770గా నమోదైంది. మరోవైపు, భారత్‌లో గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్)లోకి ఆగస్టు నెలలో 233 మిలియన్ డాలర్ల పెట్టుబడులు రావడం గమనార్హం.

# గాజాలో ఇజ్రాయెల్ మారణహోమం.. ఐరాస కమిషన్ సంచలన నివేదికపై ఇజ్రాయెల్ ఆగ్రహం

గాజా: గాజాలో ఇజ్రాయెల్ మారణహోమానికి పాల్పడిందంటూ ఐక్యరాజ్యసమితికి చెందిన స్వతంత్ర దర్యాప్తు కమిషన్ సంచలన నివేదిక విడుదల చేసింది. 2023లో హమాస్‌తో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇజ్రాయెల్ బలగాలు గాజా పాలస్తీనియులపై జాతి నిర్మూలనకు పాల్పడ్డాయని చెప్పడానికి బలమైన ఆధారాలున్నాయని నివేదిక పేర్కొంది. ఈ యుద్ధంలో ఇజ్రాయెల్ మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడిందని కమిషన్ ఆరోపించింది. అంతర్జాతీయ చట్టం ప్రకారం నిర్వచించిన ఐదు మారణహోమ చర్యల్లో నాలుగింటికి ఇజ్రాయెల్ పాల్పడిందని కమిషన్ తన 72 పేజీల నివేదికలో పేర్కొంది. ఒక వర్గానికి చెందిన వారిని చంపడం, వారికి తీవ్రమైన శారీరక, మానసిక హాని కలిగించడం, ఉద్దేశపూర్వకంగా ఆ సమూహాన్ని నాశనం చేసే పరిస్థితులను సృష్టించడం, జననాలను నిరోధించడం వంటి చర్యలు ఇందులో ఉన్నాయని వివరించింది. ఇజ్రాయెల్ నేతల వ్యాఖ్యలు, సైన్యం ప్రవర్తించిన తీరే వారి జాతి నిర్మూలన ఉద్దేశానికి నిదర్శనమని కమిషన్ అభిప్రాయపడింది. అయితే, ఈ నివేదికను ఇజ్రాయెల్ తీవ్రంగా ఖండించింది. ఇదొక 'వక్రీకరించిన, తప్పుడు నివేదిక' అని కొట్టిపారేసింది. ఈ కమిషన్‌లోని నిపుణులు 'హమాస్ ప్రతినిధులుగా' పనిచేస్తున్నారని ఇజ్రాయెల్ విదేశాంగ శాఖ ఆరోపించింది. "వాస్తవానికి ఇజ్రాయెల్‌లో మారణహోమానికి ప్రయత్నించింది హమాస్. 1,200 మందిని చంపి, మహిళలపై అత్యాచారాలు చేసి, కుటుంబాలను సజీవ దహనం చేసింది" అని ఇజ్రాయెల్ గుర్తుచేసింది. ఈ నివేదిక నిరాధారమైనదని ఇజ్రాయెల్ సైనిక అధికారి ఒకరు తెలిపారు. 2023 అక్టోబర్ 7న హమాస్ ఇజ్రాయెల్‌పై ఆకస్మికదాడి చేసి సుమారు 1,200 మందిని చంపడంతో ఈ యుద్ధం మొదలైంది. దీనికి ప్రతిగా ఇజ్రాయెల్ గాజాపై సైనిక చర్య ప్రారంభించింది. అప్పటి నుంచి ఇప్పటివరకు గాజాలో 64,905 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని అక్కడి ఆరోగ్య శాఖ చెబుతోంది. గాజాలో 90 శాతానికి పైగా ఇళ్లు ధ్వంసమయ్యాయని, ఆరోగ్య, విద్య, పారిశుద్ధ్య వ్యవస్థలు కుప్పకూలాయని, తీవ్ర ఆహార కొరత ఏర్పడిందని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి 2021లో ఈ స్వతంత్ర అంతర్జాతీయ దర్యాప్తు కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ నివేదిక ఐరాస అధికారిక ప్రకటన కానప్పటికీ, యుద్ధంపై ఇప్పటివరకు వచ్చిన అత్యంత బలమైన నివేదికగా దీనిని పరిగణిస్తున్నారు.

# 19న ఛలో మెడికల్ కాలేజ్..! తాడోపేడో తేల్చుకోనున్న వైసీపీ..!

అమరావతి: ఏపీలో పీపీపీ విధానంలో 10 కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటుకు చంద్రబాబు సర్కార్ తీసుకున్న నిర్ణయంపై వివాదం నెలకొంది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఇప్పటికే వైసీపీ వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తోంది. గత వైసీపీ హయాంలో ఒక్క మెడికల్ కాలేజీ కూడా కట్టలేదని అధికార కూటమి పార్టీలు చేస్తున్న విమర్శలకు కౌంటర్ ఇచ్చేందుకు ఇప్పటికే ఆ పార్టీ నేతలు వివిధ ప్రాంతాల్లో కాలేజీలను సందర్శిస్తున్నారు. ఇదే క్రమంలో రాష్ట్రంలో ఒకేసారి అన్ని మెడికల్ కాలేజీల సందర్శనకు వైసీపీ సిద్ధమైంది. ఈనెల 19న వైయస్సార్‌సీపీ 'ఛలో మెడికల్ కాలేజ్'కార్యక్రమం చేపట్టనున్నట్టు ఇవాళ ప్రకటించింది. పార్టీ విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిస్తామని వెల్లడించింది. తమ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన 10 కొత్త మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 19న 'ఛలో మెడికల్ కాలేజ్' చేపడుతున్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఈ నెల 19న ఆయా మెడికల్ కాలేజీల వద్దకు వెళ్లే పార్టీ యువజన, విద్యార్థి విభాగాల ప్రతినిధులు అక్కడ వాస్తవాలు ప్రజలకు వివరిస్తారని పార్టీ తెలిపింది. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఇవాళ మీడియాతో మాట్లాడిన పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా, పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య ఓ ప్రకటన విడుదల చేశారు. పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున 'ఛలో మెడికల్ కాలేజీ'లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. రాష్ట్రంలో వైసీపీ హయాంలో మెడికల్ కాలేజీలు ఏర్పాటు కాలేదని, కేవలం సగం సగం బిల్డింగ్ లు కట్టి వదిలేసారని ఆరోపిస్తూ టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఆయా ప్రాంతాలకు వెళ్తున్నారు. దీనికి కౌంటర్ గా ఇప్పుడు వైసీపీ కూడా తాము కట్టిన మెడికల్ కాలేజీల్ని ప్రజలకు చూపించడం ద్వారా వాస్తవాలు బయటపెడతామని ప్రకటించింది. అయితే ప్రభుత్వం దీనికి అనుమతిస్తుందా లేదా అన్నది తేలాల్సి ఉంది.

# అక్రమంగా అమెరికాలో అడుగుపెట్టి నేరాలకు పాల్పడితే ఉగాండా జైలుకే..!: ట్రంప్?

అమెరికా: అమెరికాలోకి అక్రమంగా ప్రవేశిస్తే ఉగాండా, ఎస్వాటిని, సౌత్ సూడాన్ లలోని జైళ్లకు పంపిస్తామని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. స్వదేశాలలో నేరాలు చేసి పారిపోయి తమ దేశంలోకి వస్తున్నారని అక్రమ వలసదారులపై ఆయన మండిపడ్డారు. అమెరికాలోకి వచ్చి మళ్లీ నేరాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బైడెన్ సర్కారు అవలంభించిన విధానాల వల్ల నేరస్థులు అమెరికా గడ్డపై స్వేచ్ఛగా తిరుగుతున్నారని విమర్శించారు. డల్లాస్ లో భారత సంతతికి చెందిన నాగమల్లయ్య దారుణ హత్యపై స్పందిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. నాగమల్లయ్యను చంపిన హంతకుడు యోర్డానిస్ కోబోస్ మార్టినెజ్ క్యూబా పౌరుడని, అమెరికాలోకి అక్రమంగా వచ్చాడని తెలిపారు. గతంలో చిన్న పిల్లలపై అఘాయిత్యం, వాహనాల దొంగతనం కేసులో మార్టినెజ్ ను పోలీసులు జైలుకు పంపించారని చెప్పారు. అయితే, బైడెన్ ప్రభుత్వ విధానాల వల్ల మార్టినెజ్ జైలు నుంచి విడుదలయ్యాడని, తాజాగా నాగమల్లయ్యను హత్య చేశాడని తెలిపారు. చట్టాలను కఠినంగా అమలు చేసి ఉంటే మార్టినెజ్ బయటకు వచ్చేవాడు కాదన్నారు. మార్టినెజ్ ను క్యూబాకు డిపోర్ట్ చేసే ప్రయత్నం చేసినా ఆ దేశం అంగీకరించలేదన్నారు. అందుకే తమ ప్రభుత్వం ఇలాంటి నేరస్థులను అటు వారి స్వదేశానికి పంపకుండా, ఇటు అమెరికాలోనూ ఉండనివ్వకుండా మూడో దేశానికి పంపిస్తున్నామని ట్రంప్ పేర్కొన్నారు. ఇలాంటి నేరస్థులను ఉగాండా, ఎస్వాటిని, సౌత్ సూడాన్ వంటి దేశాలకు పంపించి, అక్కడి జైళ్లలో ఉంచుతున్నామని తెలిపారు. అమెరికాలోకి అక్రమంగా వచ్చి నేరాలకు పాల్పడే వారికి ఇదే గతి పడుతుందని ట్రంప్ హెచ్చరించారు.

# 'నానో బనానా'కు నకిలీలు...ఆ మాయలో పడొద్దు

అమరావతి: సోషల్ మీడియాలో ప్రస్తుతం గూగుల్ జెమిని 'నానో బనానా' అనే కొత్త ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ట్రెండ్ యువతను విపరీతంగా ఆకర్షిస్తోంది. సాధారణ ఫొటోలను అప్‌లోడ్ చేసి, చిన్న సందేశం ఇస్తే చాలు... క్షణాల్లో వాటిని అద్భుతమైన 3డీ చిత్రాలుగా, యోధుల రూపంలోకి లేదా పాతకాలం నాటి చిత్రాలుగా మార్చేస్తుండటంతో దీనిపై అందరూ ఆసక్తి చూపుతున్నారు. అయితే, ఇదే అదనుగా సైబర్ నేరగాళ్లు రంగంలోకి దిగారు. ఈ ట్రెండ్ పేరుతో నకిలీ యాప్‌లు, లింకులు సృష్టించి అమాయకులను మోసం చేస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు హెచ్చరించారు. ఈ మేరకు విజయవాడ పోలీస్ కమిషనరేట్ సోషల్ మీడియాలో ఓ ప్రకటన వెలువరించింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న 'నానో బనానా' పేరుతో సైబర్ కేటుగాళ్లు నకిలీ లింకులను సర్క్యులేట్ చేస్తున్నారని పోలీసులు వెల్లడించారు. ఏది అసలు, ఏది నకిలీ అని తెలియక చాలామంది ఈ లింకులను క్లిక్ చేసి మోసపోతున్నారని తెలిపారు. ఆ లింక్‌ను నొక్కగానే వినియోగదారుల ఫోన్ లేదా కంప్యూటర్‌లోకి ప్రమాదకరమైన వైరస్ ప్రవేశిస్తుందని, దీని ద్వారా వ్యక్తిగత ఫొటోలు, బ్యాంకింగ్ వివరాలు, పాస్‌వర్డ్‌లు వంటి సున్నితమైన సమాచారాన్ని నేరగాళ్లు సులభంగా దొంగిలిస్తున్నారని వివరించారు. ఆ తర్వాత బ్యాంకు ఖాతాల్లోని డబ్బును ఖాళీ చేస్తున్నారని తెలిపారు. అసలైన 'నానో బనానా' ఏఐ టూల్ గూగుల్ జెమినీకి చెందినదని స్పష్టం చేశారు. బ్రౌజర్‌లో https://gemini.google.com అని టైప్ చేసి, 'జెమినీ నానో బనానా ఏఐ ఇమేజ్ జనరేటర్' ద్వారా సురక్షితంగా ఫొటోలను ఎడిట్ చేసుకోవచ్చని, ఇదే అసలైన వెబ్‌సైట్ అని, ఇతర నకిలీ లింకుల జోలికి వెళ్లవద్దని పోలీసులు సూచించారు.

ఈ జాగ్రత్తలు తప్పనిసరి..

సోషల్ మీడియాలో కనిపించే అనుమానాస్పద లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దు. మీ ఓటీపీ, పాస్‌వర్డ్, బ్యాంకు వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దు. తెలియని నంబర్ల నుంచి వచ్చే మెసేజ్‌లను వెంటనే డిలీట్ చేయండి. ఒకవేళ పొరపాటున అనుమానాస్పద లింక్ క్లిక్ చేశారని భావిస్తే, వెంటనే ఫోన్‌ను ఫ్యాక్టరీ రీసెట్ చేసుకోవడం ఉత్తమం. దీనివల్ల వైరస్ తొలగిపోతుంది. ఏదైనా మోసానికి గురైతే తక్షణమే సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కి కాల్ చేయడం లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలి.

# ఏపీ వ్యాప్తంగా వెయ్యి ఆలయాలు నిర్మిస్తున్నాం

మొదటి పేజి తరువాయి

బీఆర్ నాయుడు తెలిపారు. మతమార్పిడులను అరికట్టే లక్ష్యంతో శ్రీవాణి ట్రస్టుకు వచ్చే నిధులను ఈ ఆలయాల నిర్మాణానికి వినియోగిస్తామని స్పష్టం చేశారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఆరు ఆలయాల వరకు నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రధానంగా శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై చర్చించినట్లు ఛైర్మన్ తెలిపారు. ఈనెల 23న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరగనుండగా, 24 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు ఉత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. సెప్టెంబర్ 24న మీన లగ్నంలో ధ్వజారోహణం ఉంటుందని, అదే రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని వెల్లడించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పది రోజుల పాటు సిఫార్సు లేఖలపై జారీ చేసే వీఐపీ బ్రేక్ దర్శనాలను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు బీఆర్ నాయుడు ప్రకటించారు. ఈనెల 28న జరిగే శ్రీవారి గరుడ సేవకు సుమారు 3 లక్షల మందికి పైగా భక్తులు తరలివస్తారని అంచనా వేస్తున్నామన్నారు. భక్తుల రద్దీలో చిన్నపిల్లలు తప్పిపోకుండా ఉండేందుకు, వారి భద్రత కోసం తొలిసారిగా జియో ట్యాగింగ్ విధానాన్ని అమలు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. అంతకుముందు, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, ఇతర బోర్డు సభ్యులతో కలిసి శ్రీవారి బ్రహ్మోత్సవాల బుక్‌లెట్-2025ను ఆవిష్కరించారు.

# కేరళను వణికిస్తున్న 'మెదడును తినే అమీబా'..

మొదటి పేజి తరువాయి

సెప్టెంబర్ 14న విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఈ ఏడాది కేరళలో మొత్తం 67 కేసులు నమోదు కాగా, వారిలో 18 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇటీవలే మలప్పురం జిల్లాకు చెందిన శోభన (56), సుల్తాన్ బతేరికి చెందిన రతీష్ (45) అనే ఇద్దరు వ్యక్తులు కూడా ఇదే వ్యాధితో చికిత్స పొందుతూ కోజికోడ్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో మరణించారు. వరుస మరణాల నేపథ్యంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది.

## ప్రజలకు ఆరోగ్య శాఖ మంత్రి హెచ్చరిక

ఈ అంశంపై కేరళ ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్ మాట్లాడుతూ ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. "నిల్వ ఉన్న నీటిలో, మురికి నీటిలో, పశువులు స్నానం చేసే జలాశయాల్లో ముఖం కడుక్కోవడం గానీ, స్నానం చేయడం గానీ చేయవద్దు. బావుల్లో శాస్త్రీయంగా క్లోరినేషన్ చేయాలి. వాటర్ థీమ్ పార్కులలోని స్విమ్మింగ్ పూల్స్‌లో సరైన మోతాదులో క్లోరిన్ కలపాలి" అని సూచించారు. ఈ అమీబా ముక్కు ద్వారానే మెదడులోకి ప్రవేశిస్తుందని, కాబట్టి స్నానం చేసేటప్పుడు ముక్కులోకి నీరు వెళ్లకుండా జాగ్రత్త పడాలని మంత్రి హెచ్చరించారు.

# అంధ విద్యార్థులకు సంగీతంలో శిక్షణ

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా సంగీత వాయిద్య పరికరాలను అందించారు. విద్యార్థులు పాడిన పాటల సీడీని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. విద్యార్థులు ముఖ్యమంత్రి ఎదుట పాట పాడి వినిపించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ గారు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ గారు, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి గారు, కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి గారితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

సీఎం గారూ.. నన్ను మళ్లీ నడిపించారు..థాంక్యూ!

రెండు కాళ్లు కోల్పోయి ఇక జీవితం అయిపోయిందని తీవ్ర ఆందోళనకు గురైన ఆ విద్యార్థికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించిన ప్రోత్సాహంతో కొత్త ఆశలు చిగురించాయి. ముఖ్యమంత్రి గారు చూపించిన దాతృత్వానికి ఆ విద్యార్థి, అతనితో పాటు కుటుంబ సభ్యులు జూబ్లీహిల్స్ నివాసంలో రేవంత్ రెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. వరంగల్ జిల్లా దామెర మండలం పులకుర్తి గ్రామానికి చెందిన గుండేటి రాహుల్ జీవితంలో ఐఐటీ సాధించాలన్న పట్టుదలతో తల్లిదండ్రుల ప్రోత్సాహంతో 2024 నవంబర్ 2 న రాజస్థాన్ కోటాలో శిక్షణ కోసం రైలులో ప్రయాణిస్తున్న సందర్భంలో గుర్తుతెలియని దుండగులు ఆ విద్యార్థిపై దాడి చేసి రైలు నుంచి బయటకు తోసేశారు. ఈ ఘటనలో విద్యార్థి తన రెండు కాళ్లను పూర్తిగా కోల్పోయాడు. ఈ విషయం ముఖ్యమంత్రి గారి దృష్టికి వచ్చినప్పుడు మానవతా దృక్పథంతో స్పందించి, ఎంతో భవిష్యత్తు ఉన్న ఆ విద్యార్థికి అత్యంత అధునాతన కృత్రిమ కాళ్లను అమర్చే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు రాహుల్‌ను నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి దాదాపు 10 లక్షలకు పైగా వెచ్చించి ఆ యువకుడికి ఆధునిక కృత్రిమ కాళ్లను అమర్చారు. కొద్ది రోజులుగా ఒక్కో అడుగు వేస్తూ నడవడం ప్రారంభించిన రాహుల్ ఇప్పుడు సంపూర్ణంగా కోలుకుని ఆత్మ విశ్వాసంతో నడవగలుగుతున్నాడు. రెండు కాళ్లు కోల్పోయిన తనకు మళ్లీ నడవగలిగే విధంగా అన్ని రకాలుగా సహాయ, సహకారాలు అందించిన ముఖ్యమంత్రి గారికి రాహుల్ కుటుంబ సభ్యులతో కలిసివచ్చి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి గారు రాహుల్ భుజం తట్టి భవిష్యత్తులో బాగా చదువుకుని రాణించాలని ప్రోత్సహించారు.



## రెండు కాళ్లు విరిగి అచేతన స్థితిలో ఉన్న వ్యక్తికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయూత

రోడ్డుపై వెళుతున్నప్పుడు ఒక వాహనం బలంగా ఢీ కొట్టడంలో రెండు కాళ్లు విరిగి అచేతన స్థితిలో ఉన్న వ్యక్తికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయూతనందించారు. నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారు. మూడు రోజుల కిందట వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్ గారు నిమ్స్ ఆసుపత్రిలో వైద్యుడి వద్దకు వెళ్లినప్పుడు అక్కడ రెండు కాళ్లు, దవడ ఎముక విరిగిన ఒక యువకుడు దయనీయ స్థితిలో ఉన్న వ్యక్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కడప జిల్లాకు చెందిన కరీముల్లా చెర్లపల్లిలోని ఒక ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నాడు. కంపెనీలో పని ముగించుకుని ఇంటికి వెళుతున్న సమయంలో వేగంగా వచ్చిన ఒక వాహనం ఢీ కొట్టడంతో రెండు కాళ్లు విరగడమే కాకుండా పలు గాయాలతో అపస్మార స్థితిలోకి వెళ్లాడు. తర్వాత కరీముల్లాను నిమ్స్ ఆస్పత్రిలో చేర్పించగా విరిగిన కాలికి డాక్టర్ లలిత్ మోహన్ గారు ఆపరేషన్ చేశారు. ఈ వివరాలను తెలుసుకున్న వనపర్తి ఎస్పీ గారు విషయాన్ని ముఖ్యమంత్రి కార్యాలయానికి అందించారు. ముఖ్యమంత్రి గారి ఓఎస్డీ వేముల శ్రీనివాస్ గారు విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి ఆ వ్యక్తి చికిత్సకయ్యే ఖర్చు రూ. 2.50 లక్షల రూపాయల మేరకు ఎల్ఓసీ జారీ చేయాలని ఆదేశించారు. చికిత్సకు అయిన ఖర్చును ఎలా చెల్లించాలో తెలియక తీవ్ర ఆందోళన పడుతున్న సమయంలో మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించి సహాయ సహకారాలు అందించారని పేర్కొంటూ, ముఖ్యమంత్రి గారికి కరీముల్లా కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు.

# ఆరోగ్యశ్రీని చంపి యూనివర్సల్ ఇన్సూరెన్స్ పేరుతో ప్రభుత్వం చేసేది మోసం

మొదటి పేజి తరువాయి

ఆరోగ్యశ్రీ పేద కుటుంబాలకు మరో పునర్జన్మ. ఎంత పెద్ద జబ్బు చేసినా ప్రాణానికి భరోసా. ఇంతటి మహత్తరమైన పథకాన్ని కూటమి ప్రభుత్వం భ్రష్టు పట్టించింది. ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చింది. ఏడాదిన్నరగా రూ.2500 వేల కోట్లు బకాయిలు ఆసుపత్రులకు పెండింగ్ పెట్టారంటే ఆరోగ్యశ్రీ అమలుపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధి ఏంటో తేటతెల్లమయ్యింది. బకాయిల భారం పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగం. ఆరోగ్యశ్రీని చంపి యూనివర్సల్ ఇన్సూరెన్స్ పేరుతో ప్రభుత్వం చేసేది మోసం. పథకాన్ని ప్రైవేట్ బీమాతో ముడిపెట్టడం అంటే ప్రజారోగ్యానికి ఎసరు పెట్టడమే. ఎన్నికల్లో చంద్రబాబు ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా అన్నారు. ఇప్పుడు 10 శాతానికి కుదించి రూ.2.5 లక్షల ప్రైవేట్ బీమాతో సరిపెడుతున్నారు. పేద ప్రజల ప్రాణాలు కాపాడే ఆరోగ్యశ్రీపై ఇన్ని కుట్రలు ఎందుకు? ఎవరిపై ఈ కక్ష? ఎందుకు నిర్వీర్యం చేస్తున్నారు? ఎవరి లాభం కోసం ఇదంతా చేస్తున్నారు? ఏడాదికి ఆరోగ్యశ్రీ కింద రూ.4వేల కోట్ల కేటాయింపుకి మనసు రాని ప్రభుత్వానికి, ఇన్సూరెన్స్ కంపెనీలకు దోచిపెట్టడానికి వేల కోట్లు ఎక్కడ నుంచి వస్తాయి? ఆరోగ్యశ్రీ కింద 1.60 కోట్ల కుటుంబాలకు ప్రభుత్వం చెల్లించే దాని కన్నా.. బీమా కంపెనీలు ఇచ్చేది తక్కువనా? రూ.2.5 లక్షల లోపు ఆరోగ్య బీమా ఏంటి... ఆపై ఖర్చును ట్రస్ట్ చెల్లించడం ఏంటి? . దేశంలో ప్రైవేట్ బీమా అమలు చేసిన 18 రాష్ట్రాల్లో తిరిగి 16 రాష్ట్రాలు ప్రభుత్వ ట్రస్ట్ విధానానికి మార్చుకున్నాయి. ప్రైవేట్ బీమా భారం తప్ప లాభం కాదని ఒప్పుకున్నాయి. ట్రస్ట్ విధానంలో ఇంతకాలం నడిచే మన రాష్ట్రంలో, ఇప్పుడు ప్రైవేట్ బీమాను ప్రారంభించడంలో ఆంతర్యం ఏంటో చంద్రబాబు సమాధానం చెప్పాలి. వెంటనే ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రైవేట్ కి లింక్ పెట్టే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోండి. ట్రస్ట్ విధానంలోనే ప్రభుత్వమే ఆరోగ్యశ్రీ పథకాన్ని నడపండి. ఆసుపత్రులకు బకాయిలు పడ్డ రూ.2500 కోట్లను తక్షణం చెల్లించండి. వెంటనే సమ్మెను విరమింపజేయండి. ఉన్నపళంగా ఆరోగ్యశ్రీ సేవలను కొనసాగించేలా చర్యలు చేపట్టండి. ప్రజారోగ్యంపై చెలగాటలు ఆడొద్దని, రాజకీయాలు ఆపాదించవద్దని, ఆరోగ్య శ్రీ సేవలను విస్తరింపజేయాలని కూటమి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం" అని షర్మిల స్పష్టం చేశారు.

# రైతుకు రూ.3, బయట రూ.32.. బాబు ఇదేం పాలన?

మొదటి పేజి తరువాయి

అమరావతి: ఉల్లి, టమాటా పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోతున్నారని, ఇందుకు చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే కారణమని వైసీపీ అధినేత జగన్ మండిపడ్డారు. ఈ మేరకు తన 'ఎక్స్' ఖాతా వేదికగా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. పంట ధరల పతనంలో చంద్రబాబు ప్రభుత్వం కొత్త రికార్డులు సృష్టిస్తోందని జగన్ ఎద్దేవా చేశారు. "కర్నూలులో కిలో ఉల్లి ధర కేవలం మూడు రూపాయలు, కిలో టమాటా రూపాయిన్నరకు పడిపోయింది. ఈ ధరలతో రైతు ఎలా బతకాలి?" అని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. గత కొన్ని వారాలుగా రైతులు తీవ్ర ఆవేదనతో గగ్గోలు పెడుతున్నా, ప్రభుత్వం కనీసం కనికరం చూపడం లేదని దుయ్యబట్టారు. ప్రజలు, రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోలేని ప్రభుత్వం ఉండి ఏం లాభమని ఆయన నిలదీశారు. క్వింటా ఉల్లిని రూ.1,200కు కొనుగోలు చేస్తామన్న ప్రభుత్వ ప్రకటనలు కేవలం నామమాత్రంగానే మిగిలిపోయాయని జగన్ ఆరోపించారు. కర్నూలు మార్కెట్‌లో తూతూమంత్రంగా వేలం నిర్వహించి, కొనేవారు లేరనే అభిప్రాయాన్ని కలిగించే ప్రయత్నం చేశారని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధర దక్కడం లేదని, కానీ అదే ఉల్లిపాయలు ఆన్‌లైన్ స్టోర్లలో కిలో రూ.29 నుంచి రూ.32 వరకు, రైతు బజార్లలో రూ.25కు అమ్ముతున్నారని ఆయన గుర్తుచేశారు. రైతులకు, రిటైల్ ధరలకు మధ్య ఇంత వ్యత్యాసం ఉండటానికి ప్రభుత్వ వైఫల్యమే కారణమని అన్నారు. ఉల్లితో పాటు టమాటా రైతుల పరిస్థితి కూడా దయనీయంగా ఉందని, కొనేవారు లేక పంటను రోడ్ల పక్కన పారబోస్తున్నారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని, రైతుల నుంచి పంటలను కొనుగోలు చేసి వారికి అండగా నిలవాలని, మానవత్వం చాటుకోవాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణలో అసమర్థ పాలన కొనసాగుతోంది కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలన కొనసాగుతోందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. భారీ వర్షాల కారణంగా హైదరాబాద్‌లో నాలాలో కొట్టుకుపోయిన ముగ్గురి మృతదేహాలను మూడు రోజులు గడుస్తున్నా వెలికితీయకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలిన ఘటనలో ఆరుగురి మృతదేహాలను ఇప్పటికీ గుర్తించలేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని అన్నారు. కనీసం తమ ఆప్తులను చివరి చూపు కూడా చూసుకోలేని ఆ బాధిత కుటుంబాల ఆవేదన, గుండెకోత మానవత్వం లేని కాంగ్రెస్‌కు వినిపించడం లేదా? అని ఆయన ప్రశ్నించారు. నాలాల్లో బలి అయిన ముగ్గురి మృతదేహాలను కూడా గుర్తించకపోతే బీఆర్‌ఎస్ చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని కేటీఆర్ హెచ్చరించారు.**

# రాష్ట్ర వృద్ధిరేటు 15శాతం సాధించాలి

అమరావతి: సీఐజీఆర్ 13.49శాతం వృద్ధి సాధించామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. కలెక్టర్ల సదస్సు ముగింపు సందర్భంగా సీఎం మాట్లాడారు. " రాష్ట్రానికి ఏటా కావాల్సిన ఆదాయం రూ.76వేల కోట్లు. గతేడాది 12.02శాతం వృద్ధి సాధించాం. కొన్ని జిల్లాల్లో వృద్ధి చాలా బాగుంది.. కొన్ని జిల్లాల్లో వృద్ధి లేదు. వృద్ధిపై అందరూ దృష్టి పెట్టాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. దీర్ఘకాలం ప్రయోజనాల దృష్ట్యా పది సూత్రాలు తీసుకువచ్చాం. ఉపాధి కల్పనకు భవిష్యత్తులో చాలా ప్రాధాన్యం ఉంటుంది. రాష్ట్ర వృద్ధిరేటు 15 శాతం సాధించాలి. శాంతిభద్రతలు బాగుంటేనే పెట్టుబడులు వస్తాయి. ఒక కుటుంబం.. ఒక వ్యాపారవేత్త నినాదం తీసుకున్నాం. నైపుణ్యం పోర్టల్ ద్వారా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఇస్తున్నాం. ఉపాధి కల్పనతో ఆదాయం సృష్టి జరుగుతుంది. మానవ వనరులను సమర్థంగా ఉపయోగించుకోవాలి. ఈ ఏడాది 35శాతం క్రైమ్ రేటు తగ్గాలి. జిల్లాల్లో పరిస్థితుల మేరకు కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలి. అన్ని కార్యాలయాల్లో గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యం ఇవ్వాలి. రాయలసీమకు సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ వచ్చే అవకాశం ఉంది. అన్ని వాహనాలు ఎలక్ట్రిక్‌కు మారాల్సిన అవసరం ఉంది. సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ భారం తగ్గుతుంది. సర్క్యులర్ ఎకానమీలో పోలీసు వ్యవస్థ భాగస్వామ్యం కావాలి" అని సీఎం వివరించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్, ఎన్.ఎం.డీ ఫరూక్, సీఎస్, డీజీపీ సదస్సులో పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్రను ఉద్యమంగా చేపట్టాలి: కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు

రాష్ట్రంలో జనవరి నుంచి వ్యర్థం అనేది ఎక్కడా కనిపించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. స్వచ్ఛభారత్ కోసం ఏ జిల్లాలో పైలట్ ప్రాజెక్టు చేపట్టినా.. అది రాష్ట్రమంతా వర్తింపజేయాలని సూచించారు. రాష్ట్రంలో స్వచ్ఛాంధ్రప్రదేశ్‌ను ఉద్యమంగా చేపట్టనున్నట్లు తెలిపారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద ఘన వ్యర్థాల షెడ్ల నిర్మాణానికి కేంద్రానికి లేఖ రాయాలని నిర్ణయించారు. రెండో రోజు కొనసాగుతున్న కలెక్టర్ల సదస్సులో స్వచ్ఛాంధ్ర, అటవీ, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. గిరిజన, వెనుకబడిన ప్రాంతాల్లో వెదురుతో చేసే ఉత్పత్తుల కోసం ఓ కార్యక్రమాన్ని రూపొందించాలని కోరారు. వెదురు ఉత్పత్తులు చేసేవారికి వెదురును సరఫరా చేసేలా చూడాలని కలెక్టర్లకు సూచించారు. చేతివృత్తులు, కులవృత్తులు దెబ్బతినకుండా కాపాడాలన్నారు. సీసీ రోడ్ల నిర్మాణం సమయంలో కాలువల కోసం మళ్లీ తవ్వకుండా పైపులైన్లు పెట్టేలా ఎస్ఓపీ చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అర్బన్ సౌకర్యాలతో మోడల్ పంచాయతీలను తీర్చిదిద్దాలని ఆదేశించారు. స్వచ్ఛత అంటే.. శుభ్రత ఒక్కటే కాదు, ప్రజల ఆలోచన కూడా మారాలన్నారు. సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2 తేదీ వరకు స్వచ్ఛతాహీ సేవ చేపట్టాలని తెలిపారు. సర్క్యులర్ ఎకానమీ పాలసీలు జరగాలన్నారు. ఐదు జోన్లలో ఐదు సర్క్యులర్ ఎకానమీ పార్కులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు ఉన్నా.. డ్రెయిన్లు సరిగ్గా లేవని మేజిక్ డ్రైన్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు.

2 నెలల్లో 100% ఫైళ్లు ఆన్‌లైన్‌లో ఉండాలి: చంద్రబాబు

డేటా లేక్, ఆర్టీజీఎస్ లెన్స్, అవేర్ 2.0 అంశాలపై కలెక్టర్ల సదస్సులో ఏపీ సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఎన్నిసార్లు చెబుతున్నా రెవెన్యూ శాఖ సంతృప్త స్థాయిలో సేవలు అందించట్లేదని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్లు చూసే దస్త్రాల క్వాలిటీ ఎంత ఉందో కూడా తనిఖీ చేస్తామన్నారు. రెండు నెలల్లో వంద శాతం ఫైళ్లు ఆన్‌లైన్‌లో ఉండాల్సిందేనని చంద్రబాబు స్పష్టం చేశారు. మానిపులేషన్ లేకుండా ఫోరెన్సిక్ ఆడిటింగ్ లాంటివి కూడా తెస్తామన్నారు. నెక్స్ట్ జెన్ టెక్నాలజీ వైపు మనం ముందడుగు వేయాలని ఈ సందర్భంగా కలెక్టర్లకు చంద్రబాబు సూచించారు. ఆర్టీజీ జిల్లా కేంద్రాలు అక్టోబర్ చివరి నాటికి సిద్ధమవుతాయని చెప్పారు.

# ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై ఉద్యమించాలి.

### విద్యుత్ బస్ ల విధానంలో మార్పు చేయాలి.

### ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జండా ఆవిష్కరణ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ విధానాలు మానుకోవాలని ఆర్టీసీ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) నల్గొండ డిపో గౌరవాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య అన్నారు. మంగళవారం ఆర్టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ 46వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా డిపో ముందు యూనియన్ జెండాను డిపో కార్యదర్శి ఎస్కె గులాం రసూల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సత్తయ్య మాట్లాడుతూ ఐక్య పోరాటాల వారిదిగా 1979 సెప్టెంబర్ 16న ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏర్పడిందని అన్నారు నాటి నుంచి నేటి వరకు కార్మికుల హక్కుల రక్షణ ఆర్టీసీ పరిరక్షణ కార్మికుల సంక్షేమ ధ్యేయంగా యూనియన్ అనేక పోరాటాలు సమ్మెలు నిర్వహించిందని గుర్తు చేశారు ఆర్టీసీ ప్రభుత్వ రంగ సంస్థ రా కొనసాగాలంటే ఆర్టిసిలే విద్యుత్ బస్లు కొనేందుకు, నిర్వహించేందుకు, నడిపించేందుకు అవకాశం ఇచ్చి, నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, ఖర్చుకు ఆదాయానికి మధ్య వ్యత్యాసాన్ని ఆర్టీసిలకు చెల్లించాలని కోరారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రస్తుతం ఇస్తున్న అలవెన్సనన్నింటిని 5 రెట్లు పెంచి, అమలుచేయాని, పెండింగ్ వేతన ఒప్పందాలు వెంటనే చేసి, అరియర్స్ చెల్లించాలని,బాడీ బిల్డింగ్ యూనిట్స్, వర్కషాపు ల తరలింపులు నిలిపివేయాలని కోరారు. ఆర్టీసీ ఆస్తుల నగదీకరణను నిలిపివేయాలిని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కార్మికులంతా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు నలగొండ రీజియన్ అధ్యక్షులు కందుల నరసింహ ఉపాధ్యక్షులు ఎం సి మౌళి సహాయ కార్యదర్శి కే శ్యాంసుందర్ డిపో కార్యదర్శి ఎస్కె గులాం రసూల్ కార్మికులు బిక్షం నాగయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ దినోత్సవ వేడుక రామ్మోహన్ కి ఘనంగా శాలువాతో సన్మానించిన నాయి బ్రాహ్మణులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చర్ల : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో నాయి బ్రాహ్మణ దినోత్సవం సందర్బంగా నాయి బ్రాహ్మణ కుల దైవం ధన్వంతరి స్వామి వారి ఆశీస్సులతో జండా పండుగ చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సంఘ సభ్యుడు శ్రీ శే ఉద్దవోలు త్రినాధం కుమారుడు ఉద్దవోలు రామ్మోహన్ గత 15 సంవత్సరాల నుండి వాజేడు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. 15 సంవత్సరాల వారి సేవలకు మెచ్చి డిపార్ట్మెంట్ అఫ్ ఎంప్లాయ్మెంట్ అండ్ ట్రైనింగ్ వారు ఉత్తమ ఉపాధ్యాయ, ఉద్యోగి అవార్డుని డిపార్ట్మెంట్ అఫ్ ఎంప్లాయ్మెంట్ అండ్ ట్రైనింగ్ మంత్రి వర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి, తెలంగాణ ప్రభుత్వం ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ ఐఏఎస్ చేతులు మీదుగా ఉత్తమ అవార్డు అందజేసారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు మహిళా నాయకులు రామ్మోహన్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఇక ముమ్మందు భావితరాలు చదుకునే పిల్లలకు ఒక ఆదర్శంగా నిలవాలని మండల అధ్యక్షులు తొటపల్లి రమణ అన్నారు.

# తెలంగాణలో తీరనున్న యూరియా కష్టాలు

### -సంగారెడ్డి జిల్లా డిసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్..పర్స శ్యామ్ రావు



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): రైతుల ఆందోళనలపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి కేంద్రం సానుకూలంగా స్పందించింది. రైతులకు అత్యవసరమైన యూరియా ఎరువుల కొరతను తగ్గించేందుకు కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ తెలంగాణకు అదనంగా 40 వేల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే రాష్ట్రానికి కేటాయించిన 40 వేల మెట్రిక్ టన్నులకు ఇది అదనంగా చేరనుండగా, మరో ఐదు ఓడల ద్వారా సరఫరా త్వరలో అందుబాటులోకి రానుంది. దీంతో ఈ సీజన్‌లో సాగు పనుల కోసం ఆందోళన చెందుతున్న రైతులకు గణనీయమైన ఉపశమనం లభించనుంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ తరపున నిరంతర ప్రయత్నాలు చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఈ విజయాన్ని సాధించడంలో కీలకపాత్ర పోషించారు. ఆయన నిరంతర అనుసంధానంతో కేంద్రానికి వాస్తవ పరిస్థితులు వివరించడం ద్వారా ఈ నిర్ణయం సాధ్యమైంది. రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు కట్టుబడి ఉన్నామని, కేంద్రంతో సమన్వయం కొనసాగు తుందని కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది.

# మదినగూడ పోచమ్మ టెంపుల్ చౌరస్తాలో చెత్త సమస్య

### -ప్రజారోగ్యానికి ముప్పు..బాబు మోహన్ మల్లేష్, జనార్ధన్ గౌడ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మదినగూడ ప్రాంతంలోని పోచమ్మ టెంపుల్ చౌరాస్తా ప్రస్తుతం చెత్త కుప్పలతో నిండిపోతూ ప్రజల ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పుగా మారింది. రహదారులపై చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయడం వల్ల దుర్వాసన వ్యాపిస్తోందని, దోమలు, ఈగలు పెరగడం వల్ల టైఫాయిడ్, డెంగ్యూ, వైరల్ ఫీవర్ వంటి వ్యాధులు విస్తరిస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ చౌరస్తాలో అన్ని పార్టీల నాయకులు తరచూ తిరుగుతూ ఉంటారు. కానీ రహదారులపై పేరుకు పోతున్న చెత్తపై ఎవరి దృష్టి పడలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు చిన్న చిన్న చెత్తకుప్పలు కూడా కనిపించేవి కావు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ చెత్త పేరుకుపోతోంది. ఈ నిర్లక్ష్యం వలన కాలుష్యం పెరిగి మేము బాధపడు చూన్నాం అని స్థానికులు విమర్శిస్తున్నారు. చెత్తను సకాలంలో తొలగించక పోవడం, శానిటేషన్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పరిస్థితి రోజు రోజుకీ దారుణంగా మారుతోంది. ముఖ్యంగా ఈ ప్రాంతం మదినగూడలో రవాణా, వ్యాపారాల దృష్ట్యా అత్యంత కీలకమైనది. ఇక్కడి రహదారులు చెత్తకుప్పలతో నిండిపోవడం వల్ల ప్రయాణికులు, స్థానిక వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు సమయానికి చెత్తను తొలగించి శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి అని ప్రజలు అంటున్నారు. చెత్త సమస్యను కేవలం విస్మరించేస్తే, రాబోయే రోజులలో ప్రజారోగ్య సంక్షోభం తలెత్తుతుంది. మదినగూడ వంటి బిజీ ఏరియాలో కూడా ఇంత నిర్లక్ష్యం ఉంటే, మిగిలిన ప్రాంతాల పరిస్థితి ఏమిటి అని వారు ప్రశ్నిస్తున్నారు.మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే చర్యలు తీసుకుని ఈ సమస్యను పరిష్కరించాలని స్థానికులు గట్టిగా కోరుతున్నారు. శానిటేషన్ వ్యవస్థను క్రమబద్ధీకరించి, ప్రతి రోజూ చెత్త సేకరణకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని, అవసరమైతే ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.

# అమీన్ పూర్ రోడ్డు నిర్మాణంపై అధికారులతో కలిసి పరిశీలించిన

### -ఎంపీ రఘునందన్ రావు, ఎడ్ల రమేష్



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బిహెచ్ఈఎల్ చౌరస్తా నుండి బంధం కొమ్ము వయా అమీన్ పూర్ వరకు కొత్త రోడ్డు నిర్మాణం అత్యవసరం అని స్థానిక ప్రజలు, వర్తకులు, వ్యాపారవేత్తలు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు పలుమార్లు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఎంపి మాధవనేని రఘునందన్ రావు రోడ్డును ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు హెచ్ఎండిఏ కమిషనర్ కర్ణన్, జోనల్ కమిషనర్ తో కలిసి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్ల రమేష్ మాట్లాడుతూ.. అమీన్ పూర్ పరిధిలోని రోడ్డు దయనీయ స్థితిలో ఉంది. ఇది ప్రధానంగా ఐటీ ఉద్యోగులు, వ్యాపారులు, స్థానికుల రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తోంది. కాబట్టి కొత్త రోడ్డు నిర్మాణం త్వరితగతిన చేపట్టేలా కృషి చేస్తాం అని తెలిపారు.స్థానిక ప్రజలు తమ సమస్యలను పరిష్కరించడం లో ముందడుగు వేసిన పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, బిజెపి నేత ఎడ్ల రమేష్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# రంగారెడ్డి జిల్లా, మహిళల వినతులపై జాతీయ మహిళా కమిషన్ స్పందన



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా మహిళలపై జరుగుతున్న హింసాత్మక చర్యలు, వేధింపులను అరికట్టడానికి అధికార యంత్రాంగం మరింత చురుకుగా వ్యవహరించాలని జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మజుందార్ ఆదేశించారు. సోమవారం సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ ఆడిటోరియంలో జరిగిన 'మహిళా జన సున్వాయ్' కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని బాధిత మహిళల వినతులను స్వీకరించారు. రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్ జిల్లాలకు చెందిన మహిళలు మొత్తం 56 వినతులను అందజేయగా, వాటిపై సంబంధిత పోలీసు అధికారులను ప్రశ్నించి, పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మహిళల కేసులను పెండింగ్‌లో ఉంచకుండా, గృహహింస కేసులపై నిర్లక్ష్యం చూపకూడదని ఆమె హెచ్చరించారు. బాధితులకు భరణం, స్వయం ఉపాధి వంటి అవకాశాలను కల్పించే చర్యలు తీసుకోవాలని కూడా ఆదేశించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద, డీఎస్పీలు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలను అరికట్టడం సమాజం లోని ప్రతి ఒక్కరి బాధ్యత

### ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ సభ్యులు బండారి రమేష్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్) . బాల్యవివాహాలను అరికట్టడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ సభ్యులు బండారి రమేష్ అన్నారు . జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ వారి సౌజన్యంతో ఆశ్రిత సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనకు నల్గొండ పట్టణంలోని పానగల రోడ్డు లోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో పూజారులను కలిసి బాల్య వివాహాల నిర్మూలనకై అవగాహన కార్యక్రమం , ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వాతి . రమ్య, సైదులు ,పూజారులు, భక్తులు పాల్గొనడం జరిగింది.

# ప్రధాని మోడీ జన్మదినం సందర్బంగా సంగారెడ్డిలో రక్తదాన శిబిరం

### -బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సేవా పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఈ శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బిబి పాటిల్, మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, రాష్ట్ర నాయకులు అశోక్, సేవా పక్వాడ్ జిల్లా కన్వీనర్ వెంకట నర్సింహా రెడ్డి, సీనియర్ నాయకులు అనంత్ రావు కులకర్ణి, జిల్లా ఉపాధ్యక్షులు పత్రి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి శంషాబాద్ రాజు, కార్యదర్శి అరుణ్ రాజు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్ పాల్గొన్నారు. అలాగే మండల అధ్యక్షులు దశరత్, రాజశేఖర్, శంకర్ రావు, రాజశేఖర్ గౌడ్, జ్ఞానేశ్వర్, సుగుణాకర్, విట్టల్, సాయి, నాగేందర్ తదితర నాయకులు, కార్యకర్తలు హాజరై రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేశారు. సేవా పక్వాడ్, సమాజానికి అంకితభావం ప్రతి ఏడాది ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా సేవా పక్వాడ్ పేరుతో పేదలకు, అవసర మైన వారికి సేవా కార్యక్రమా లు నిర్వహించడం బీజేపీ సాంప్రదాయంగా కొనసాగిస్తోంది. ఆరోగ్య శిబిరాలు, రక్తదానం, పర్యావరణ హిత కార్యక్రమాలు, విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ, మహిళలకు అవగాహన సదస్సులు వంటి అనేక కార్యక్రమాలను పార్టీ శ్రేణులు చేపడుతున్నాయి. దేశవ్యాప్తంగా సేవాకార్యక్రమాలు ఈ ఏడాది మోడీ 75వ జన్మదినం సందర్భంగా దేశ వ్యాప్తంగా లక్షలాది మంది కార్యకర్తలు సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో రక్తదాన శిబిరాలు, చెట్ల నాటకం, ఆసుపత్రులలో సేవా కార్యక్రమాలు, అనాధాశ్రమా లలో ఆహార



పంపిణీ జరుగుతున్నాయి. మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపే క్రమంలో ప్రజల జీవితాలలో ఉపయోగపడే పనులు చేయడం ద్వారానే అసలైన గౌరవం చూపుతున్నామని పార్టీ నాయకులు పేర్కొన్నారు.రక్తదానం చేయడం ద్వారా సమాజానికి సహాయం చేయడమే నిజమైన సేవ అని నాయకులు ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు.

# విదేశీ పర్యటన విజయవంతంగా ముగించుకొని

### -తిరిగొచ్చిన మిర్యాల రాఘవరావు ఘన స్వాగతం

### -కొండాపూర్ కాపు సంఘం, శివకుమార్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): కాపు సమాజ అభ్యున్నతికి, సంఘీభావానికి, నిర్మాణరంగం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న కాపు కులపెద్దలు, బిల్డర్స్



అసోసియేషన్ వెస్ట్ ప్రెసిడెంట్, మిర్యాల రాఘవరావు ట్రస్టు చైర్మన్ మిర్యాల రాఘవరావు అమెరికా పర్యటన ముగించుకొని విజయవంతంగా స్వదేశానికి చేరుకున్నారు. తన పర్యటనలో అమెరికాలోని అనేక రాష్ట్రాలలో జరిగిన కాపు సంఘ సమావేశాలు, అప్తా సొసైటీ మీటింగ్స్‌లో పాల్గొని, సమాజం ఐక్యత, యువత అభివృద్ధి, విద్యా, ఉద్యోగ అవకాశాలు, సమాజ సేవా కార్యక్రమాలపై విలువైన సూచనలు చేశారు. కాపు సమాజం అభివృద్ధి కోసం స్వదేశంలోనే కాకుండా విదేశాలలోనూ తన సేవలను విస్తరించడంలో ఆయన చూపుతున్న శ్రద్ధకు స్థానికులు ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా కాపు సంఘం కొండాపూర్ ప్రతినిధులు రాఘవరావుని కలిసి, ఆయన చేస్తున్న నిరంతర సేవకు కృతజ్ఞతలు తెలియజేశారు. సమాజం కోసం నిరంతరం శ్రమిస్తున్న ఆయనను ఆదర్శంగా తీసుకుని మరిన్ని యువత సేవా కార్యక్రమాలలో ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. సమాజం సంక్షేమం కోసం ప్రపంచ వ్యాప్తంగా కాపులను ఒకే వేదికపైకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్న మిర్యాల రాఘవరావు సేవలు భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయమని నేతలు, ప్రముఖులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ కాపు సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# యాత్రదానం పోస్టర్ ఆవిష్కరణ పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): నిరుపేదలు, అనాధలు, నిరాశ్రయుల కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభించిన "యాత్రదానం" పోస్టర్‌ను పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. సోమవారం పఠాన్ చేరు లోని క్యాంపు కార్యాలయం లో జరిగిన



కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆర్థిక స్తోమత లేని వృద్ధులు, దివ్యాంగులు, విద్యార్థులు, అనాధలు, నిరాశ్రయులు పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలకు వెళ్లేందుకు దాతలు ముందుకు వస్తే, ఆర్టీసీ యాత్రదానం కార్యక్రమం ద్వారా బస్సులు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఆర్టీసీకి ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. తన సొంత నిధులతో పఠాన్ చేరు నియోజకవర్గ పరిధిలోని అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాలు, నిరాశ్రయుల ను పుణ్యక్షేత్రాలకు పంపించేందుకు తాను సిద్ధమని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి త్వరలోనే పూర్తి వివరాలు అధికారులకు అందజేస్తానని చెప్పారు. కార్పొరేట్ సంస్థలు, దాతలు కూడా ముందుకు రావాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిహెచ్ఇఎల్ డిపో మేనేజర్ సుధా, ఆర్టీసీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# దండిగల్ కేసులో నిందితుడికి జీవిత ఖైదు

### -సైబరాబాద్ డీసీపీ క్రైమ్స్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): సైబరాబాద్ దండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 2018లో జరిగిన అత్యాచారం, ఆత్మహత్య కేసులో నిందితుడు కొమారి శివకుమార్ (33) కు కోర్టు శిక్షను విధించింది. 2018 జూన్ 9న ఓ బాలిక ఆత్మహత్య చేసుకున్న ఘటనలో, దర్యాప్తులో నిందితుడు శివకుమార్ ప్రేమ పేరుతో మోసం చేసి బలవంతంగా లైంగిక దాడి చేసినట్టు బయటపడింది. ఆ సంఘటనతో మానసిక వేదనకు గురైన బాలిక ఉరేసుకుని మృతిచెందింది.దర్యాప్తు పూర్తయ్యాక కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేయగా, మెద్చల్, మల్కాజ్‌గిరి జిల్లా ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ఎన్.అమరవతి తీర్పు వెలువరించారు. తీర్పులో నిందితుడికి జీవిత ఖైదు, 50 వేలు జరిమానా (376(3) ఐపిసి , పోక్సో చట్టం సెక్షన్ 3(ఏ) ఆర్/డబ్ల్యూ 4)10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 20 వేలు జరిమానా (306 ఐపీసీ) విధించారు. కోర్టు విధించిన జరిమానా మొత్తం బాధితురాలి తల్లికి పరిహారంగా ఇవ్వాలని ఆదేశించింది.

# అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవ అవగాహన సదస్సులో

### -పాల్గొన్న..తాడిబోయిన రామస్వామి యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించు కొని విద్యార్థుల కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ రెడ్డి అధ్యక్షత వహించగా, అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మార్గదర్శకత్వంలో జరిగింది.ముఖ్య అతిథిగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీకి చెందిన ఆచార్య జి.కిషోర్ కుమార్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఓజోన్ పొర సూర్యుని నుండి వెలువడే హానికరమైన అతినీలలోహిత కిరణాల నుండి భూమిని రక్షించే సహజ కవచం. ఈ పొర దెబ్బతింటే మానవజాతి అనేక ఆరోగ్య సమస్యలు, పర్యావరణ సమస్యలు ఎదుర్కోవలసి వస్తుంది. చర్మ వ్యాధులు, కంటి జబ్బులు, క్యాన్సర్ వంటి అనారోగ్య సమస్యలతో పాటు పంటల దిగుబడి తగ్గిపోతుంది. కాబట్టి ఓజోన్ పొర పరిరక్షణ అనేది ప్రపంచ దేశాలందరి బాధ్యత, క్లోరో-ఫ్లోరో కార్బన్ల వాడకాన్ని తగ్గించాలి. పర్యావరణహిత ఉత్పత్తుల ను ప్రోత్సహించాలి. ఆర్ఆర్ఆర్ రెడ్యూస్ రీయూస్ రీసైకిల్ పద్ధతిని పాటించాలి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని మానుకోవా లి. మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలి. ఇలాచేసినప్పుడే భవిష్యత్ తరాలకు సురక్షిత వాతావరణం అందించ గలము అని పిలుపు నిచ్చారు. ఆచార్య మాంట్రియల్ ప్రోటోకాల్ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరిస్తూ, ప్రపంచవ్యాప్తంగా దేశాలు కలసికట్టుగా పని చేస్తేనే ఓజోన్ రక్షణ సాధ్యమవుతుందని వివరించారు. అలాగే విద్యార్థులు తమ ఇంటి నుండి మొదలుకొని సమాజంలో పర్యావరణ హిత చర్యలను ఆచరించా లని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అందరితో ఓజోన్ పొర రక్షణకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకు లు పద్మజ, వీరేశం, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, విష్ణు ప్రసాద్, అమ్మయ్య చౌదరి, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ప్రభుత్వం కాదు..బకాయిల ప్రభుత్వం

## -ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం కాదని, బకాయిల పాలన కొనసాగుతోందని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ డాక్టర్ చిన్న మైల్ అంజిరెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..నిన్న విద్యార్థుల ఫీజు బకాయిల కోసం విద్యాసంస్థలు బంద్ జరిగితే, నేడు ఆరోగ్యశ్రీ బిల్లుల బకాయిల కారణంగా ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది అని అన్నారు. ప్రభుత్వం విద్య, వైద్యం రంగాలపై పూర్తిగా చేతు లెత్తేసిందని మండిపడ్డారు. ఈ అసమర్థ పాలన వల్ల విద్యార్థులకు కార్పొరేట్ చదువు, పేదలకు కార్పొరేట్ వైద్యం అందని ద్రాక్షలా మారిపోయింది అని ఆయన అన్నారు. బడా కాంట్రాక్టర్లకు కోట్ల రూపాయలు విడుదల చేస్తూ, విద్యార్థుల ఫీజులు, పేదల ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించేందుకు పైసలు లేవని చెప్పడం ప్రజల్ని మోసం చేయడమేనని ఆరోపించా రు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి రూ.1700 కోట్ల ఫీజు బకాయిలు, రూ.1200 కోట్ల ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# మియాపూర్‌లో అస్తవ్యస్తమైన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ

## -అధికారుల నిర్లక్ష్యంపై ఎంసిపిఐ(యు) ఆగ్రహం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మియాపూర్ డివిజన్‌లోని పలు కాలనీలలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. మ్యాన్‌హోల్స్ పాడైపోవడం, మురుగునీరు రోడ్లపైకి పొంగిపొర్లడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంసిపిఐ(యు) మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మియాపూర్ లోని ఎం.ఏ.నగర్, స్టాలిన్ నగర్, నడిగడ్డ తాండ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హైటెన్షన్ రోడ్ ప్రాంతాలలో డ్రైనేజీ సమస్యలు మరింత ఎక్కువయ్యాయని ఆయన పేర్కొన్నారు. అధికారుల నిర్లక్ష్యం, కమిషన్ ల కోసమే కాంట్రాక్టర్ల పనులను పర్యవేక్షించకపోవడం వల్ల మరమ్మత్తులు రెండు మూడు రోజులలోనే మళ్లీ పాడైపోతున్నాయని దశరథ్ నాయక్ అన్నారు. ఇటీవల ఎం.ఏ.నగర్ రోడ్డు నంబర్లు 1, 8లో కొత్తగా వేసిన మ్యాన్‌హోల్స్ మరుసటి రోజే పాడైపోయిన సంఘటన దీనికి నిదర్శనమని తెలిపారు. భారీ వర్షాల కారణంగా రోడ్లపైకి మురుగునీరు చేరి ప్రజలు సీజనల్ వ్యాధులకు గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే నాణ్యమైన రిపేర్లు చేపట్టి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే సంబంధిత కార్యాలయం ముందు ప్రజా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ (యు) మియాపూర్ డివిజన్ సహాయ కార్యదర్శి పల్లె మురళి, పార్టీ సభ్యులు మైదంశెట్టి రాణి, డి. శ్రీనివాసులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ఏర్పాట్లు పూర్తి,

## నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత అధికారుల కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,




నాగర్ కర్నూల్ జిల్లా**లోకల్ గైడ్** :తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సెప్టెంబర్ 17 ను పురస్కరించుకొని సమీకృత జిల్లా అధికారుల కార్యాలయం ఆవరణలో జరిగే జాతీయ పతాకావిష్కరణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం లో భాగంగా బుధవారం ఉదయం 9-45 గంటలకు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, నాగర్ కర్నూల్, 9-50 ని?లకు కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్, అనంతరం ఉదయం 9-55 గంటలకు ముఖ్య అతిథి అయిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, జి. చిన్నారెడ్డి, వస్తారని ఉదయం 10 గంటలకు ముఖ్య






అతిధి అయిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, జి. చిన్నారెడ్డి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 10-05 గంటలకు ముఖ్య అతిధి సందేశం ఉంటుందన్నారు. అనంతరం ఉదయం 10-30 గంటలకు జిల్లాలోని ఆయా పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, 10-50 నిఎఎలకు వందన సమర్పణ, ఉంటుందని కావున ప్రజా ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ప్రజలు, ఇట్టి కార్యక్రమము నందు పాల్గొని జయప్రదం చేయాలని తెలిపినారు. ప్రభుత్వ సూచనల మేరకు చేపట్టిన అన్ని కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అన్ని రకాల ఏర్పాట్లను చేశామని కలెక్టర్ వివరించారు.

# ఆలయ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తాం

## ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి





నాగర్ కర్నూల్ **లోకల్ గైడ్** :జిల్లా కేంద్రం లోవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ అభివృద్ధికి తమ కుటుంబం ఎల్లవేళలా అన్ని విధాలా సహకరిస్తుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు మంగళవారం ఆలయ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం కుల దేవత ఆర్యవైశ్యుల ఇంటిఆడబిడ్డ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు 55వ దేవీ శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు డైరెక్టర్లు మహేష్ ఉజ్వల్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మాచిపెద్ది శివకుమార్ సాయి బాలాజీ సిండికేట్ నిర్వాహకులు హకీం రాజేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు చంద్రశేఖర్ చందు రాజయ్య కొండూరు కిరణ్ మీడిడిద్ది రాధకృష్ణ పోలా రాజు బాదం రమేష్ శ్రీనివాసులు ఆర్యవైశ్య రూరల్ అధ్యక్షులు గంధం ప్రసాద్ మాజీ ఎంపీపీ కోటయ్య మాజీ కౌన్సిలర్ శ్రీనివాసులు తో పాటు ఆర్యవైశ్యులు ఉత్సవ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు

# సిద్దులుర్ లో త్రాగునీటికి కష్టాలు

- మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో ప్రజలు అవస్థలు
- నాలుగు రోజుల నుంచి నీళ్లు రాకపోవడంతో ప్రజల ఏం చేయాలి
- అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం.
- నీటి సమస్య పరిష్కరించకపోతే జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతాం
- ప్రజా సమస్యలను గాలికి వదిలిసిన అధికారులు
- సిద్దులూరు గ్రామంలోని ఆయా కాలనీ వాసుల ఆవేదన.

బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్



లోకల్ గైడ్/ వికారాబాద్ మండల పరిధిలోని సిద్ధలూరు గ్రామంలోని నాలుగు రోజులు త్రాగునీరు అందక ప్రజలు దాహార్తితో అల్లాడిపోతున్నారు.ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి... వికారాబాద్ మండల పరిధిలోని సిద్దులుర్ గ్రామములోని ఆయా కాలనీలో నాలుగు రోజులుగా తాగునీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది.దీంతో కాలనీ ప్రజలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులతో పూట గడుపు తున్నారు.ప్రతి రోజు దూరప్రాంతాల నుంచి తాగునీరు తెచ్చుకోవడం ప్రజలకు భారంగా మారింది.నీటి కోసం దగ్గర ఉన్న గొట్టం బావుల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.త్రాగునీటి సమస్య గురించి కాలనీ ప్రజలు చేసిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకొక పోగా విధులు పట్ల పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి,నీరు సరఫరా చేసి సిద్ధులు గ్రామ ప్రజల దాహార్తిని తీర్చాలని బి ఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ డిమాండ్ చేస్తున్నారు. మాజీ సీఎం చంద్రశేఖర్ రావు మిషన్ భగీరథ నీళ్లు ప్రతి గ్రామంలో పేద ప్రజల నీటి కష్టాలు రాకుండా మిషన్ భగీరథ స్థాపించారు. ఇప్పుడు పాలిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి నీటి కష్టాలు తో ప్రజలు సతమతమవుతున్నారు త్రాగునీరు అందకపోతే జిల్లా అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో మరో ఉద్యమం మొదలుపెడతాం వికారాబాద్ బిఆర్ఎస్ ఎస్సి సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ డిమాండ్ చేశారు

# అక్టోబర్ 11, 12 తేదీలలో నల్లగొండలో పి.ఓ.డబ్ల్యూ రాష్ట్ర శిక్షణ తరగతులు

## జి అనసూయ పిఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు



లోకల్ గైడ్ :ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యూ) రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను అక్టోబర్ 11, 12 తేదీలలో నల్గొండ పట్టణంలోని శ్రామిక భవనంలో జరుపుకోబోతున్నామని, ఈ శిక్షణా తరగతులకు రాష్ట్ర నలుమూలల నుండి 250 మంది ప్రగతిశీల మహిళా సంఘం ప్రతినిధులు హాజరవుతున్నారని, పి.ఓ.డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు జి. అనసూయ అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని శ్రామిక భవన్ లో ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యూ) ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 50 సంవత్సరాలుగా అనేక సమస్యలపై కలబడి, నిలబడిన చరిత్ర పి ఓ డబ్ల్యు సంస్థకు ఉన్నదని, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కై నిరంతరం కొట్లాడుతున్నదని తెలిపారు. అధికార మార్పిడి జరిగి 79 ఏండ్లు గడుస్తున్నా మహిళలపై వివక్షత, లైంగిక వేధింపులు, దాడులు, హింస, హత్య, అత్యాచారాలు కోకొల్లలుగా జరుగుతూనే ఉన్నాయని అన్నారు. సనాతన ధర్మం, మూఢవిశ్వాసాలకు మహిళలను బందీలుగా చేసి బలి చేస్తున్నారని, ఆధునిక సమాజంలో కూడా సెల్ ఫోన్లు, టీవీలు, సినిమాలు, పత్రికలు, సోషల్ మీడియాతో పాటు ఏఐ వరకు మహిళల అందాన్ని కమర్షియల్ గా మార్చుకుంటున్నారని, వీటిని నియంత్రించడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని దుయ్యబట్టారు. మహిళల ఓట్లను కొల్లగొట్టడం కోసం గృహలక్ష్మి, గృహజ్యోతి, బేటి పడావో, బేటి బచావో, మహాలక్ష్మి అనే అందమైన పేర్లతో ఎన్ని పథకాలు వచ్చినా, నిర్భయ, పోక్సో, షీ టీం, పోస్, డివి, 498/ ఏ లాంటి చట్టాలొచ్చిన మహిళల అభివృద్ధి, రక్షణ నీటి బుడగ లాగానే మారిందని తెలిపారు. హింసకు కారణమైన మద్యం, గంజాయి, అశ్లీల చిత్రాలు, సాహిత్యం నిషేధించడంలో పాలకులు విఫలమయ్యారని తెలిపారు. అందరికీ సమాన విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాలని, మహిళలపై హింస, దాడులు, హత్యలు, అత్యాచారాలను అరికట్టాలని, మహిళలకు రక్షణ కల్పించాలని, దేశంలో, రాష్ట్రంలో ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) అనేక రకాల పోరాటాలు నిర్మించిందని, భవిష్యత్తులో బలమైన పోరాటాలను నిర్మించడానికి రాజకీయ శిక్షణ మహిళలకు అవసరమని అందులో భాగంగానే అక్టోబర్ 11,12 తేదీలలో నల్లగొండ జిల్లా కేంద్రంలో రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని, అన్ని వర్గాల ప్రజలు అన్ని రకాల సహాయ, సహకారాలు అందించి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి ఆర్. సీత మాట్లాడుతూ దేశంలో ఆర్ఎస్ఎస్ నేతృత్వంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం సంస్కరణల పేరుతో సనాతన ధర్మాన్ని తిరిగి ప్రచారాలకు తీసుకొస్తుందని, అన్ని రకాలుగా మహిళలను అణచివేసిన సనాతన ధర్మం అత్యంత ప్రమాదకరమై తెలిపారు. దోపిడీ వ్యవస్థ రద్దు కోసం, పితృస్వామ్య వ్యవస్థను కుల ద్రోయడానికి ప్రగతిశీల మహిళా సంఘం మహిళల్లో రాజకీయ చైతన్యం తీసుకువస్తుందని, అందులో భాగంగానే రాష్ట్ర శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని, ఈ శిక్షణ తరగతులకు ప్రారంభ ఉపన్యాసంగా పి సుధారాణి ప్రిన్సిపాల్, వక్తలుగా పిఓడబ్ల్యు జాతీయ నాయకులు వి సంధ్య, జి ఝాన్సీ, రాష్ట్ర, అధ్యక్ష కార్యదర్శులు జి అనసూయ, అందే మంగలు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.ఈ మీడియా సమావేశంలో పి ఓ డబ్ల్యు రాష్ట్ర నాయకురాలు కంచర్ల నర్సక్క, జిల్లా నాయకులు సామ ఉపేంద్ర, బొంగరాల జోష్ణ, మాగి చైతన్య, కిన్నెర సువర్ణ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు

# అమరుల యాదిలో సైకిల్ మోటార్ యాత్ర....

## పోరాటం కమ్యూనిస్టులదైతే?. ఆర్భాటం బిజెపికెందుకు?. త్యాగాలు కమ్యూనిస్టులవి భోగాలు బిజెపివా?.

## తెలంగాణ సాయుధ పోరాట అమరుల యాదిలో యాత్ర ప్రారంభించిన సిపిఎం జిల్లా కార్యదర్శి, తుమ్మల వీరారెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన విరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంతో విషపురుగులైన కాషాయ ఉన్మాదులకు ఏమిటి సంబంధమని, మట్టి మనుషుల మహోన్నత పోరాట చరిత్ర గురించి మాట్లాడే నైతిక అర్హత మతోన్మాద బిజెపికి లే దని సిపిఎం జిల్లా



కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి విమర్శించారు. ఈరోజు నల్లగొండ మండలం చందనపల్లి గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు పూలమాలంకరణ చేసి అనంతరం జరిగిన సభలో తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ 1946 సెప్టెంబర్ 11 నుండి 1951 సెప్టెంబర్ 17 వరకు జరిగిన విరోచిత వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లో మచ్చుకైనా కనిపించని మతోన్మాదులు ఆ పోరాటానికి వారసులమంటూ సభలు పెట్టడం విడ్డూరంగా ఉంద అన్నారు. 1913లో హిందూ మహాసభ 1925లో ఆర్ఎస్ఎస్ 1951 లో జనసంఘ్ ఏర్పడితే ఆ పోరాటం జరిగిన కాలంలో మీరు ఎందుకు ఆ పోరాటంలో పాల్గొనలేదని ప్రశ్నించారు. విసునూర్ రామచంద్రారెడ్డి ఎర్రబాడు దొరలు భూస్వాములు జాగిర్థరులు నిజాం సైన్యంలో అత్యధికలు తెలంగాణ గడ్డలోని మట్టి మనుషులను నానా చిత్ర హింసలు పెట్టారని దోపిడీ చేశారని చెప్పారు. విసునూర్ రామచంద్రారెడ్డి ది ఏ మతమని ప్రశ్నించారు అది హిందూ ముస్లింల పోరాటం కాదని దోపిడీ చేసిన దోపిడీదారులు, దోపిడీ కి గురైన పేదలు కూడా హిందువులేనని చెప్పారు. దోపిడి పీడనకు వ్యతిరేకంగా తిరుగుబాటు అని చెప్పారు ముస్లిం నైజాం రజాకారులకు వ్యతిరేకంగా పోరాడిన వారిలో ఈ మట్టి గడ్డమీద పుట్టిన మైనార్టీ లైన ముస్లింలు ప్రాణ త్యాగాలు చేశారని చెప్పారు ముగ్ధుమ్ మోహిఉనుద్దీన్ అలంకుంద్ మీరి కామ్రేడ్స్ అసోసియేషన్ స్థాపించారని షోయబుల్లాఖాన్ సీనియర్ జర్నలిస్టుగా ఇమ్రేజ్ అనే పత్రిక నడిపించి నైజాం నిరంకుశ చర్యలను ఎండగడుతూ కథనాలు రాశాడని నిలబెట్టి కాళ్లు చేతులు నరికి కాచిగూడ రైల్వే స్టేషన్ లో చిత్రహింసలు పెట్టింది ముస్లిం రజాకారులు కాదాఅని ప్రశ్నించారు. ఆ పోరాటంలో మొదటగా ప్రాణాలు ఇచ్చింది షేక్ బందగీ ముస్లిం కాదాఅని చెప్పారు. ఆ ఉద్యమంలో అడుగడుగున ముస్లింలు ముస్లిం రాజుకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు మూడువేల గ్రామాలను విముక్తి చేసి గ్రామ రాజ్య కమిటీ ఏర్పాటు, చేసి 10లక్షల ఎకరాల భూములు పంచి 4000 మంది అమరులైన విరోచిత పోరాట గాధ అని కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాట వాస్తవ చరిత్ర వారసులు ముమ్మాటికి కమ్యూనిస్టులేననిచెప్పారు. తెలంగాణ గడ్డలో కమ్యూనిస్టు పార్టీ ప్రధాన ప్రతిపక్షంగా భవిష్యత్ లో అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని నెహ్రూ పటేల్ కలిసి కమ్యూనిస్టులను అణిచివేయడానికి సైన్యాన్ని పంపారే కానీ నైజాంకు వ్యతిరేకంగా పటేల్ సైన్యాలు రాలేదని చెప్పారు..

### తెలంగాణ సాయుధ పోరాట వారసత్వం కమ్యూనిస్టులదే.

దున్నేవానికి భూమి కావాలని వెట్టి చాకిరి అంతం చేయాలని జరిగిన మహత్తర పోరాట వారసత్వం కమ్యూనిస్టులదేనని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు. చాలామంది నేటితరం విద్యార్థులు యువకులలో కెసిఆర్ కాలంలో జరిగిన తెలంగాణ పోరాటం కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన వీర తెలంగాణ సాయుధ పోరాటం ఒకటి కాదన్నార. నాటి పోరాటం ప్రపంచ చరిత్ర పుటల్లో సజీవంగా నిలుస్తుందన్నారు .ఎర్రజెండా నాయకత్వంలో జరిగిన పోరాట గురించి బిజెపి

సెప్టెంబర్ 17న ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఎర్ర జెండా పాతి సభ నిర్వహించాలని ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం డి అబ్బాస్ అన్నారు ఎగ్జిబిషన్ గ్రౌండ్లో బిజెపి ఏ అర్హతతో సభ పెడుతున్నారని విమర్శించారు నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఎర్ర జెండా వారసుల చరిత్ర అన్నారు ఆ చరిత్రను వక్రీకరిస్తూ ఎలా సభలు పెడతారని ప్రశ్నించారు కమ్యూనిస్టుల రక్తాక్షరాలతో నిర్మించిన ఈ చరిత్రని ఏమాత్రం సంబంధంలేని మీకు ఎందుకు అంత ఆర్భాటం అని ప్రశ్నించార. వెట్టిచాకిరికి వ్యతిరేకంగా సాగిన ఈ పోరాటంలో మహిళలు ప్రముఖ పాత్ర పోషించారని చెప్పారు పరిమిత చదువులున్న రోజుల్లోనే మహిళలు తుపాకీ పట్టి రజాకార సైన్యాలకు విసునూర్ రామచంద్రారెడ్డికి వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర నాటి ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టులదేనని అని చెప్పారు. నాడు కమ్యూనిస్టులు పంచిన పది లక్షల ఎకరాల భూమిలో నేడు పాలకులు సుమారు మూడు లక్షల ఎకరాల భూమిని వివిధ రూపాలలో స్వాధీనం చేసుకున్నారని చెప్పారు ఈ పోరాటం ద్వారా భూసంస్కరణ చట్టం, రక్షిత కౌలుదారి చట్టం ఏర్పడిందన్నారు. నేడు దళితులకు అసైన్డ్ భూములు ఇచ్చినప్పటికీ అవి వారి చేతుల్లో లేకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు అసైన్డ్ భూములు ఉన్న దళితులందరికీ తక్షణమే పట్టాలివ్వాలని ఆయన డిమాండ్ చేశారు దున్నేవానికి భూమి కావాలని నాటి పోరాట నినాదం నేటికీ అనుసరణీయమేనని చెప్పారు. భూమి కోసం ప్రకృతి వనరుల సాధన కోసం అట్టడుగు వర్గాలు ఐక్యంగా ఉద్యమించాలన్నారు మహోన్నత చరిత్ర గురించి మతోన్మాదులకు మాట్లాడే నైతిక అర్హత లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నలుపరాజు సైదులు సిపిఎం మండల కమిటీ సభ్యులు కొండ వెంకన్న పోలె సత్యనారాయణ నలుప రాజు సైదులు,ఉప్పుల గోపాలు , బొల్లు రవీందర్ కుమార్, దొండ కృష్ణారెడ్డి, కొత్త అంజయ్య కండే యాదగిరి, బొల్లు వసంత కుమార్, సైదులు, గంగుల యాదయ్య, జంజిరాలశ్రీను, జగన్,కుందారపు సైదులు, కట్ట అంజయ్య, వెంకయ్య, రసూల్ పురం కార్యదర్శి సైదులు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

## సాలూర తహసీల్దార్ కార్యాలయం తనిఖీ



నిజామాబాద్,లోకల్ గైడ్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటదివెంట అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. మంగళవారం సాలూర తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తో కలిసి మండలంలో భూభారతి అమలు తీరుపై సమీక్ష నిర్వహించారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను తహసీల్దార్ వై.వి.శశిధర్ ను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణ అయితే, అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలన జరపాలని, వెంట వెంటనే నోటీసులు జారీ చేస్తూ, క్షేత్రస్థాయిలో నిశిత పరిశీలన జరపాలని ఆదేశించారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ అర్హులకు ఆమోదం తెలుపాలని అన్నారు. ఎస్.ఐ.ఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియ కోసం ముందస్తుగానే అవసరమైన జాబితాలను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల కమిషన్ నుండి ఆదేశాలు వచ్చిన వెంటనే ఎస్.ఐ.ఆర్ ను పకడ్బందీగా నిర్వహించేలా సన్నద్ధమై ఉండాలని అన్నారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# గీతంలో ఓజోన్ రక్షణ పై అవగాహన

## -వైలీ సంపాదకురాలితో పరిశోధన ప్రచురణ పై చర్చ




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): గీతం డీమ్డ్ యూనివర్సిటీలో మంగళవారం రెండు ముఖ్యమైన కార్యక్రమాలు జరిగాయి. ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు రుద్రారం జడ్పీ హైస్కూల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓజోన్ పొర రక్షణ, యూవీ



కిరణాల హానికర ప్రభావాలు, పర్యావరణ అనుకూల పద్ధతులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల విద్యార్థులతో చిత్రలేఖనం నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే విశ్వవిద్యాలయ లైబ్రరీలో 'మీట్ ది ఎడిటర్' కార్యక్రమం జరిగింది. ప్రపంచ ప్రసిద్ధ వైలీ పత్రిక సంపాదకురాలు డాక్టర్ స్వాగత బెనర్జీ పరిశోధన, ప్రచురణ వ్యూహాలపై విలువైన సూచనలు ఇచ్చారు. పరిశోధన పత్ర నాణ్యత, పీర్-రివ్యూ ప్రాముఖ్యత, సరైన జర్నల్ ఎంపిక, ఓపెన్ యాక్సెస్ ప్రభావం వంటి అంశాలను వివరించారు. గీతం అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు చురుకుగా పాల్గొని ప్రశ్నలు అడిగారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ప్రొఫెసర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలగిరి మండలంలో కొత్తగా 4వేల మందికి భూపట్టాలు.

**సర్వేలో 3వేల మంది అనర్హులు గుర్తింపు.**

**మానవీయ కోణంలో భూ సమస్యలకు పరిష్కారం చూపాలి.**

**రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో పనిచేయాలి.**

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.( లోకల్ గైడ్) పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



అధికారులకు సూచించారు.డాక్టర్ బి. ఆర్, అంబేద్కర్ సచివాలయంలో మంగళవారం నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో భూ సమస్యలపై అటవీ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కె. జానా రెడ్డి, నాగార్జున సాగర్ శాసన సభ్యులు కె. జయవీర్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు బాలూ నాయిక్, రెవెన్యూ శాఖ సెక్రటరీ డి ఎస్.లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ డాక్టర్ సి. సువర్ణ, నల్గొండ కలెక్టర్ ఐలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జఠిలం చేయవద్దని అటవీశాఖ అధికారులకు సూచించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 40-50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అయితే వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రీ వేస్తున్నారని అన్నారు. ఈ అంశంపై రెవెన్యూ , ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని తిరుమల గిరి ( సాగర్) మండలాన్ని ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా సర్వే నిర్వహించడం జరిగిందని ఈ పైలట్ ప్రాజెక్ట్ కోసం 235 సర్వే నెంబర్లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం 23వేల ఎకరాలో సర్వే నిర్వహించగా అందులో 12వేల ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఇందులో 8వేల ఎకరాలు సాగుకు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. వీటిలో 4 వేల ఎకరాలు పాసుపుస్తకాలతో సాగులో ఉన్నాయని వివరించారు. మిగిలిన 4037 ఎకరాలకు సంబంధించి కొత్త పాసు పుస్తకాలు ఇవ్వవలసి ఉందన్నారు. అంతేగాక ఈ సర్వేలో 2936 ఎకరాలకు సంబంధించి 3069 మంది వద్ద బోగస్ పాసు పుస్తకాలు ఉన్నట్లు గుర్తించి వారి పాసు పుస్తకాలను రద్దుచేశామని తెలిపారు. వీరికి రైతు భరోసా, రైతు భీమా తదితరాలను రద్దు చేశామన్నారు. సర్వేలో భాగంగా 7వేల ఎకరాలు అటవీ భూమిని గుర్తించామని, ఈ భూములకు సంబంధించిన వివాదాలను వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

# నేడు ప్రెస్ క్లబ్ లో ఉచిత వైద్య శిబిరం




నిజామాబాదు ,లోకల్ గైడ్ :జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణ సూచనల నిమితం ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం నిజామాబాదు ప్రెస్ క్లబ్ లో నిర్వహిస్తున్నారు .జర్నలిస్టులు విధి నిర్వహణలో నిత్యం బిజీ గా ఉంటూ ఒత్తిడులతో అనారోగ్యం బారిన పడుతున్నారు.ముఖ్యంగా గుండె పోటు కు గురవుతున్నారు.ఈ నేపథ్యంలో నిజామాబాదు నగర జర్నలిస్టుల వైద్య పరీక్షల కోసం ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నారు ఇందులో కార్డియాలజీ,నెఫ్రాలజీ న్యూరో,యూరాలజీ విభాగాలలో వైద్య బృందం శిబిరంలో పాల్గొననున్నారు. జర్నలిస్టులకు వైద్య పరీక్షలు కూడా నిర్వహించనున్నారు .ఈ అవకాశాన్ని జర్నలిస్టు మిత్రులు కుటుంబ సభ్యులతో కలిసి సద్వినియోగం చేసుకోగలరని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏ . రామకృష్ణ , కార్యదర్శి బి . శేఖర్ లు కోరారు . ఈ నెల 17 బుధవారం ఉదయం 7 గంటల నుంచి నిజామాబాదు ప్రెస్ క్లబ్ లో వైద్య శిబిరం కొనసాగనుందని తెలిపారు

# గిరిరాజ్ కళాశాలలో హైదరాబాద్ లిబరేషన్ డే ఫోటో ఎగ్జిబిషన్

## ప్రారంభించిన 12 బెటాలియన్ ఎన్.సి.సి. కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ ప్రియాజిత్ సూర్

## హైదరాబాద్ విమోచనం కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం




నిజామాబాద్,లోకల్ గైడ్ : హైదరాబాద్ విమోచనం కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని 12(%ు%) బెటాలియన్ ఎన్.సి.సి. కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ ప్రియాజిత్ సూర్ తెలిపారు. మంగళవారం నిజామాబాద్ లోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల గ్రౌండ్లో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్




ఆధ్వర్యంలో హైదరాబాద్ లిబరేషన్ డే ఫోటో ఎగ్జిబిషన్ ను 12బెటాలియన్ ఎన్.సి.సి. కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ ప్రియాజిత్ సూర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) హైదరాబాద్ లిబరేషన్ డే ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం చాలా ప్రశంసనీయమన్నారు. హైదరాబాద్ లిబరేషన్ లో పోరాడిన నాయకులు ఎవరు, తదితర అంశాలను ఫోటో ఎగ్జిబిషన్‌లో కలవన్నారు. అప్పట్లో జరిగిన వివిధ సంఘటనలు ఫోటో ఎగ్జిబిషన్ లో తెలియజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్ మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ లో నిజాం నిరంకుశ పాలన నుంచి హైదరాబాద్ సంస్థానాన్ని విముక్తి చేసేందుకు పోరాడిన రామ్ జి గోండు, కుమురం భీమ్, చాకలి ఐలమ్మ, బండి యాదగిరి, భాగ్యరెడ్డి వర్మ, కోదాటి నారాయణరావు, వందేమాతరం రామచంద్రరావు, తదితరుల ప్రముఖుల ఫోటోలను ఏర్పాటు చేశామన్నారు. బైరాన్ పల్లి ఘటన, పరకాల మరణకాండ, బ్రిటిష్ సైన్యంపై తిరుగుబాటు, వందేమాతరం ఉద్యమం, క్విట్ ఇండియా ఉద్యమం, ఆపరేషన్ పోలో వంటి ప్రధాన ఘట్టాలను వివరించే ఫోటోలు కూడా ప్రదర్శనకు ఉంచామన్నారు. ఈ ఎగ్జిబిషన్ ఈ నెల 18 వరకు కొనసాగుతుందన్నారు.

### బహుమతులు ప్రధానం

హైదరాబాద్ లిబరేషన్ డే వేడుకలలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో మొదటి, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ముఖ్య అతిథిలచే బహుమతులు ప్రధానం చేశారు. అంతకు ముందు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో కళాకారులు ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్, గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రామ్ మోహన్ రెడ్డి, డిస్ట్రిక్ ఉమెన్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్. కె. రసూల్ బి, పోస్టల్ డిపార్ట్మెంట్ సీనియర్ సూపర్డెంట్ కే జనార్దన్ రెడ్డి, జిల్లా యువజన ఆఫీసర్ శైలీ బెల్లాల్, ఆల్ ఇండియా రేడియో ట్రాన్స్మిషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మోహన్ దాస్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్ . రంగా రత్నం, కళాశాల పిఆర్ ఓ డాక్టర్ దండు స్వామి, చరిత్ర విభాగపతి రమేష్ గౌడ్, ఎన్.సి.సి. ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ ఎం . రామస్వామి, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బాలమణి, సీబీసీ ఏపీఏ రషిద్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# గాంధీజీ లక్ష విగ్రహాల ప్రదర్శన పోస్టర్ ఆవిష్కరణ చేసిన - పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి



పాలకుర్తి (లోకల్ గైడ్)పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా మహాత్మా గాంధీ లక్ష విగ్రహాల ప్రదర్శన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గ్లోబల్ గాంధీ ఫెడరేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, అక్టోబర్ 10, 11, 12, 13 తేదీలలో హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో జరగబోయే మహాత్మా గాంధీ జాతీయ సుస్థిర విజ్ఞాన సదస్సు %ఌ% స్వదేశీ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ని ఆహ్వానించారు.ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం, సత్యం, సమానత్వం ఈనాటి సమాజానికి అత్యంత అవసరం. కొత్త తరానికి ఆయన ఆలోచనలు, జీవన విధానాన్ని పరిచయం చేయడం ఎంతో గొప్ప కార్యక్రమం. అక్టోబర్‌లో జరగబోయే ఈ జాతీయ సదస్సు విజయవంతం కావడానికి అందరం కలిసి కృషి చేయాలి అని పేర్కొన్నారు.అలాగే టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గాంధీజీ విగ్రహాల ప్రదర్శన ద్వారా ప్రతి ఇంటికీ, ప్రతి మనసుకీ శాంతి, గాంధేయం చేరుతుంది. ఇలాంటి కార్యక్రమాలు గాంధీజీ ఆత్మను సజీవంగా ఉంచుతాయి అని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కోఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ రాజేందర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్లోబల్ గాంధీ ఫెడరేషన్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏసీఈ డయాసిస్ ఆధ్వర్యంలో అపూర్వ సమ్మేళనం ఒక్కరోజు సెమినార్

## ఉన్నతాధికారుల స్పందించి మూడున్నర ఎకరాల కమ్యూనిటీ హాల్ ఇవ్వాలి డబ్ల్యూఏఈసీఏఈఎం, ఐ ఎన్ హెచ్ ఆర్ ఎఫ్ - డీజీసీఈవో చైర్మన్ రెవరెండ్ డాక్టర్ సీహెచ్ విజయ్ మోహన్ రావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో మంగళవారం ఒక్కరోజు సెమినార్ కార్యక్రమం దైవజనులచే ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్ రెవరెండ్ డాక్టర్ సీహెచ్ విజయ్ మోహన్ రావు పాల్గొని మాట్లాడారు. మారుమూల ప్రాంతంలో సేవకులు చేస్తున్న సేవలకు అందరి సహకారం అందించాలని డబ్ల్యూఏఈసీఏఈఎం, ఐ ఎన్ హెచ్ ఆర్ ఎఫ్ - డీజీసీఈవో చైర్మన్ రెవరెండ్ డాక్టర్ సీహెచ్ విజయ్ మోహన్ రావు అన్నారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 25 నుండి 30 వరకు చూస్తే మత స్వేచ్ఛ క్రైస్తవులకు వ్యతిరేకంగా మారుతుందని, భారత రాజ్యాంగమును అందరం గౌరవించాలని అన్నారు. భారత పౌరులుగా భారతదేశంలో ఉన్న ప్రభుత్వాల కోసం కేంద్ర ప్రభుత్వం కోసం సేవకులు నిత్యం ప్రార్ధనలు చేస్తున్నారని భారతదేశ ప్రజలంతా ఆరోగ్యంగా విద్యావంతులగా ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు. మాకు ఉచిత పథకాలు వద్దని విద్యా ఆరోగ్యం ముఖ్యమైన వని అన్నారు ఈ ప్రాంతంలో అనేకమంది ప్రజలు ఉన్నారని వారిని ఆదుకొనుట చాలా ముఖ్యమని ఈ సెమినార్ ద్వారా తెలియజేశారు. సేవకులంతా ప్రజల కోసం ప్రార్థిస్తున్నారని వారిని ఎవరు కూడా ఆటంకపరచవద్దు అని సేవకులకు సహకరించాలని కోరారు. చర్ల మండలం అటవీ ప్రాంతమైన గిరిజన కుమారుడు జాన్ విక్టర్ ని బిషప్ గా పెంపక చేసినట్లు తెలిపారు. ఈ బిషప్ ని ప్రతి ఒక్కరూ ఆదరించి గౌరవించాలని కోరారు. దుమ్ముగూడెం ములుగు జిల్లాలలో లేవని భద్రాచలం లో 2010లో వరల్డ్ గ్రాములు స్థాపించినట్లు సర్కులేషన్ ప్రకారం 2009లో జాయింట్ కలెక్టర్ మూడున్నర ఎకరాలు ఇచ్చారని తెలిపారు. ఈ సర్క్యులర్లు చూసి గిరిజన ప్రాంతాల్లో ఎందుకు సహాయం చేయట్లేదని ప్రశ్నించారు. కేవలం కమ్యూనిటీ హాల్ మాత్రమే అడుగుతున్నామని వివాహం చేయాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎందుకుగాను ఒక కమిటీ హాల్ ఏర్పాటు చేయాలని అన్ని మండలాల్లో మూడున్నర ఎకరాలు ఇవ్వాలని కోరారు. సరైన స్థలము లేక మరణించిన వారిని రోడ్డు ప్రక్కన గోదారి ఒడ్డున సొంత పొలంలో సమాధి చేసుకుంటున్నారని, విషయాన్ని ఉన్నతాధికారులు మండల రెవెన్యూ అధికారులు జిల్లా కలెక్టర్ గారు గమనించి సహాయం చేయాలని కోరారు మాకు ఉచిత పథకాలు వద్దని, మౌలిక సదుపాయాలు కావాలని ఈ సెమినార్ ద్వారా తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ గణిపి పాలరాజు, వైస్ ప్రెసిడెంట్ కే బాబురావు, సెక్రటరీ అడుగుల ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ ఇర్పారాజు, ఎగ్జిక్యూటివ్ నెంబర్లు పల్లవి, రవికుమార్, బానారి అనోస్, సారమ్ తిరుపతిరావు, దైవజనులు పాల్గొన్నారు.

# కిస్మత్ పూర్ మూసీ నది వద్ద మహిళ డెడ్ బాడీ కలకలం



రాజేంద్రనగర్, (లోకల్ గైడ్) : రాజేంద్రనగర్ కిస్మత్పూర్ వద్ద మూసి నది వద్ద మహిళా డెడ్ బాడీ కలకలం రేపింది. సుమారు 25 ఏళ్ల గుర్తు తెలియని మహిళలపై లైంగిక దాడికి పాల్పడిన దుండగులు హత్య చేసినట్లు ఉందని పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... కిస్మత్పూర్ మూసినది బ్రిడ్జి కింద ఓ మహిళా మృతదేహం పడి ఉందని స్థానికులు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. విషయాన్ని తెలుసుకొన్న పోలీసు సిబ్బంది వెంటనే సంఘటన చేరుకొని సందేహాన్ని పరిశీలించగా రెండు రోజుల క్రితం ఈ మహిళను హత్య చేసినట్లు గమనించారు. సుమారు 20 నుంచి 25 ఏళ్ల వయసుగల ఈ మహిళపై లైంగిక దాడికి పాల్పడి ఉండవచ్చునని అనుమానించారు. మృతదేహం గుర్తు పట్టలేని స్థితిలో ఉందని, వంటి పై బట్టలు కూడా లేకపోవడంతో లైంగిక దాడి జరిగి ఉండవచ్చునని రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో రెడ్డి తెలిపారు. కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించడం జరిగిందన్నారు. రంగం లోకి దిగిన క్లూస్ టీమ్ బృందాలు. పలు ఆధారాలు స్వేకరించినట్లు తెలిపారు.

# కేశపల్లి రాములు మాదిగ ప్రథమ వర్ధంతి దినోత్సవం

**- కేశపల్లి రాములు ఎంఆర్పిఎస్ సుదీర్ఘ 25 సంవత్సరాలు మంద కృష్ణమాదిగ అడుగుజాడల్లో నడిచారు**

**- ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని కేశపల్లి రాములు మాదిగ దండోరా ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారు.**

**- వికారాబాద్ జిల్లా మహాజన సోషలిస్ట్ పార్టీ అధ్యక్షులు హాజరై నివాళులర్పించారు.**

**పి ఆనంద్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు**



లోకల్ గైడ్ తెలంగాణ, వికారాబాద్ జిల్లా:ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో సుదీర్ఘకాలం పనిచేసి అసువులు బాసిన కేశపల్లి రాములు ఎమ్మార్పీఎస్ మాజీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పోయిన సంవత్సరం అనారోగ్య కారణాలచే మృతి చెందడం జరిగింది.ఈ సందర్భంగా ఆనంద్ మాదిగ మాట్లాడుతూ... వారి సతీమణి సునీత మరియు కుమారులను పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగింది.వారి స్వగ్రామమైన గోధుమ గూడా వికారాబాద్ మండలంలో వారి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి శ్రేణులు నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి మహిళా విభాగం అధ్యక్షురాలు అన్నపూర్ణ, పుష్పలత ఎమ్మార్పీఎస్ వికారాబాద్ మండలం ఇన్చార్జి శ్రీనివాస్, స్థానికులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు దెబ్బతిన్న మినుము.

## - పంట నష్టం అంచనాకు రైతుల ఎదురుచూపు.

## - కోత దశలోనే తీవ్ర నష్టం.

## - పంట నష్టం కింద ప్రభుత్వం ఆదుకోవాలి.

## - పెద్దేముల్ గ్రామానికి చెందిన రైతు ఆవేదన.



లోకల్ గైడ్/ తాండూర్ :గత కొద్ది రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఆయా గ్రామాలలో మినుము పంట పూర్తిగా దెబ్బ తిన్నది. ముఖ్యంగా, పెద్దేముల్ మండల కేంద్రంలోని పిల్లి నరేందర్ అనే రైతు, తన ఎకరా పొలంలో మినుము సాగు చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి కోత దశకు వచ్చిన పంట పూర్తిగా నాశనమైందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. సరిగ్గా కోతకొచ్చిన సమయంలో భారీ వర్షం కురవడంతో, మినుము పంట పూర్తిగా మొలకెత్తి దెబ్బతిందని నిరాశ చెందారు. ఇప్పటికే వేల రూపాయలు ఖర్చు పెట్టి, పంటను సాగు చేసాము. భారీ వర్షాల నేపథ్యంలో చేతికి వచ్చిన పంట పూర్తిగా పాడవడంతో రైతు కన్నీరు మున్నీరవుతున్నారు.అదేవిధంగా, మండల పరిధిలోని ఘాజీపూర్, గొట్లపల్లి, బుద్ధారం, బండపల్లి, వివిధ గ్రామాలలో ఇప్పటికే కోత దశకు చేరిన పలు రకాల పంటలు నీట మునిగాయి. ప్రధానంగా భారీ వర్షానికి పొలాల్లో నీరు నిల్వ ఉండటంతో, మినుము మొక్కలు కూలిపోవడంతో రైతుల శ్రమ వృథా అయింది. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. ఈ సీజన్‌లో మినుము పంటకు అధిక ఆశలు పెట్టుకున్నప్పటికీ, వరుస వర్షాలతో పంటను ముంచేశాయి. ఎకరాకు వేలాది రూపాయలు ఖర్చు చేసి, సాగు చేసిన పంట పూర్తిగా నష్టపోవడం ఆర్థికంగా తీవ్రంగా దెబ్బతీసింది అని వాపోతున్నారు. ఈ మేరకు,గ్రామాల వారీగా పంట నష్టాన్ని అధికారులు అంచనా వేయాలని, తక్షణ నష్టపరిహారం సాయాన్ని అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. లేకపోతే అప్పుల బారిన పడతామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త స్వర్గీయ డి.సురేష్ నాయక్ పేరుపై అన్నదాన కార్యక్రమం....




లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:కాంగ్రెస్ కార్యకర్త స్వర్గీయ డి.సురేష్ నాయక్ మాజీ మాదాపూర్ డివిజన్ శేరిలింగంపల్లి నియోజకవర్గం అధ్యక్షుడు జన్మదిన వేడుకలను మాదాపూర్ డివిజన్ పరిధిలోని చందా నాయక్ తండా లో నీ కుటుంబ సభ్యులు మరి నాయకులు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి అన్నదానం కరీం నిర్వహించారు. ప్రముఖులు ఇ.సుబ్బారావు అన్నా, కౌశల్ సమీర్ అన్నా, రఘునందన్ రెడ్డి అన్నా, ఇతర నాయకులు, జర్నలిస్టులు మరియు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.సురేష్ నాయక్ మరియు కుటుంబం తరపున అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## సాయుధ పోరాట వారోత్సవాలు:సిపిఐ



ఇబ్రహీంపట్నం, (లోకల్ గైడ్): భూమికోసం... భుక్తి కోసం... వెట్టిచాకిరి విముక్తి కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీలదని సిపిఐ రంగారెడ్డి జిల్లా నాయకులు కావలి నరసింహ అన్నారు. మంగళవారం రాయపోలు లో మండల సమితి ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు సందర్భంగా కావలి నరసింహ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరే విముక్తి కోసం నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా భూస్వాములకు వ్యతిరేకంగా పేద ప్రజలకు అండగా ఉద్యమాలు నడిపిన చరిత్ర కమ్యూనిస్టులదని కొనియాడారు బడుగు బలహీన వర్గాల కోసం కూడు గుడ్డ పేదవానికి దక్కాలని నాటి నుండి నేటి వరకు ప్రజల కోసం పనిచేసిన గొప్ప వ్యక్తులు తెలంగాణ సాయుధ పోరాట యోధులని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి కావలి సురేష్, మాజీ కార్యదర్శి ములుగు నరసింహ, జిల్లా నాయకులు లక్ష్మయ్య, మండల నాయకులు బండ నరసింహ, ఎస్ జంగయ్య, జంగిలి నరసింహ, శ్రీహరి, శంకర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పంట వివరాలు నమోదు చేసుకోవాలి.

- ప్రభుత్వ పథకాలు పొందాలంటే నమోదు తప్పనిసరి.
- నిర్ణీత గడువులోగా ప్రతి ఒక్క రైతు నమోదు చేసుకోవాలి.
- పెద్దేముల్ మండల ఏవో పవన్ పీతం.



లోకల్ గైడ్/ తాండూర్: పెద్దేముల్ మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన రైతులు, పంట వివరాలు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పవన్ పీతం సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు తమ పొలంలో సాగు చేస్తున్న పంట యొక్క పూర్తి వివరాలను నమోదు చేసుకోవడం వలన, పంటలకు ప్రభుత్వం అందించే, కనీసం మద్దతు ధర లభిస్తుందని ఆయన తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వం ద్వారా లభించే వివిధ పథకాలను పొందాలంటే పంట వివరాలు తప్పకుండా నమోదు చేసుకోవాలన్నారు.ఇందుకు సంబంధించి రైతులు ఆయా గ్రామాల్లో ఉన్న రైతు వేదిక దగ్గరకు వెళ్లి, వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి, కావాల్సిన ధ్రువపత్రాలు సమర్పించాలని స్పష్టం చేశారు. ఈ పంట వివరాల నమోదు సెప్టెంబర్ నెల చివరి వరకు ఉంటుందని ఆయన తెలిపారు. కావున ప్రతి ఒక్క రైతు తమ పొలంలో సాగు చేస్తున్నటువంటి పంట వివరాలను వ్యవసాయ అధికారులకు తెలియజేయాలని సూచించారు.

## ప్రతి బిడ్డకు పోషణతో పాటు విద్య అవసరం

-పోషన్ బీ-పడాయి బీ శిక్షణ కార్యక్రమంలో సీడీపీఓ నిర్మల



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్). పుట్టిన ప్రతి బిడ్డను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఇచ్చేందుకు పోషణతో పాటు వారికి విద్య కూడా చాలా అవసరమని నల్గొండ సిడిపిఓ తూముల నిర్మల అన్నారు. నల్లగొండ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషన్ బీ - పడాయి బీ మూడు రోజుల



శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండోరోజు మంగళవారం టీఎన్జీఎస్ భవన్లో అంగన్వాడీ టీచర్లకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య దశలోనే బిడ్డకు సరైన ఆహారం, విద్య, అభివృద్ధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను తీసుకవస్తుందన్నారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ మంచి పౌష్టికాహారం అందించడంతోపాటు చదువుపై కూడా ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. చిన్నారులకు శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి ప్రీస్కూల్ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహిస్తు వెనకబడిన పిల్లలపై ప్రత్యేకంగా శ్రద్ధ చూపించాలన్నారు. ప్రతి బిడ్డ సమగ్రంగా ఎదగాలంటే టీచర్లుగా మీవంతు కృషి అవసరమని వివరించారు. 0-6 సంవత్స రాలలోపు పిల్లల్లో జరిగే అభివృద్ధి క్షేత్రాల గురించి ప్రేరణ. ఈసీసీఈ, పోషణ, వయసుకు తగ్గిన బరువు, ఎత్తులపై అవగాహన కల్పించారు. నాణ్యమైన బాల్య అభివృద్ధి సంరక్షణ, విద్య, మెదడు పెరుగుదల వంటి ముఖ్యమైన అంశాలపై ప్రొజెక్టర్ సహాయంతో పిపిటి వీడియోలు ప్రజెంటేషన్ ద్వార సులభంగా అర్థమయ్యేలా, ప్రాక్టికల్ ఆక్టివిటీలతో పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ సతీష్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పార్వతి, జయమ్మ, మల్లేశ్వరి, లక్ష్మమ్మ, మంజుల, శ్రీలత, పద్మ, సరస్వతి, ప్రణీత, వినోదకుమారి, స్వరూప అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు

## తెలంగాణ స్టేట్ కౌన్సిల్ లో ఉద్యోగ సంఘాలకు శాశ్వత సభ్యత్వం

ఉద్యోగ సంఘాల హర్షం



**లోకల్ గైడ్ :** గత 12 సంవత్సరాల క్రితం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 12 ఏళ్ళు గడుస్తున్నా ఉద్యోగ లోకం అణిచివేతకు గురవుతున్న తరుణంలో తెలంగాణ ఉద్యోగులకు ఊరట కల్గింది . తెలంగాణ స్టేట్ కౌన్సిల్ లో ఉద్యోగ సంఘాలకు శాశ్వత సభ్యత్వం కల్పించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది . అఖిలభారత ఉద్యోగ సమైక్య జాతీయ ఉపాధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ , రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ , టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం హుస్సేనీ (ముజీబ్) ప్రత్యేక చొరవతో తెలంగాణా జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ లో గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాలన్నింటిని తిరిగి శాశ్వత సభ్యత్వం కల్పిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది . ఉద్యోగుల మనోభావాలను గౌరవించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ,జిఏడి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు . అలాగే ఎంప్లాయిస్ జేఏసి రాష్ట్ర చైర్మన్,టిఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ , రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ , టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్



లకు ఎంప్లాయిస్ జె ఏ సి నిజామాబాద్ జిల్లా , టీఎన్జీవో నిజామాబాద్ జిల్లా పక్షాన ఎంప్లాయిస్ జె ఏ సి జిల్లా చైర్మన్ ,టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ , టిఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతి కుంట శేఖర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిజేశారు .

## క్రీడాలతో ఆనందమయ జీవితం



నాగర్ కర్నూల్ జిల్లా**లోకల్ గైడ్ :** నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో ఘనంగా ప్రారంభమైన ఎస్ జి ఎఫ్ మండల స్థాయి గేమ్స్. మంగళవారం ఉదయం 10 గంటలకు చంద్రుడు ఆధ్వర్యంలో ప్రారంభించబడ్డాయి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థి దశలో క్రీడాలో పాల్గొనడం జీవితం ఆనందమయం అవుతుందని క్రీడాలు ఆడడంతో ఆరోగ్యానికి దోహదపడడమే కాకుండా చదువులో సైతం రెండు ఉపయోగపడతాయని క్రీడాలు రానిస్తే ఆరోగ్య భారతదేశం ఏర్పడుతుందని అలాగే విద్యార్థులు గెలుపు ఓటములు సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని చాటుకోవాలని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలోని మండలాల్లోని వివిధ ఉన్నత పాఠశాలలో నుండి సుమారుగా 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు ఇందులో నుండి డివిజన్ స్థాయి కబడ్డీలో 40 మంది ఖో-ఖోలో 44 మంది వాల్బాలలో 32 మంది మొత్తం 120 మంది ఎంపిక కాబడ్డారు ఈ ఎంపిక కాబడిన విద్యార్థులంతా త్వరలో కల్వకుర్తి డివిజన్ స్థాయిలో జరిగే గేమ్స్ లో పాల్గొంటారు ఈ కార్యక్రమంలోని ఎంపీ ఓ లక్ష్మణ్ సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్ మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీధర్ నోడల్ ఆఫీసర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## నేషనల్ కమిషన్ ఫర్ వుమెన్ సభ్యురాలు అర్చనా మజుందార్, నాగర్‌కర్నూల్ సందర్శన



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:నేషనల్ కమిషన్ ఫర్ వుమెన్ (మహిళా శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం) సభ్యురాలు శ్రీమతి అర్చనా మజుందార్ మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లాలోని సఖీ వన్ స్టాప్ సెంటర్ను సందర్శించారు.ఈ సందర్భంగా ప్రదర్శనను పరిశీలించి సఖిలో రిజిస్టర్ అవుతున్న కేసుల వివరాలను నమోదును సిబ్బంది నుంచి అడిగి తెలుసుకున్నారు, సఖి వన్ స్టాప్ సెంటర్ లో తాత్కాలిక వసతి పొందుతున్న మహిళలతో మాట్లాడడం ధైర్యం చెప్పారు,సిబ్బంది మంచిగా పనిచేస్తున్నారని అభినందించారు. కేసులు గుర్తించడంలో పోలీస్ స్టేషన్లు, గ్రామస్థాయి వనరులు, అంగన్‌వాడీ వర్కర్లు, ప్రభుత్వ ఆసుపత్రులు ద్వారా సహకారం పొందాలని సూచించారు, ప్రజలలో సఖీ వన్ స్టాప్ సెంటర్ యొక్క సేవలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ రాజేశ్వరి మరియు డిఎస్పి శ్రీనివాసులు, సి డబ్ల్యు సి చైర్ పర్సన్ లక్ష్మణరావు, సఖి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తదుపరి ప్రభుత్వ ఆసుపత్రి మరియు మెడికల్ కాలేజ్ కూడా సందర్శించి సమీక్షించారు, అదేవిధంగా మెడికల్ కాలేజ్ విద్యార్థులకు గురించి వివరించారు, ఈ కార్యక్రమంలో భాగంగా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ రమాదేవి డాక్టర్ నీలిమ ఇతర సిబ్బంది పాల్గొన్నారు. జిల్లాను సందర్శించడం చాలా సంతోషంగా ఉందని నేషనల్ వుమెన్ కమిషన్ మెంబర్ హర్షం వ్యక్తం చేశారు.

## ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ పథకాల ఎత్తివేతకు కాంగ్రెస్ ప్రభుత్వ కుట్ర పన్నుతుంది- ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కందడి శ్రీరామ్

విద్యాశాఖ మంత్రిగా రేవంత్ రెడ్డి విఫలం

రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు ఏబీవీపీ ధర్నా.అరెస్ట్ చేసి అధిబట్ల పోలీస్ స్టేషన్ కి తరలించిన పోలీసులు.




రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలనే సదుద్దేశంతో గత ప్రభుత్వాలు తీసుకొచ్చిన ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ పథకాలను ఎత్తివేయటానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కందడి శ్రీరామ్ ఆరోపించారు. స్వయంగా ఈ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ బకాయిల చెల్లింపులకు ప్రభుత్వం వద్ద నయా పైసా లేవని చెప్పడం దీనికి మరింత బలాన్ని చేకూరుస్తున్నదన్నారు. గత ప్రభుత్వంలో అస్తవ్యస్తం అయిన విద్యావ్యవస్థను మా ప్రజాప్రభుత్వంలో గాడిలో పెడతామని, అధిక నిధులు కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చి 20 నెలలు అయినా 8500 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ బకాయిలు చెల్లించకుండా




విద్యార్థులను అరిగోస పెడుతున్నదన్నారు. ఈ విషయంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్న ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలం అయ్యారన్నారు. ఈ రాష్ట్రంలో పంచడానికి భూములు లేవు, చదువొక్కటే భవిష్యత్తు మారుస్తుంది, దానికోసం ఎన్ని నిధులైనా కేటాయిస్తానని చెప్తున్న ముఖ్యమంత్రి గారు విద్యార్థులు రోడ్లు ఎక్కి తమకు స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని, సర్టిఫికెట్స్ తీసుకోలేక పోతున్నామని, ఉన్నత చదువులకు వెళ్లలేకపోతున్నామని నిరసనలు చేస్తున్నా కూడా, వారిపై కేసులు పెడుతున్నారు తప్పితే వారి న్యాయమైన డిమాండ్లు నెరవేర్చట్లేదనీ, ఈ రాష్ట్రానికి 3 లక్షల 4 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ ఉందని కేవలం విద్యారంగానికే 40000 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించామని ఉస్మానియా యూనివర్సిటీలో చెప్పిన ముఖ్యమంత్రి గారు విద్యా శాఖ నిధుల వాడకం పై శ్వేతపత్రం విడుదలకు సిద్ధమా? అని అన్నారు. గతంలో ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ బకాయిల కారణంగా డిగ్రీ కళాశాలలు బంద్కు పిలుపు నిచ్చాయని, సెమిస్టర్ పరీక్షలను సైతం బహిష్కరించాయని, ఇప్పుడు ఈ ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలవల్ల పేద విద్యార్థుల బతుకులు రోడ్డుపాలవుతున్నాయని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ బకాయిలు విడుదల చేసి, విద్యార్థుల చదువులకు ఆటంకం లేకుండా చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని, తర్వాత జరగబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు దొంతగోని శివ కృష్ణ, శ్రీకాంత్,, అక్యారి మహేష్, స్టేట్ లా సెల్ కన్వీనర్ సాయి చరణ్, విభాగ్ కన్వీనర్ లు శ్యాంకిరణ్, సూర్య ప్రకాష్, స్టేట్ ఎస్ టి ఎస్ కన్వీనర్ ప్రదీప్ జిల్లా కన్వీనర్ చందు, వినయ్.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీశ్, మహిపాల్,విద్యార్థి నాయకులు మహేందర్,పవన్, బాను, రాజేష్,వినయ్, హారిక, నవీన్, భరత్, మధుకిరణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెలాఖరులోగా ఐ టి ఐ ల్లో ఖాళీ సీట్ల భర్తీ



కామారెడ్డి ,లోకల్ గైడ్ :కామారెడ్డి జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ , ప్రైవేటు ఐ.టి.ఐ.,లలో వివిధ రకాల ట్రేడులలో ఖాళీగా ఉన్నటువంటి సీట్లను నాలుగవ దశలో వాక్ ఇన్ అడ్మిషన్ల ద్వారా ఈ నెల 15 నుండి 30 వ తేదీ వరకు అడ్మిషన్లు తీసుకోబడతాయని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ బిచ్కుంద ఐ.టి.ఐ. ప్రిన్సిపల్ ప్రమోద్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకుగాను అభ్యర్థులు ఎస్. ఎస్. సి పాసై ఉండాలని , ఆసక్తిగా / ఉన్న కొత్తగా చేరే అభ్యర్థులు వెబ్సైట్లో నమోదు చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు . ఇప్పటికే నమోదు చేసుకున్న అభ్యర్థులు మళ్ళీ నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదని అన్నారు . వారు నేరుగా హాజరు అయి సీటు పొందవచ్చు అని సూచించారు . 1, 2 ,3 దశల్లో ఏ.టి.సి. / ఐ.టి.ఐ., లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకొని సీటు పొందని అభ్యర్థులు నేరుగా ప్రభుత్వ ఐ.టి.ఐ., ఏ.టీ.సీ. కి వెళ్లి నేరుగా ప్రవేశం పొందవచ్చు. ఇదివరకే దరఖాస్తు చేసుకున్న వారు మరల ఫ్రెష్ గా అప్లికేషన్ చేసుకోనవసరం లేదని అన్నారు. అడ్మిషన్ కోసం ఆన్లైన్ దరఖాస్తు తప్పనిసరి అన్నారు. ఒకవేళ మీకు ఇంటర్నెట్ సెంటర్స్ అందుబాటులో లేనియెడల మీయొక్క ఒరిజినల్స్ ధ్రువపత్రాలు (ఎస్ఎస్సి మేమొ, క్యాస్ట్, బోనఫైడ్స్, టిసి మరియు ఫొటోస్ తీసుకొని వచ్చినచో ఐటిఐ లోనే అప్లై చేయడం జరుగుతుంది అని అన్నారు. ఆన్లైన్ దరఖాస్తులకు అధికారిక వెబ్సైట్ http://iti.telangana.gov.in ఫోన్ నెంబర్లు 8500463363 / 9989946678 సంప్రదించగలరని కోరారు .

## వరద భాదితులకు కిట్ల పంపిణి




కామారెడ్డి ,లోకల్ గైడ్ :. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారం వరద బాధితులకు ఊరటనిస్తుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ గాంధారి మండల కేంద్రంలోని రైతు వేదికలో వరద బాధితులు 67 మందికి దుప్పట్లు, బెడ్షీట్లు, చీరలు, దొవతులు, టవల్స్ తో కూడిన కిట్లను ఇండియా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ సభ్యులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు , ఇతర ఆపద సమయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహాయం అందిస్తుందని అన్నారు. జిల్లాలో ఇటీవల సంభవించిన భారీ వరదల ప్రభావానికి గురైన బాధితులను ఆదుకునేందుకు జిల్లాకు సహకారం అందించాలని కోరగా వెంటనే స్పందించి జిల్లాకు సుమారు 8 లక్షల రూపాయల విలువైన 400 దుస్తులు మరియు దుప్పట్ల తో కూడిన కిట్లను, దెబ్బతిన్న ఇండ్లను కప్పుకోవడానికి 100 టార్పాలిన్ కవర్లను అందజేశారని అన్నారు . సహాయ సామాగ్రిని పంపించిన రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖకు మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ రాజన్న మరియు సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే సోమవారం జిల్లాలోని రాజంపేట,బిక్నూర్, బిబిపేట , దోమకొండ మండలాల్లో కూడా సహాయ కిట్లను అందజేశామని తెలిపారు . మంగళవారం గాంధారి, సదాశివనగర్, రామారెడ్డి , పల్వంచ మండలాల్లో పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి, స్థానిక తాసిల్దార్, ఎంపీడీవో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రజకుల అభివృద్ధికి కృషి - మంత్రి పొన్నం ప్రభాకర్

సెక్రటేరియట్ లో గ్రేటర్ హైదరాబాద్ రజకుల అభివృద్ధి,సమస్యలపై నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) హైదరాబాద్ లోని సెక్రటేరియట్ లో గ్రేటర్ హైదరాబాద్ రజకుల అభివృద్ధి ,సంక్షేమం పై బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షత ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో గ్రేటర్ హైదరాబాద్ లో ధోబీ ఘాట్ ల నిర్వహణ, అభివృద్ధి ,అలాగే మౌలిక సదుపాయాల కల్పన పై ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్



మాట్లాడుతూ...ధోబీ ఘాట్ల శాశ్వత స్థలాలకు ప్రహరీ గోడ నిర్మాణానికి మంజూరైన నిధులను వాడుకొని త్వరిత గతిన పనులు చేపట్టాలని కోరారు. రజక సంఘం ప్రతినిధుల విజ్ఞప్తులను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని హైదరాబాద్ కలెక్టర్ ను ఆదేశించారు. ఈ సభలో షాద్ నగర్ ఎమ్మెల్యే , ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ...ఎన్నో ఏండ్లుంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరి చందన,బీసీ వెల్ఫేర్ కమిషనర్ బాల మాయ దేవి,తెలంగాణ రజక సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్ ఎండీ చంద్రశేఖర్,అదనపు సంచాలకులు ఆశయ్య, ఆర్డీఓ రామకృష్ణ,రజక సంఘం ప్రతినిధి నరసింహ,కోట్ల శ్రీనివాస్,సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

- వినియోగదారులు

విద్యుత్ సిబ్బందికి సహకరించాలి.- డిఈ భానుప్రసాద్ వెల్లడి.



లోకల్ గైడ్/ తాండూర్: నేడు పెద్దేముల్ మండల పరిధిలోని తట్టేపల్లి సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు తాత్కాలికంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డిఈ భానుప్రసాద్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తట్టెపల్లి సబ్ స్టేషన్ లో మరమ్మతుల కారణంగా,సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుంది.కావున విద్యుత్‌వినియోగదారులు అధికారులకు సహకరించాలని కోరారు.

## తెలంగాణ సాయుధ రహితంగా పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం

### భవిష్యత్తు ఉద్యమాలకు సిద్ధం కావాలి సిపిఐ శ్రేణులకు

### సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పిలుపు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )నాడు జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం స్ఫూర్తిని కొనసాగిద్దాం భవిష్యత్తు ఉద్యమాలకు బాటలు వేద్దాం అని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పిలుపునిచ్చారు. షాద్నగర్ పట్టణంలోని పెన్షనర్ భవన్ లో జరిగిన తెలంగాణ వార్షికోత్సవ నియోజకవర్గ సభ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొనా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్యమాట్లాడారు... నాడు తెలంగాణ సమాజం విముక్తి కావాలని లక్షల ఎకరాల భూములు పేదలకు దక్కాలని గ్రామాలను విముక్తి చేయాలని పోరాడిన విప్లవ యోధులు తెలంగాణ సాయుధ పోరాటాన్ని ముందుండి నడిపిన వీరులు ఎందరో ప్రాణాలు అర్పించి నడిపిన సాయిధ పోరాటాన్ని నేడు బిజెపి నాయకులు వక్రీకరించి నిజాము రాజు ముస్లిం కాబట్టి పోరాడింది హిందువులని చరిత్రను వక్రీకరించే పద్ధతిలో మాట్లాడడం సరైనది కాదని సాయుధ పోరాటంతో మీకు ఏమిటి సంబంధం అని ఆయన బిజెపి నాయకులను ప్రశ్నించారు . గ్రామ గ్రామాన తెలంగాణ సాయుధ పోరాటం యొక్క స్ఫూర్తిని కొనసాగించే పద్ధతిలో మన పోరాటాలు ఉండాలని షాద్నగర్ నియోజకవర్గ కమిటీ నిర్మాణం పైన అభివృద్ధి పైన దృష్టి పెట్టి పనిచేస్తే బలపడే అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని దానికి జిల్లా పార్టీ సహాయ సహకారాలు ఉంటాయని ఆయన తెలియజేశారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు...మాట్లాడుతూ నియోజకవర్గంలో వందలాది పరిశ్రమలు ఉన్నాయని లక్షలాదిమంది కార్మికుల పనిచేస్తున్న వారికి ఎలాంటి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించడంలో యాజమాన్యాలు పూర్తిగా విఫలం అవుతున్నాయని భవిష్యత్తులో కార్మికోరుగా పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ పార్టీ నియోజకవర్గ కమిటీ తరపున ప్రజా సమస్యల మీద భవిష్యత్తులో ఆందోళన పోరాటాలు నిర్వహిద్దామని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపును ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు బుద్ధుల జంగయ్య మండల కార్యదర్శులు ఎండి షకీల్ గోవింద్ నాయక్ నర్సింహ గడ్డం జంగయ్య వెంకటేష్ లింగం నాయక్ చంద్రబాబు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం పవన్ చౌహాన్ సీపీఐ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## త్రివేణిలో వరల్డ్ ఓజోన్ డే



ఖమ్మం నగరంలోని త్రివేణి లోకల్ గైడ్: ఖమ్మం పాఠశాలలో వరల్డ్ ఓజోన్ డే సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన మరియు డ్రాయింగ్ కాంపిటీషన్స్ నిర్వహించారు. అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో



భాగంగా త్రివేణి విద్యాసంస్థల అధిపతి డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు మాట్లాడుతూ ప్రపంచ ఓజోన్ దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 16న జరుపుకుంటారు. ఓజోన్ పొర క్షీణతకు కారణమయ్యే పదార్థాలను నియంత్రించడానికి 1987లో మాంట్రియల్ ప్రోటోకాల్‌పై సంతకం చేసిన రోజును ఇది గుర్తు చేస్తుంది. ఈ రోజు ఓజోన్ పొర ప్రాముఖ్యతపై అవగాహన పెంచడానికి, దానిని సంరక్షించడానికి ప్రపంచవ్యాప్త ప్రయత్నాలను ప్రోత్సహించడానికి అంకితం చేయబడింది అని తెలియజేశారు.ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ గారు మాట్లాడుతూ సూర్యుని నుంచి వెలువడే కిరణాలు నేరుగా భూమిపై పడకుండా అందులో ఉండే అతినీలలోహిత వికిరణాలును ఓజోన్ పొర సంగ్రహించి, ప్రాణకోటికి వాటిల్లే ముప్పు నుంచి కాపాడుతుంది. మోటారు వాహనాలు పెరగడం, పరిశ్రమల కాలుష్యం, అధిక శాతం మంది ఏసీలను వినియోగించడం వలన ఓజోన్ పొర క్షీణించిపోతోందని మరియు కానీ కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉన్నదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వై వెంకటేశ్వర రావు గారు సి ఆర్ ఓ మురళీకృష్ణ గారు వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న గారు మరియు క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## రాజారాం మరణం కాంగ్రెస్ కు తీరని లోటు...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బూదా కుర్దు మాజీ వార్డు సభ్యులు సీనియర్ కాంగ్రెస్ కార్యాకర్త జంగంపల్లి రాజారాం మృతి పార్టీ తీరని లోటని టీపీసీసీ రాష్ట్ర ప్రచారా కమిటీ కన్వీనర్ నాతరి



స్వామి పేర్కొన్నారు.రవీంద్రనగర్ రోడ్డు సమీపంలో ప్రమాదవశాత్తు మంగళవారం ఎద్దు పొడిచి మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన పలువురు నాయకులతో కలిసి ఆసుపత్రికి వెళ్లి ఆయన మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గత 40సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి ఆయన అందించిన సేవలు మరువలేనివని అన్నారు.ప్రభుత్వం తరపున ఆయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని అదేవిధంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సహాయ సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు.ఆయన వెంట నియోజకవర్గ అధికార ప్రతినిధి బత్తుల రవి,నాయకులు ఎంబడి సురేష్,మాజీ సర్పంచ్ వేముల కృష్ణమూర్తి,ఎంఆర్పీఎస్ నాయకులు అయిళ్ళ రామకృష్ణ ఉన్నారు.

## ఢిల్లీ కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్తో మావేశమైన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

ఖమ్మంలోకల్ గైడ్ :ఖరీఫ్ సీజన్లో ప్రణాళిక ప్రకారం ఇప్పటి దాక ఏర్పడిన యూరియా లోటు 2 లక్షల



టన్నులను ఈ నెలలోనే భర్తీ చేసేటందుకు విజ్ఞప్తి.రబీ సీజన్లో రైతాంగానికి ఇబ్బంది లేకుండా మందుగానే రైతులకు ప్రతి నెలా రెండు లక్షల టన్నుల యూరియా సరఫరా చెయ్యాలని కోరిన మంత్రి తుమ్మల.జియోపొలిటికల్ కారణాల వల్లనే సరఫరాలో ఇబ్బందులు ఎదురయ్యాయని,వీలైనంత త్వరగా తెలంగాణకు అవసరమైన యూరియా సరఫరా చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు తెలిపిన కేంద్ర సహాయ మంత్రి అనుప్రియ పటేల్.

## . కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేపట్టండి

### కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల విజ్ఞప్తి లోకల్ గైడ్ ఖమ్మండిల్లీలో కలిసి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ స్థాపనపై చొరవ తీసుకోవాలని రాంమోహన్ కు రాష్ట్ర ప్రభుత్వం తరపున విజ్ఞప్తి చేసిన మంత్రి తుమ్మలభద్రాద్రి రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యంగా ఎయిర్ పోర్ట్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకల్ గైడ్ : కొత్తగూడెం వద్ద గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.మంగళవారం నాడు డిల్లీలో రాంమోహన్ నాయుడు ను కలిసి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం పై చర్చించారు.కొత్తగూడెం వద్ద గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతిపాదన చేయగానే స్పందించి ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం సివిల్ ఏవియేషన్ తరపున ఫీజు బులిటీ సర్వే చేసినందుకు రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు.ఫీజుబులిటీ సర్వే లో ప్రతిపాదిత స్థలం ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం అనువుగా లేనందున మరో స్థలం రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతిపాదన చేశామని అక్కడ త్వరగా ఫీజుబులిటీ సర్వే చేసి, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రి రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు...... భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్య గా ప్రసిద్ధి చెందిన భద్రాచలం రామాలయం దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని తెలిపారు.జాతికి వెలుగులు అందించే సింగరేణి గనులు.. హెవీ వాటర్ ప్లాంట్..ఐటీసీ బీ. పీ.ఎల్ సంస్థలతో పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అరుదైన ఖనిజ నిక్షేపాలతో అటవీ ప్రాంతంతో ఎకో టూరిజం కు కేరాఫ్ గా నిలిచింది.దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కొత్తగూడెం లో ఏర్పాటు చేశాం.గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం వల్ల పారిశ్రామికంగా విద్యా పరంగా టూరిజం పరంగా జిల్లా ఎంతో పురోగతి చెందే అవకాశం ఉందని, దేశ విదేశాల నుంచి భద్రాద్రి రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం లో చొరవ తీసుకోవాలని రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల సవివరంగా తెలిపారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో చేపట్టాల్సిన పనులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు. తెలుగు బిడ్డైన రాంమోహన్ నాయుడు చొరవతో కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ కల సాకారం కానుందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు.

## లింగంపల్లి, అమీన్‌పూర్ అభివృద్ధి ప్రతిపాదనలపై

### -పరిశీలించిన జిహెచ్ఎంసి కమిషనర్..ఆర్.వి.కర్ణన్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) కమిషనర్ ఆర్.వి.కర్ణన్ మంగళవారం లింగంపల్లి బిహెచ్ఈఎల్ ఫ్లైఓవర్ నుండి అమీన్‌పూర్ వరకు, శ్రీదేవి థియేటర్ రూట్‌లో అభివృద్ధి పనులు, అలాగే నాలాల విస్తీర్ణం ప్రపోజల్స్‌ను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ బోరే?డ్ హేమంత్ సహదేవ్ రావు, చీఫ్ ఇంజనీర్ సాహదేవ్ రత్నాకర్, సూపరింటెండెంట్ ఇంజనీర్ శంకర్, సిటీ ప్లానర్ శ్యామ్, డిప్యూటీ కమిషనర్ శశి రెఖా, అసిస్టెంట్ సిటీ ప్లానర్ నాగిరెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో భాగమై ప్రజాపతి నిధుల వినియోగం, భవిష్యత్ రహదారి విస్తరణ, కాలువల అభివృద్ధి పనులు వంటి అంశాలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో లింగంపల్లి, అమీన్‌పూర్ మార్గంలో రోడ్డు రద్దీ తగ్గించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తామని, నీటి ప్రవాహానికి ఆటంకం కలగకుండా నాలాల విస్తరణపై ప్రత్యేక దృష్టి పెడతామని, స్థానిక ప్రజల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకుని తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఎద్దు డీకొట్టి వ్యక్తి మృతి
## బస్తీలో ప్రమాదకరంగా విద్యుత్ తీగలు...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 3,17వ వార్డులోని రవీందర్ నగర్ లో ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం సంచలనం రేకెత్తించింది.స్థానిక బస్తీ వాసులు తెలిపిన వివరాల ప్రకారం జంగపల్లి రాజారాం అనే వ్యక్తి వ్యక్తి రోడ్డు పక్కగా నిలబడి ఉన్న సమయంలో అక్కడే ఉన్న ఎద్దు ఆవు అతని కొమ్ములతో బలంగా ఢీ కొట్టి ట్రాన్స్ ఫార్మర్ పై విసిరివేసింది.వార్డులో విద్యుత్ తీగలు,ట్రాన్స్ ఫార్మర్ చాలా కిందికి ఉండటం వల్ల షాక్ తగిలి ఆ వ్యక్తి తీవ్ర గాయాలపాలై కింద పడిపోయాడు.ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని108అంబులెన్స్ ద్వారా వెంటనే స్థానిక వంద పడకల ఆసుపత్రికి తరలించారు.వైద్య అధికారులు వైద్యం అందిస్తున్న సమయంలోనే అతను మృతి చెందాడని స్థానికులు పేర్కొన్నారు.గతంలోనే బస్తీ వాసులంతా రూరల్ ఏఈ కి ట్రాన్స్ ఫార్మర్,విద్యుత్ తీగల వలన ప్రమాదం ఉందని దరఖాస్తు ఇచ్చినప్పటికీ ఆయన నిర్లక్ష్యంగా వ్యవహరించాడని ఆరోపించారు.ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు బస్తీలో రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ తీగలను సవరించి,ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ను కూడా అక్కడి నుండి తొలగించి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

## షాద్ నగర్ పట్టణం లోని 8 వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) షాద్ నగర్ మున్సిపాలిటీ లో 8వ వార్డు అయ్యప్ప కాలని,ఆర్టీసీ కాలనీ లో తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డె వ ల ప్ మె ం ట్ కార్పొరేషన్ నిధుల ద్వారా మంజూరైన 80.0 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను పరిష్కరించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.షాద్ నగర్ మున్సిపల్ అభివృద్ధికి తమ వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని,భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులను చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం,షాద్ నగర్ గ్రంధాలయం కమిటీ చైర్మన్ మదన్ మోహన్ రెడ్డి,నేతలు అగ్గనూర్



బస్వం,చెంది తిరుపతి రెడ్డి,మహ్మద్ ఇబ్రహీం,వర్ష గౌడ్,జయ ప్రకాష్, అందే మోహన్,అందే శ్రీకాంత్ , కొప్పునూరి ప్రవీణ్, మురళీమోహన్,మాధవలు యాదవ్,అర్జున్ లక్ష్మణ్,దిలీప్, చంద్రశేఖర్,రవితేజ ,శ్రీశైలం గౌడ్,మసూద్ ఖాన్ శ్రీనివాస్,కాలనీ వాసులు సాయి కృష్ణ,దాసా కృష్ణయ్య,అనిల్ కుమార్, అరుణ్,శేఖర్,రాజు,కోట లింగం, రఘు,సాయిరామ్,సాయి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలను ప్రభుత్వానికి తెలిపే వారదులే జర్నలిస్టులు

### -బిఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు రాజ్ కుమార్..

### -ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి ఘన సన్మానం..



పెద్దపల్లి, సెప్టెంబర్16( లోకల్ గైడ్): ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులుగా ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టులు చూపుతున్న చొరవ వెలకట్టలేనిదని భారత రాష్ట్ర సమితి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం పట్టణ నాయకులతో కలిసి ప్రెస్ క్లబ్ లో సన్మానించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ, ప్రత్యేకరాష్ట్ర ఉద్యమంలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయంపై అక్షరూపంలో యుద్ధంచేసి ఉద్యమానికి చేయూతనందించారని గుర్తు చేశారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను వార్తల రూపంలో తెలియజేయడానికి, అనుక్షణం వార్త సేకరణ కోసం పరితపించే నిత్యాన్వేషులు పాత్రికేయులని తెలిపారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్ (సాక్షి), ప్రధాన కార్యదర్శి కొల్లూరి గోపాల్ (టివి5), ఉపాధ్యక్షులు బెజ్జంకి నరేష్ (ప్రజాదర్బార్), కోశాధికారి ఆరెళ్ళి మల్లేష్ (వార్తా), సహాయ కార్యదర్శులు ఆర్కూట మల్లేష్ యాదవ్ (నమస్తే తెలంగాణ), కత్తెర్ల తిరుపతి యాదవ్ (టిన్యూస్) కార్యవర్గ సభ్యులు తిర్రి శంకర్ గౌడ్ (99న్యూస్), నగునూరి శ్రీనివాస్ (మన తెలంగాణ), కొయ్యడ తిరుపతి (నమస్తే తెలంగాణ), మాచర్ల వంశీ క్రిష్ణ (ఐన్యూస్), మర్రి సతీష్ రెడ్డి (సాక్షి), తూర్పాటి శ్రీనివాస్ (నమస్తే తెలంగాణ) ప్రెస్ క్లబ్ ఎన్నికల అధికారి ఎర్రోజు వేణుగోపాల్ ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ నాయకులు పెంచాల శ్రీధర్, ఖదీర్ ఖాన్, పెద్ది వెంకటేష్, రామగిరి చంద్రమౌళి, పహిముద్దీన్, వెన్నం రవీందర్, ముత్యం లక్ష్మణ్ గౌడ్, కుక్క మనోజ్ కుమార్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు

## నిస్వార్థంగా పనిచేస్తూ ప్రజలకు విశిష్ట సేవలు అందించాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**నిబంధనల ప్రకారం ప్రజలకు సకాలంలో సేవలు అందాలి**

**గ్రామ పరిపాలనా అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి, సెప్టెంబర్-16: (లోకల్ గైడ్)నిస్వార్ధంగా పనిచేస్తూ ప్రజలకు విశిష్ట సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నూతనంగా నియమించిన గ్రామ పరిపాలన అధికారులకు మంగళవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థను గ్రామ స్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రభుత్వం గ్రామాల్లో గ్రామ పరిపాలనా అధికారులను నియమించిందని తెలిపారు. మనం గ్రామాలలో చేసే ప్రతి పని ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తారని, ప్రతి పని ఆన్ లైన్ లో నమోదవుతున్నందున ఎటువంటి అవకతవకలకు, నిర్లక్ష్యానికి పాల్పడ్డానికి ఆస్కారం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామ పాలన అధికారులు కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుకోవాలని, ప్రతి రిపోర్ట్ ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. భూ సమస్యల పరిష్కార సందర్భంగా క్షేత్రస్థాయి నివేదికలు తప్పనిసరిగా నేరుగా వెళ్లి పరిశీలించిన తర్వాత మాత్రమే రాయాలని ఫోన్ ద్వారా సమాచారం సేకరించి రిపోర్టు అందించడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. గ్రామ పాలన అధికారులు భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన నూతన రెవెన్యూ చట్టం భూ భారతి ను పటిష్టంగా అమలు చేసేందుకు బాధ్యతతో పని చేయాలని, ప్రజల భూ సమస్యల పరిష్కారం పట్ల, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని, ఉత్తమ సేవలతో రెవెన్యూ శాఖకు, జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ తెలిపారు.రెవెన్యూ శాఖ ప్రభుత్వంలో చాలా కీలకమని ప్రభుత్వ భూముల సంరక్షణ, ప్రైవేటు పట్టా భూముల నిర్వహణ, ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్ల జారి వంటి అనేక కీలక బాధ్యతలు మన వద్ద ఉంటాయని, నిబంధనల ప్రకారం ప్రజలకు మెరుగైన సేవలు సకాలంలో అందించాలని, ఎక్కడ అవకతవకలకు పాల్పడడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సిటిజన్ చార్ట్ ప్రకారం ప్రజలకు సకాలంలో సేవలు అందేలా చూడాలని, క్షేత్రస్థాయిలో గ్రామ పాలన అధికారులను నిరంతరం పర్యవేక్షిస్తామని అన్నారు. నేడు నియామక పత్రాలు పొందుతున్న అభ్యర్థులు వెంటనే విధులలో చేరాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు గంగయ్య, సురేష్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, నూతన గ్రామ పరిపాలన అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రావణ దహనాన్ని అడ్డుకుంటాం



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బెల్లంపల్లి పట్టణంలోని తిలక్ స్టేడియంలో విజయదశమి సందర్భంగా నిర్వహించే రావణాసురుని దహనం అడ్డుకుంటామని ఉమ్మడి దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు అన్నారు.మంగళవారం స్థానిక కాంటా ఏరియాలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు.రావణాసురుని దహనం పేరుతో రాజకీయాలు చేస్తున్న బిజెపి ఆర్ఎస్ఎస్,హిందు ఉత్సవ కమిటీ,వాటి అనుబంధ సంస్థలు చాలామంది స్థానిక వ్యాపారులు,రాజకీయ నాయకుల వద్ద డబ్బులు వసూలు చేసి రావణాసురున్నీ కాల్చడం ఒక ఆటలాగా నీచమైన సంస్కృతికి తెరలేపుతు,దళితుల మనోభావాలను దెబ్బ తీసేలా వ్యవహరిస్తున్నారని,రావణాసురున్ని,కాల్చి ఆనందం పొందడం తాము వ్యతిరేకిస్తున్నామని,ఒకవేళ రావణాసురుని దహనం ఆపకపోతే ప్రతి దళిత కుటుంబం నుండి ఇంటికి ఒకరు బెల్లంపల్లి తిలక్ స్టేడియం దగ్గరకు వచ్చి అడ్డుకుంటామని హెచ్చరించారు.సంబందిత అధికారులు రావణాసురుని దహనం కార్యక్రమానికి ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దని కోరారు.ఈ సమావేశంలో దళిత సంఘాల అధ్యక్షులు చిలుక రాజనర్సు,కుంభాల రాజేష్,ప్రధాన కార్యదర్శి రత్నం ఐలయ్య,కోశాధికారి జి శ్రీహరి,ఉపాధ్యక్షులు కుష్ణపెల్లి రాజలింగు,గంగారపు రమేష్,పొట్ట శేఖర్,గోగర్ల శేఖర్,గౌరవ సభ్యులు బత్తుల రాజలింగు,సబ్బని రాజనర్సు,కాసర్ల యాదగిరి,అంగూరి సుభాష్,జంజర్ల రవిరాజ్,కారెంగుల మల్లేష్,కాంపెల్లి సతీష్,గద్దల కుమార్,దాసరి సతీష్,ఎలుక ఆకాష్,బట్టల రమేష్,ఉండ్రాల్ల రవి,అంగూరి విజయ్,నంది కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మాత, శిశు ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



నిర్మల్ : లోకల్ గైడ్ : నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ మాత, శిశు ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా మహిళా శక్తి క్యాంటీన్‌ను పరిశీలించిన కలెక్టర్, భోజనం నాణ్యత, పరిశుభ్రతపై వివరాలు సేకరించారు. అనంతరం లాబొరేటరీ, స్కానింగ్ కేంద్రం, ఇన్‌వార్డు, అవుట్‌వార్డు, ఆపరేషన్ థియేటర్, ఓపి వార్డు, బాలింతల వార్డులను సందర్శించి రోగుల పరిస్థితి, అందిస్తున్న వైద్యసేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్యులకు పలు సూచనలు చేస్తూ గర్భిణీలకు, బాలింతలకు ప్రత్యేక వైద్య సేవలు సమయానికి అందించాలన్నారు. ప్రసవాల సమయంలో ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోగులతో మృదువుగా, శ్రద్ధగా వ్యవహరించి, అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆసుపత్రి ప్రాంగణం శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతిరోజూ పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వైద్యులు, సిబ్బంది తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి రోగుల విశ్వాసాన్ని నిలబెట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, ఆసుపత్రి పర్యవేక్షకులు సరోజ, వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మాత, శిశు ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



నిర్మల్ : లోకల్ గైడ్ : నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ మాత, శిశు ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా మహిళా శక్తి క్యాంటీన్‌ను పరిశీలించిన కలెక్టర్, భోజనం నాణ్యత, పరిశుభ్రతపై వివరాలు సేకరించారు. అనంతరం లాబొరేటరీ, స్కానింగ్ కేంద్రం, ఇన్‌వార్డు, అవుట్‌వార్డు, ఆపరేషన్ థియేటర్, ఓపి వార్డు, బాలింతల వార్డులను సందర్శించి రోగుల పరిస్థితి, అందిస్తున్న వైద్యసేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్యులకు పలు సూచనలు చేస్తూ గర్భిణీలకు, బాలింతలకు ప్రత్యేక వైద్య సేవలు సమయానికి అందించాలన్నారు. ప్రసవాల సమయంలో ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోగులతో మృదువుగా, శ్రద్ధగా వ్యవహరించి, అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆసుపత్రి ప్రాంగణం శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతిరోజూ పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వైద్యులు, సిబ్బంది తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి రోగుల విశ్వాసాన్ని నిలబెట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, ఆసుపత్రి పర్యవేక్షకులు సరోజ, వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో పేదలకు ఆర్థిక చేయుత - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### రాజేంద్రనగర్ లో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



రాజేంద్రనగర్, ( లోకల్ గైడ్): కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదల పెళ్లిలకు ఆర్థిక చేతినందిస్తున్నాయని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ మండల కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించిన రూ. 2 కోట్ల 75 లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పొందుకాలం అందుతాయని ఆయన తెలిపారు. అందులో భాగంగానే కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల ద్వారా పేదల పెళ్లికి ఈ ఆర్థిక సహాయం ఎంతో దోహద పడుతుందన్నారు. అడవిలో అన్న వారు ఎంతమంది దరఖాస్తు చేసుకున్నా సంక్షేమ పథకాలు మందు తాయన్నారు. ఆదివాసి, మైనారిటీ, బలహీన వర్గాల ఆడబిడ్డలకు అండగా ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాల కింద, ఒక్కొక్కరికి రూ. 1,16,000 విలువైన చెక్కులను 275 మందికి పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, మండల ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి

### -శుభాకాంక్షలు తెలిపిన పిఏసి చైర్మన్..ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీని వివేకానందనగర్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా గాంధీ వారిని శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధి కోసం కాలనీ వాసులందరూ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. కాలనీకి అవసరమైన అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తాను కృషి చేస్తానని, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. అలాగే కొత్తగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు కాలనీ వాసులందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ కాలనీని ఒక ఆదర్శవంత మైన కాలనీగా తీర్చిదిద్దే దిశగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ అధ్యక్షులు విఘ్నేశ్వర రెడ్డి, ఉపాధ్యక్షులు పెద్దిరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సహాయక కార్యదర్శి కిషన్, కోశాధికారి సాంబశివ రెడ్డి, లీగల్ కార్యదర్శి వేణుగోపాల్, క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శి నర్సింలు, ప్యానల్ సభ్యులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన రోడ్డు



యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం సెప్టెంబర్ 16 (లోకల్ గైడ్)తుర్కపల్లి మండల కేంద్రంలో జాతీయ రహదారి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ నుండి భువనగిరి వెళ్ళే రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు కింది భాగంలో ఉన్నటువంటి మట్టి కోతకు గురి అయి ప్రమాదకరంగా ఏర్పడింది .నిత్యం భారీ వాహనాలతో రద్దీగా ఉండే రహదారి ఏ క్షణంలో అయినా ప్రమాదానికి గురి అయ్యేలా మారింది .అధికారులు గమనించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, వాహనదారులు కోరుతున్నారు.

## ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న వర్కర్లకు న్యాయం చేయాలి

### సిఐటియూ జిల్ల అధ్యక్షుడు ఆంజనేయులు




లోకల్ గైడ్ న్యూస్ సెప్టెంబర్ 17(కల్వకుర్తి)గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఆశ్రమ హాస్టల్లో పనిచేస్తున్న రోజు వారి కాంటిన్జెంట్ వర్కర్ల సమస్యలు ప్రభుత్వం పట్టించుకోని వెంటనే పరిష్కరించి నిరవదిక సమ్మె విరమింప జేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు అన్నారు. కల్వకుర్తి లోని గిరిజన ఆశ్రమ పాఠశాల వద్ద ఐదు రోజులుగా నిరవధిక దీక్ష చేపట్టిన కార్మికుల దీక్ష శిబిరం వద్ద పాల్గొని మద్దతు తెలుపుతూ మాట్లాడడం జరిగింది.గత 20 సంవత్సరాలుగా గిరిజన ఆశ్రమ పాఠశాలలో ప్రతి రోజు కార్మికులుగా పనిచేస్తూ ఎప్పటికైనా పర్మనెంట్ అయితదని ఆశతో మమ్ములను ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తుందని పనిచేస్తున్న కార్మికుల శ్రమను ప్రభుత్వాలు గుర్తించడం లేదని జీవో నెంబర్ 64 ప్రకారం గతంలో ఉన్న జీతాలను తగ్గించి ఇవ్వటం చూస్తే ఆశ్చర్యం కలుగుతుందని అన్నారు. రోజు రోజుకు నిత్యవసరాల వస్తువులు ధరలు ఇంటి అద్దెలు పిల్లల ఫీజులు హాస్పిటల్ ఖర్చులు మందుల ఖర్చులు పెరుగుతుంటే జీతాలు పెంచకపోగా తగ్గించి ఇవ్వటం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వెంటనే జీవో నెంబర్ 64 రద్దుచేసి పాత పద్ధతిలో కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు ఇవ్వాలని అదేవిధంగా వారికి కనీసం నెలకు 26,000 వేతనం ఇస్తూ పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించి పండగ సెలవులు వారాంతపు సెలవులు అమలు చేయాలని అన్నారు.ఇన్సూరెన్స్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని 2014 వరకుఐదు సంవత్సరాలు సీనియారిటీ ఉన్నవారిని పర్మినెంట్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు ఏపీ. మల్లయ్య పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు సంతోష్, కార్మికులు రవి, నరసమ్మ, అలివేల, యాదమ్మ, నీల, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సరి పడ యూరియా అందజేయాలి ధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



లోకల్ గైడ్ న్యూస్ సెప్టెంబర్ 17 (కల్వకుర్తి) తలకొండపల్లి మండలం గట్టుఇప్పలపల్లి గ్రామంలో రైతులకు సరిపడ యూరియా అందజేయాలి అని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ముందు రైతులు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పాల్గొని రైతులకు మద్దతు పలకడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు సరిపడ యూరియా అందజేయాలి అని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం అని అన్నారు. వర్షాకాలం ముగుస్తున్నా రైతులకు యూరియా కష్టాలు తీరడం లేదని, అప్పులు చేసి దుక్కులు దున్నుకొని, విత్తనాలు వేసిన రైతుల కష్టం బూడిదలో పోసినట్లు అవుతుందని, రైతుల గోస ప్రభుత్వానికి పట్టడంలేదని అన్నారు.డిల్లీకి వెళ్లి కేంద్ర వ్యవసాయ మంత్రిని కలిసి 29రాష్ట్రాలలో ఎరువులు అవసరం లేని రాష్ట్రం కోటాను ఇక్కడికి తెప్పించుకొనే సోయి రాష్ట్ర ప్రభుత్వానికి లేదని, మంత్రుల తీరు ఎవరికివారే యమునా తీరేలా ఉందని, అందినకాడికి దోచుకోవడం దాచుకోవడం తప్ప మరేది లేదని అన్నారు. ఇప్పటి కైనా ప్రభుత్వం స్పందించి రైతులకు యూరియా అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ,రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## : సాయుధ పోరాట చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)చరిత్ర పుటల్లో నిలిచిపోయే సిపిఐ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని సిపిఐ తాండూరు మండల కార్యదర్శి కొండు బానేష్ ప్రభుత్వాన్ని కోరారు.మంచిర్యాల జిల్లా తాండూరు మండలం మాదారం టౌన్ షిప్ లో 77వ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా బయ్య మొగిలి ఎఐటియుసి గోలేటి బ్రాంచి ఉపాధ్యక్షులు బయ్య మొగిలి పార్టీ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు భూస్వాముల,నైజాం పాలనకు వ్యతిరేకంగా,వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం సాగిన పోరాటంలో రావి నారాయణరెడ్డి,బద్దం ఎల్లారెడ్డి,ఆరుట్ల కమలాదేవి,మొయిద్దిన్ ఎంతోమంది అమరులయ్యారని వారి పోరాటాలు మరువలేనివని అన్నారు.రజాకారుల పాలనను అంతం చేయడానికి 4వేల5వందల మంది అమరులయ్యారని,3వేల గ్రామాల్లో విముక్తి జరిగిందని,10వేల ఎకరాల భూమిని ప్రజలకు పంచి పెట్టి,బాంచన్ దొరా అనే వారితోనే బంధుకూలు పట్టించిన ఘనత కమ్యూనిస్టు పార్టీకే దక్కిందని అన్నారు.అంత చరిత్ర కలిగిన సాయుధ రైతాంగ పోరాట చరిత్రను రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యపుస్తకాల్లో ప్రచురించి భవిష్యత్తు తరాలకు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు మలిశెట్టి సత్యనారాయణ,పట్టి శంకర్,సముద్రాల ఆనంద్,గద్దె శివరావు,గుండేటి రామచందర్, ముత్తినేని శంకర్,ఎడ్లగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల వరం ముఖ్యమంత్రి సహాయ నిధి రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



లోకల్ గైడ్ న్యూస్ సెప్టెంబర్ 17 (కల్వకుర్తి) వెల్దండ మండలం చెర్కూర్ గ్రామనికి చెందిన పురుగుల స్వాతి ఆర్థిక పరిస్థితుల వలన పురుగుల మందు తాగి అనారోగ్యానికి గురికావడం జరిగింది.మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందడం జరిగింది రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి రెడ్డి సహకారంతో ముఖ్య మంత్రి సహాయ నిధి కి దరఖాస్తు చేసుకోగా ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం మజూరైన 19,500 రూపాయల ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కును బాధితుని కి అందజేసిన గోలి శ్రీనివాసరెడ్డి ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు శేఖర్,నాగులు నాయక్,మాజీ ఎంపిటిసి భీమయ్య,జ్యోతి నిరంజన్, మాజీ ఉపసర్పంచ్లు జంగిలి నిరంజన్, నరసింహ, బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి,జోగయ్య, అలిలుదిన్,జంగ్లీ ఆనంద్,ఈదుదులపల్లి శ్రీనివాస్,జోగు రవి,ఎంఎస్ గౌడ్ ,భీమయ్య గౌడ్, రమేష్,రాజు,వెంకట్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి.

### - వీధి దీపాల సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
### - తాండూరు మున్సిపల్ కమీషనర్ యాదగిరి.
### - మున్సిపల్ సిబ్బందితో కలిసి మార్నింగ్ వాక్.



లోకల్ గైడ్/ తాండూర్: పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తాండూర్ మున్సిపల్ కమిషనర్ యాదగిరి పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు.మంగళవారం తాండూరు మున్సిపల్ పరిధి 5, 6వ వార్డులో కమీషనర్ యాదగిరి సిబ్బందితో కలిసి మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు.ఈ క్రమంలోఆయా వార్డుల్లో పర్యటటించి, వార్డులలో పారిశుద్ధ్యం, వీధి దీపాలు, పార్కుల నిర్వహణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆయా వార్డులో సైడ్ డ్రైన్ లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని కార్మికులను ఆదేశించారు.కాగా పిచ్చి మొక్కలను తొలగించాలని, వీధి దీపాల సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. ముఖ్యంగా, ప్రజలు కూడా సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకుని, పరిసరానలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమల వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలనీ స్పష్టం చేశారు.ఈ మేరకు, పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికే మార్నింగ్ వాక్ చేపట్టడం జరుగుతుందన్నారు.



ప్రజలకు ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే, తమ దృష్టికి తీసుకురావాలని, తక్షణమే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోయరాజు, ఇంచార్జ్ శానిటరీ ఇను స్పెక్టర్లు వెంకటయ్య, ఉమేష్, వార్డు ఆఫీసర్ అనిల్, ఎన్విరాల్ మెంట్ ఇంజనీర్ ప్రవీణ్, వివిధ విభాగాల సిబ్బంది మ హేష్, రాజు, భూపతి, రవి, సాయి తదితరులు ఉన్నారు.

## వనజీవి రామయ్యను ఆదర్శంగా తీసుకోవాలి.

### - ఓజోన్ పొర భూ జీవరాశులకు కవచం.
### - తాండూర్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మమత .
### - కందనెల్లి పాఠశాలలో ఘనంగా వరల్డ్ ఓజోన్ డే.



లోకల్ గైడ్/ తాండూర్: వనజీవి రామయ్య, జానకమ్మ దంపతులను ప్రతి ఒక్క విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని తాండూర్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మమత తెలిపారు. మంగళవారం వికారాబాద్ జిల్లా, పెద్దేముల్ మండల పరిధిలోని, కందనెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొలక బాలల మాసపత్రిక ఆధ్వర్యంలో ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మమత హాజరయ్యారు. అనంతరం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మమత మాట్లాడుతూ....ఓజోన్ పొర భూమి జీవాలకు కవచం. పర్యావరణాన్ని కాపాడటం మనందరి ప్రధాన కర్తవ్యమని, విద్యార్థులందరు అలవాటు చేసుకోవాలి అని సూచించారు. ఈ నేపథ్యంలో,మొలక స్పెషల్ కరస్పాండెంట్ "కేవీఏం వెంకట్" మాట్లాడుతూ...ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు పచ్చని వాతావరణం అందించవచ్చు. పర్యావరణంపై ప్రేమ పెంచుకుంటేనే జీవవైవిధ్యం సురక్షితమవుతుంది" అని వివరించారు.అనంతరం విద్యార్థులచే.... "మేము విద్యార్థులు,పర్యావరణ పరిరక్షణలో ముందుండి,ఓజోన్ పొరను కాపాడేందుకు హానికర వాయువులను తగ్గిస్తాము.ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పచ్చదనాన్ని పెంపొందిస్తాము.భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన భూమిని అందించేందుకుమన బాధ్యతను నిబద్ధతతో నెరవేర్చుతాము. అని ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ కోసం సేవ్ కల్చర్ ,సేవ్ ఎన్విరాన్మెంట్,సేవ్ వరల్డ్ తో తీసిన మర్రిచెట్టు సినిమా నువిద్యార్థులకు చూయించారు.ఈ కార్యక్రమంలో కేవీఏం వెంకట్ , జిహెచ్ఎం శివ కుమార్, ఉపాధ్యాయులు సత్యం, రమాదేవి, లావణ్య, సంతోష్ కుమార్, అనురాధ, పీఈటి రాధ కృష్ణ, శివ ప్రసాద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## డైలివేజ్ వర్కర్స్ సమ్మెకు మాజీ ఎమ్మెల్యే మెచ్చా సంఘీభావం



భద్రాద్రి కొత్తగూడెం అశ్వారావుపేట : లోకల్ గైడ్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలివేజ్ వర్కర్స్ ను పర్మినెంట్ చేయాలని,పాత పద్ధతిలోనే జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న వేతనాలు చెల్లించాలని, కొత్త మెనూ వల్ల పెరిగిన పనిభారానికి అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని కార్మికులు చేస్తున్న సమ్మెకు టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మచ్చ నాగేశ్వరరావు తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు వారి సమస్యలను మాజీ ఎమ్మెల్యే మెచ్చాకు మొరపెట్టుకున్నారు. అనేక మార్లు స్థానిక ఎమ్మెల్యే నుంచి మంత్రుల వరకు వెళ్లి కోరినా స్పందించకపోవడంతో సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మెలు చేస్తున్నామన్నారు. పార్కలగండి, అంకంపాలెం, పెద్దగొల్లగూడెం, చీపురుగూడెం ఆశ్రమ పాఠశాలల వద్ద సమ్మెలు చేస్తున్న వారికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ సమస్యలు ఎవరైనా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని మరియు ప్రభుత్వ అధికారులను కోరడం సహజమని, సమస్యలను పరిష్కరిస్తామని సున్నితంగా వ్యవహరించాల్సిన వారు ఇలా మీరు సమ్మె విరమించకపోతే మీ స్థానంలో వేరే వారిని పెట్టి పనులు చేయిస్తామని అనడం సరైన పద్ధతి కాదని, ఈ దిక్కుమాలిన కాంగ్రెస్ ప్రభుత్వంలో రోడ్డెక్కని వారంటూ లేరని, అటు రైతుల నుంచి మొదలు పెడితే ఇటు విద్యార్థులు అంటూ అన్ని వర్గాల వారు రోడ్డెక్కారని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అయిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులను ఇబ్బంది పెట్టాలనే ఆలోచనలు మానుకొని రాష్ట్రంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని పరిపాలన చెయ్యాలని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, వెంటనే ఆశ్రమ పాఠశాలలు హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలివేజ్ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని బిఆర్ఎస్ పార్టీ తరుపున ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొడ్డా రమేష్,దారా యుగంధర్,రావుల శ్రీను,జలగం వాసు,సోడెం గంగరాజు,రెడ్డిమల్ల నాగయ్య, మొగిలి కృష్ణ,వెంపటి భరత్, మల్లేష్,కాక శంకర్ ప్రసాద్,నరేంద్ర,రంగ,వెంకటేశ్వరరావు,బీమా రాజు,సూరి చలపతిరావు, మాజీ ఎంపీటీసీ కోర్స శ్రీను, మాజీ సర్పంచ్ కోర్స వెంకటేశ్వర రావు,పూనేం గోపాలరావు, మొడియం సమ్మె,వాడపల్లి ఆనంద్ రావు తదితరులు ఉన్నారు.



## సెప్టెంబర్ 19 న చలో ఇందిరాపార్క్ పార్టీలకు అతీతంగా ఐక్య లంబాడీల ఆత్మగౌరవ సభ

### జరుపుల రాజు నాయక్



లోకల్ గైడ్ కేశంపేట:లంబాడీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సహించం ఖబడ్దార్ తెల్లం వెంకట్రావ్ రావు. సోయ బాబు రావుఅన్నదములుగా ఉంటున్న మా లంబాడీలను ఆదివాసీలను చిచ్చు పెడుతున్న తెల్లం వెంకట్రావ్ సోయ%శీ%బాబు రావు కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలి.లేని యెడల రాష్ట్ర ప్రభుత్వనికి జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్. ఎంపీటీసీ. జడ్పీటీసీ. ఎన్నికలలో తగిన గుణపాఠం చెబుతాంలంబాడీలు రాజ్యాంగబద్ధంగా ఎస్టీలుగా గుర్తించబడ్డారు.లంబాడీల ఆత్మగౌరవ సభ కు వేలాదిగా తరలి రావాలని లంబాడి హక్కుల పోరాట సమితి కేశంపేట మండల అధ్యక్షులు జరుపుల రాజు నాయక్ఎస్టీ నుండి లంబాడీలను తొలిగించడం ఎవడి తరం కాదుబ్రిటీష్,నిజాం కాలంలోనే లంబాడీలు ఎస్టీలుగా గుర్తించబడ్డారని చరిత్ర స్పష్టం చేస్తుంది.భారత రాజ్యాంగం అమలులో వచ్చిన రోజు నుండే ఆర్టికల్ 342 ప్రకారం సుగాలి/లంబాడీలు ఎస్టీలుగా గుర్తించబడ్డారు. సెప్టెంబర్ 19 ఇందిరాపార్క్, హైదరాబాద్ లో లంబాడీల ఆత్మగౌరవ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే లంబాడీల ఆత్మగౌరవక గౌరవ సభ ను జయప్రదం చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ పిలుపునిస్తున్నది. సుగాలి,లంబాడీ,బంజారాలు ఒక్కటేనని గుర్తించి తెలంగాణలో 20 సంవత్సరాల నష్టపోయిన లంబాడీలను 1976 ఏరియా రిమూవల్ రెస్ట్రిక్షన్ యాక్ట్ ద్వారా ఎస్టీ లుగా రాజ్యాంగబద్ధంగా పార్లమెంట్లో 14 మెజార్టీతో బిల్లు పాసై రాష్ట్రపతి అమోదం ద్వారా గుర్తించబడ్డారని. దీనిపైన తప్పుడు ప్రచారం చేస్తూ రాజ్యాంగబద్ధంగా ప్రజాప్రతినిధులుగా ఎన్నికై అన్నదమ్ముల కలిసి మెలిసి ఉన్న గిరిజన తెగల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ ప్రయోజనంకోసం తెల్లం వెంకట్రావు ఎమ్మెల్యే భద్రాచలం,, సోయం బాపురావు మాజీ ఎంపీ అదిలాబాద్ లు ఇలాంటి తప్పుడు ప్రచారాలు మనుకోవాలి రాజకీయ లబ్ధి కోసం ఐక్యంగా ఉన్న గిరిజన తెగల మధ్య అనిచ్చితిని, వైరాలను సృష్టిస్తున్నారు ఇలాటి తప్పుడు ప్రచారాలు మానుకోకుంటే ప్రతిఘటన తప్పదు, స్వలాభం కోసమే తెల్లం వెంకట్రావు ఎమ్మెల్యే భద్రాచలం, స్వయం బాబురావు మాజీ ఎంపీ ఆదిలాబాద్ గార్లు లంబాడీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని వీరి వల్ల గతంలో ఏజెన్సీలో స్థానికన గిరజన నిరుద్యోగులకు 100% ఉద్యోగాలు కల్పించే %+ూ చీశీ%.3 నీ కొట్టు వేయడం జరిగిందని, గిరిజన చట్టాలు పాలకులు, అధికారుల నిర్లక్ష్యం అగ్రవర్ణాలు దోపిడి వల్ల 1/70, పెస, 5వ షెడ్యూల్, అమలకు నోచుకోవడం లేదని ఏజెన్సీ ఖనిజ సంపదను దోచుకునే ప్రయత్నంలో ఐక్యంగా ఉన్న గిరిజనుల మధ్య ఘర్షణ వాతావరణం సృష్టిస్తూవెనుక ఉండి నడిపించే అదృశ్య శక్తులు ఎవరో లంబాడీ సమాజానికి తెలుసని తెల్లం వెంకటరావు సోయంబాబురావు ల వైఖరి పట్ల లంబాడా సమాజం అప్రమంతంగా ఉండాలని రాష్ట్రంలో లంబాడీల పై జరుగుతున్న అసత్వ ప్రచారాన్ని మానుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయం పై తమవైఖరి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు సెప్టెంబర్ 19 ఇందిరాపార్క్ హైదరాబాద్ లో నిర్వహించే లంబాడీల ఆత్మ గౌరవ సభ కు వేలాది మంది లంబాడీ బిడ్డలు పార్టీలకు అతీతంగా విద్యార్థులు , యువకులు, మేధావులు, ఉద్యోగాలు పాల్గొనాలని కోరారు.

# నేడు నల్లగొండ కు బృందకరత్ రాక.

నల్లగొండ సుభాష్ సెంటర్లో వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభ.సిపిఐఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్).వీర. తెలంగాణ రైతాంగ సాయిధ పోరాటం వారోత్సవాల ముగింపు సందర్భంగా 17న నల్లగొండ పట్టణంలోని సుభాష్ విగ్రహం సెంటర్లో. జరగనున్న సభకు కు సిపిఐఎం పోలిట్ బ్యూరో.మాజీ సభ్యురాలు బృందా కరత్ హాజరుకానున్నట్లు సిపిఐ ఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ,తెలిపారు మంగళవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవన్లో జరిగిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 40 కేంద్రాల లో అమరవీరుల స్థూపాల వద్ద నివాళులర్పించడం అమరుల చిత్రపటాలకు పూలమాలలతో శ్రద్ధాంజలి ఘటించి ద్విచక్ర వాహన లతో ర్యాలీ లు నిర్వహించామని చెప్పారు. వీర. తెలంగాణ రైతాంగ సాయిధ పోరాటం ప్రపంచంలోనే అతిపెద్ద గొప్ప పోరాటం అని చరిత్రలో ఇలాంటి పోరాటం జరగలేదని భవిష్యత్తులో జరగదు కూడా అని చెప్పారు. ఈ పోరాటం భూమికోసం భుక్తి కోసం రైతాంగ సాయుధ పోరాటం సాగిందన్నారు. 1947 ఆగస్టు 15న భారతదేశం కు స్వాతంత్రం వస్తే 1948 సెప్టెంబర్ 17న భారతదేశంలో నైజాం నవాబు పాలిస్తున్న హైదరాబాద్ ఆస్థానమును భారత దేశంలో విలీనం చేశారని గుర్తు చేశారు. బిజెపి పార్టీ నాయకులు సిగ్గు లేకుండా భారత దేశ స్వతంత్ర పోరాటంలో కానీ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి గాని ఎలాంటి సంబంధం లేకపోయినప్పటికీ ఈ పోరాటం హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించడం హాస్యస్పదమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం సాయి ధ రైతాంగ పోరాటాన్ని గుర్తించకపోవడం బాధాకరమన్నారు. సాయిధ తెలంగాణ పోరాటం కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో ఐదు సంవత్సరాల పాటు జరిగింది. మూడువేల గ్రామాల్లో పది లక్షల ఎకరాల భూములను పంచిన ఘనత కమ్యూనిస్టులదని చెప్పారు 4500 మంది అమరులయ్యారని వివరించారు. ఈ పోరాటానికి ఎలాంటి సంబంధం లేని బిజెపి విమోచన దినంగా హిందూ ముస్లింల పోరాటంగా చిత్రీకరిస్తుందని అలనాడు నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు రాసిన జర్నలిస్టు షోయబుల్లా ఖాన్ చేతు నరికేశారని బందగి అమరుడయ్యాడని, గుర్తు చేశారు. దొడ్డి కొమరయ్య లాంటి తొలి అమరుడు , అమరవీరుల అర్పించిన రక్తాన్ని స్మరించుకుంటూ వాస్తవాలను ప్రజలకు వివరిస్తున్నామని చెప్పారు. ఈ ముగింపు వారోత్సవాలకు సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, సిపిఐఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, జిల్లా కమిటీ సభ్యులతో పాటు ఇతర నాయకులు పాల్గొంటారని చెప్పారు. ఈ సమావేశంలో సిపిఐ ఎం జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున, , చిన్నపాక లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలి

... కొండరెడ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముర్ల రమేష్ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం అశ్వారావుపేట : లోకల్ గైడ్ : ఎస్టీ జాబితా నుంచి లంబాడలను తొలగించే దాకా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆదివాసీ కొండరెడ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముర్ల రమేష్ రెడ్డి అన్నారు. అశ్వారావుపేట మండలం, రెడ్డిగూడెం పంచాయతీలో ఆదివాసీ కొండరెడ్ల సంఘం నాయకులు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆదివాసీ కొండరెడ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముర్ల రమేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1976 లో అప్పటి ప్రభుత్వం తాత్కాలికంగా విద్య పరంగా అప్పటి రాజకీయ నాయకులు తమ స్వప్రయోజనాల కోసం వెనుకబడిన వారు అనే నెపం తీసుకు వచ్చి కేవలం తాత్కలికంగా డీఎన్టీ(డీనోటిఫైడ్ ట్రైబ్)లుగా అవకాశం ఇస్తే అదే అదనుగా చూసి ఎస్టీలుగా చెలమణి అవుతూ రాష్ట్రంలో ఆదివాసీలకు అందించాల్సిన అభివృద్ధి ఫలాలు రిజర్వేషన్లు అన్ని లంబాడీలే అనుభవిస్తున్నారని ఆరోపించారు. ఆదివాసీ నాయకులపై లంబాడీ నాయకులు విమర్శలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించే దాకా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని చెప్పారు. ఉద్యమ కార్యాచరణ ప్రకారం దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఈ సమావేశం లో ఉపాధ్యక్షులు చిప్పల కొమ్మిరెడ్డి, బొల్లు వెంకటేశ్వరరెడ్డి, అధివాసి నాయకులు దుర్గారెడ్డి, బాబురెడ్డి, లచ్చిరెడ్డి, శ్రీనివాస రెడ్డి, మహేశ్వరరెడ్డి, ఉమ్మల దుర్గారెడ్డి, జపిన్ రెడ్డి, రాజిత్ రెడ్డి, యాట్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పుట్టినరోజు వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు.మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు,పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతు ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనుల గురించి ప్రజలలో ఎంతో విశ్వాసం పెరుగుతుందని,వీలైనంత త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇచ్చిన హామీలు అమలు చేస్తారని తెలిపారు.నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం ఎల్లప్పుడు ఆయన పట్ల ఉండాలని ఆకాంక్షించారు.అయితే ఎమ్మెల్యేను అభాసుపాలు చేయడానికి ఆ పార్టీ ఈ పార్టీలలో తిరిగి కాంగ్రెస్ లోకి వచ్చి భూకబ్జాలకు పాల్పడుతు ఆయన వ్యక్తిగత పరువుకు భంగం కల్పిస్తున్నారని ఆరోపించారు.స్వతహాగా ఎమ్మెల్యే అవినీతి అక్రమాలకు తావివ్వరని ఆయన పేరు చెప్పుకుంటు కొంతమంది భూకబ్జాలకు పాల్పడుతు,ఇందిరమ్మ ఇండ్ల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారని అంతేకాకుండా మున్సిపల్,తాహసిల్దార్,ఆర్డీవో కార్యాలయాలలో పైరవీలు చేస్తు కేవలం పైరవీలకు మాత్రమే వారు ఎమ్మెల్యే పేరు వాడుతు ఎమ్మెల్యేను అభాసుపాలు చేస్తున్నారని అన్నారు.అలాంటి వారి పట్ల బెల్లంపల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే పేరు చెప్పి అవినీతి అక్రమాలకు పాల్పడే వారికి సహకరించవద్దని కోరారు.అలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడే వారికి ఎవరైనా అధికారులు సహకరించినట్లు తమ దృష్టికి వచ్చినట్లయితే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకునేందుకు వెనుకంజ వేసే ప్రసక్తేలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు గెల్లి జయరాం యాదవ్,బండి ప్రభాకర్ యాదవ్,చిలుముల శంకర్,మునిమంద రమేష్,కంకటి శ్రీనివాస్,సత్తిబాబు,జమ్మికుంట విజయ్,ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత



తుర్కపల్లి ,సెప్టెంబర్ 16 (లోకల్ గైడ్)తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన కోట నర్సమ్మ ఇటీవల మరణించడంతో ఆమె కుటుంబానికి మాజీ జెడ్పిటిసి బోరెడ్డి జ్యోతి అయోధ్య రెడ్డి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కోట సురేష్ ,తలారి అశోక్ ,బండారి శ్రీను, ఎడపల్లి మల్లేష్, గడ్డమీది యాదగిరి, జేరిపోతుల బాబు, ఆకుల సతీష్, కోట భాస్కర్ ,కోట ఆంజనేయులు, కోట శంకర్, కోట నరసింహ, పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధిత ఫిర్యాదులలో

ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి.

మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో తిరుమలగిరి సాగర్ పోలీస్ స్టేషన్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫీసును

ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ( లోకల్ గైడ్).మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో తిరుమలగిరి సాగర్, పోలీస్ స్టేషన్,సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫీస్ ను ఆకస్మిత తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని భౌగోళిక పరిసరాలు, స్థితిగతులు వివరాలు గురించి యస్.ఐని అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్,స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి, సిబ్బందికి కేటాయించిన కిట్లను తనిఖీ చేయడం జరిగింది. అనంతరం స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, స్టేషన్ క్రైమ్ రికార్డ్,జనరల్ రికార్డ్స్ లు తనిఖీ చేసి సాధారణంగా ఎక్కువగా నమోదైన కేసుల వివరాలు అడిగి మాట్లాడుతూ కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని అన్నారు.పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధిత ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా వారి పట్ల తక్షణమే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. స్టేషన్ పరిదిలో ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ వారి సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు నేర నియంత్రణకు కృషి చేయాలని, బ్లూ కోల్ట్ , పెట్రో కార్ డ్యూటీ లో ఉన్నప్పుడు 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. గ్రామ పోలీసు అధికారులు ఆయా గ్రామాలకు ప్రతి రోజు సందర్శించి నేర నియంత్రణ చర్యలు తీసుకోవాలని అన్నారు.బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిదిలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠినంగా వ్యవహరించాలని అన్నారు. నేర నియంత్రణ దొంగతనాల నివారకు స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు,ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది పని చేయాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి, పిడియస్ రైస్ అక్రమ రవాణా,జూదం లాంటి వాటిపై ఉక్కుపాదం మోపాలని , పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారిపై నిఘా ఉంచి గంజాయి తాగే వారిని, వారికి సరఫరా చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు,సాగర్ సిఐ శ్రీను నాయక్,తిరుమలగిరి యస్ఐ వీర శేఖర్, మరియు స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స సేవలు



లక్షెట్టిపేట లోకల్ గైడ్:లక్షెట్టిపేట, సెప్టెంబర్ 16 : పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసూతి సేవలతో పాటు ఇకనుండి శస్త్ర చికిత్స సేవలు అందనున్నాయని మంచిర్యాల డి సి హెచ్ ఎస్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం కోటేశ్వర్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి మాట్లాడారు. గత కొన్ని నెలల క్రితం స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పట్టుదలతో ప్రారంభించబడిన ఆసుపత్రిలో మొదటి సరిగా శస్త్ర చికిత్స జరగడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఆపరేషన్ జరిగిన వ్యక్తులు పూర్తి ఆరోగ్యంతో డిశ్చార్జ్ అవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆపరేషన్ చేసిన గైనకాలజిస్ట్ డాక్టర్ స్రవంతి ని అభినందించారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, కలెక్టర్ కుమార్ దీపక్ ల చొరవతో గైనకాలజీ సేవలతో పాటు ఆసుపత్రిలో అన్ని రకాల సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. దండేపల్లి మండలానికి చెందిన లక్ష్మీ అనే గర్భిణి స్త్రీ , శుక్రవారం, శనివారం అనూష అనే గర్భిణి స్త్రీ లకు శస్త్ర చికిత్స చేయడం వారు పుట్టిన పిల్లలతో పూర్తి ఆరోగ్యంతో ఈరోజు డిశ్చార్జ్ అవడం చాలా ఆనందంగా ఉందన్నారు. గర్భిణీ స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ స్రవంతి, పిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ పవిత్ర లతో పాటు అనస్థీషియా డాక్టర్ ఆకుల శ్రీనివాస్ గా మేము ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటామన్నారు. పరిసర ప్రాంత ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలోని అన్ని రకాల వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మంచిర్యాల డి సి హెచ్ ఎస్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం కోటేశ్వర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆకుల శ్రీనివాస్, గైనకాలజిస్ట్ డాక్టర్ స్రవంతి, పిడియాట్రీషియన్ డాక్టర్ పవిత్ర, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి ప్రజా సమస్యలపై "మన బస్తీ బాట" విజయవంతం

-గోపి నగర్, నెహ్రూనగర్ కాలనీలలో 4 రోజుల పర్యటన

-బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు..రవి యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవాలనే ఉద్దేశంతో ప్రారంభించిన "మన బస్తీ బాట" కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. గోపినగర్, నెహ్రూనగర్ కాలనీలలో వరుసగా 4 రోజుల పాటు పర్యటించి ప్రతి వీధిని సందర్శించారు. స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా విని, నోట్ చేసుకున్నారు. ప్రజలు తెలుపిన ప్రధాన సమస్యలునీటి సరఫరా లోపం, ట్యాప్ నీరు సమయానికి రాకపోవడం, వచ్చినా చాలా తక్కువ రావడం వల్ల గృహిణులు, వృద్ధులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. డ్రైనేజ్ సమస్య, దాదాపు ప్రతి వీధిలో మురికినీరు రోడ్డుపై ప్రవహిస్తూ దుర్వాసనతో పాటు వాహన రాకపోకలకు ఆటంకం కలిగిస్తోంది.స్ట్రీట్ లైట్లు పనిచేయక పోవడం, చాలాచోట్ల వీధి దీపాలు వెలగకపోవడం, పోల్స్ ఉన్నప్పటికీ బల్బులు లేకపోవడం, కొన్ని బల్బులు పనిచేయకపోవడం వల్ల రాత్రివేళ మహిళలు, వృద్ధులు భయాందోళనకు గురవుతున్నారు. స్వచ్ఛత లోపం, చెత్త సకాలంలో తీసుకెళ్లకపోవడం, వీధులలో మురికి పేరుకుపోవడం వల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపిస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలు తరచూ అనారోగ్యానికి గురవుతున్నారని తల్లిదండ్రులు వాపోయారు. ఈ సమస్యలను తొందరగా పరిష్కరించాలంటూ స్థానికులతో కలిసి రవి యాదవ్ ప్రజావాణిలో జోనల్ కమిషనర్ హేమంత్ బోరే?డ్ కు వినతిపత్రం అందజేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితులను నేరుగా తెలుసుకోవడంలో ఈ కార్యక్రమం మంచి ఫలితాలు ఇచ్చింది. ప్రజలు సమస్యలను ధైర్యంగా వివరించగా, నిర్వాహకులు వాటిని వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు. ప్రజల మద్దతుతో "మన బస్తీ బాట" విజయవంతమైందని నిర్వాహకులు తెలిపారు.

# కొత్తూరు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం



మిడ్జిల్ సెప్టెంబర్ 16(లోకల్ గైడ్):మిడ్జిల్ మండల పరిధిలో ని కొత్తూరు గ్రామంలో చేయూత రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలోమంగళవారం ఎస్ వి ఎస్ హాస్పిటల్ వైద్య బృందం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.శిబిరంలో 350 మందికి పైగా గ్రామస్థులకి షుగర్, బీపీ, రక్తపరీక్షలు నిర్వహించడమే కాక, అవసరమున్న వారికి ఉచిత మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాదేపల్లి మార్కెట్ ఛైర్మన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డిచేయూత రూరల్ డెవలప్ మెంట్ ట్రస్ట్ చైర్పర్సన్ కారడి మార్త దేవిడ్గా. శశాంక్ డా. అరుణ్ కుమార్, డా. సాయి కిరణ్, డా. అనన్య, డా. వసుధ, డా. జి. సాయి ప్రసన్న, డా. సిరిష, డా. దీపిక, డా. హితాక్షి, డా. దివ్య, డా. సుధశిథ పీఆర్వోలు గౌరిశంకర్, మనోహర్, గ్రామ పెద్దలు పద్మ సత్యనారాయణ గుప్తా, రాములు, కృష్ణయ్య, వెంకటయ్య, అభిలాష్ రెడ్డి, మల్లేష్, మహేష్, బాల్ రెడ్డి, బాల్ రాజ్, విష్ణు, సత్యనారాయణ, నరేష్, రమేష్, వెంకట్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



మిడ్జిల్ సెప్టెంబర్ 16(లోకల్ గైడ్): మిడ్జిల్ మండల పరిధిలోని చిల్వర్ గ్రామానికీ చెందిన జక్కా అనిల్ కుమార్ 30 సంవత్సరాలు రోజువారి పనుల నిమిత్తము రాణి పేట నుండి జడ్చర్ల కి తన మోటార్ సైకిల్ పై వెళు తుండగా మంగళవారం మధ్యాహ్నం కొత్తపల్లి గ్రామం వద్ద తన ముంధు వెల్తున్న బొలెరో వాహనని ఢీకొన్నాడు తలకి తీవ్ర రక్త గాయం కావడంతో వెంటనే జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యలో మృతి చెందినట్లు ఎస్ఐ శివ నాగేశ్వర్ నాయుడు తెలిపారు.మృతుని బావ బెల్లె మల్లేష్ పిర్యాదు మేరకి కేసు నామోదు చేయటం జరిగిందని ఎస్ఐ తెలిపారు

# జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి



తొర్రూర్ (లోకల్ గైడ్) ,తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని అభివృద్ధి పనులపై పలు ముఖ్య అంశాలను కలెక్టర్ తో చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తొర్రూర్ మున్సిపాలిటీలో ఇంకా పెండింగ్లో ఉన్న సిసి రోడ్లు మరియు సిసి డ్రెయిన్ పనులు పండుగల దృష్ట్యా అత్యవసరంగా పూర్తి చేయాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా పెండింగ్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని, వాటి నిర్మాణానికి అవసరమైన ఇసుక సరఫరా సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.,తొర్రూర్ పట్టణంలో అసంపూర్తిగా ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ను పూర్తి చేసి త్వరగా ప్రజల వినియోగానికి అందుబాటులోకి తేవాలని కలెక్టర్ గారిని అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు లబ్ధి చేకూరే పనులు పెండింగ్లో ఉండకూడదు. అభివృద్ధి పనులను నిరంతరాయంగా పూర్తి చేసి, ప్రజలకు సౌకర్యాలు కల్పించటం ప్రభుత్వ బాధ్యత" అని పేర్కొన్నారు.కలెక్టర్ ఎమ్మెల్యే అభ్యర్థనపై సానుకూలంగా స్పందించి, సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# కొడకండ్ల మండల కాంగ్రెస్ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి



పాలకుర్తి (లోకల్ గైడ్)పాలకుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొడకండ్ల మండలానికి చెందిన ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి అధ్యక్షత వహించి, నాయకులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో కొడకండ్ల మండలానికి చెందిన మండల ప్రధాన నాయకులు, ఎంపిటిసి క్లస్టర్ కోఆర్డినేటర్లు, విలేజ్ క్లస్టర్ కోఆర్డినేటర్లు, అలాగే వివిధ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం చేయడం అత్యంత అవసరం. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలు చురుకుగా జరిగేలా చూడాలి. ప్రజల సమస్యలను నేరుగా విని వాటి పరిష్కారానికి కృషి చేయాలి. ప్రజలతో ఎల్లప్పుడూ మమేకమై ఉంటేనే పార్టీపై విశ్వాసం పెరుగుతుంది అని తెలిపారు.అలాగే వారు నాయకులకు సూచిస్తూ ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శక్తివంతంగా నిలవాలి. అందుకు క్లస్టర్ కోఆర్డినేటర్లు, గ్రామ అధ్యక్షులు సమన్వయంతో పని చేయాలి. పార్టీ నిర్ణయాలు, పథకాలు ప్రజలకు చేరేలా కృషి చేయాలి. రాబోయే రోజుల్లో పార్టీ బలపడటమే మనందరి లక్ష్యం అని దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచి, గ్రామాల్లో పార్టీ కార్యకలాపాలను మరింత ఉత్సాహంగా నిర్వహించేందుకు నిర్ణయాలు తీసుకున్నారు. గ్రామ ప్రజల సమస్యలను గుర్తించి, వాటిని ఉన్నతస్థాయి నాయకత్వం దృష్టికి తీసుకెళ్లాలని నిశ్చయించుకున్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మండల కోఆర్డినేటర్స్, మండల కాంగ్రెస్ ప్రధాన నాయకులు, క్లస్టర్ కోఆర్డినేటర్లు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యువనేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మరణించిన కుటుంబమును పరామర్శించిన ఎమ్మెల్యే.



కొడకండ్ల (లోకల్ గైడ్)కొడకండ్ల మండలానికి చెందిన జనగామ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మచ్చ రాంకుమార్ ఇటీవల మరణించగా, వారి కుటుంబాన్ని పరామర్శించిన పాలకుర్తి శాసనసభ్యురాలు యశశ్విని రెడ్డి మంగళవారం రోజు ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా మచ్చ రాంకుమార్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ఆత్మస్థైర్యం కలిగించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ మచ్చ రాంకుమార్ మరణం పార్టీకి తీరని లోటు. ఆయన పార్టీ కోసం, సమాజం కోసం చేసిన సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయి. ఆయన ఆకస్మిక మరణం మనందరికీ బాధాకరం. కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటాం అని తెలిపారు.మచ్చ రాంకుమార్ సేవలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్మరించుకుని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# పి.హెచ్.డి పట్టా పొందిన ఓర్సు శ్రీధర్



మిడ్జిల్ సెప్టెంబర్ 16(లోకల్ గైడ్): మిడ్జిల్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ఓర్సు శ్రీధర్ రసాయన శాస్త్రంలో పీహెచ్డీ పూర్తి చేసి తెలంగాణ గవర్నర్ విష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా మంగళవారం పీహెచ్డీ పట్టా అందుకోవడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు మహాత్మా గాంధీ యూనివర్సిటీ నల్గొండలో . పి.హెచ్.డి పట్టా పొందిన ఓర్సు శ్రీధర్ ను సోదరులు కుటుంబ సభ్యులు మరియు స్నేహితులు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

# వండ్రికల్ లోలెవెల్ కాజేవే పునరుద్ధరణ



కామారెడ్డి ,లోకల్ గైడ్ : యెల్లారెడ్డి నియోజకవర్గంలోని మోతేగుర్జాల్ (ఆర్అండ్బీ) రహదారిలో వండ్రికల్ గ్రామం వద్ద ఉన్న లోలెవెల్ కాజ్వే ఇటీవలి వర్షాల కారణంగా దెబ్బతింది. తాత్కాలికంగా రహదారి మీద గ్రావెల్ వేసి రూ.60 వేల వ్యయంతో పునరుద్ధరించడంతో వాహనాల రాకపోకలు ప్రారంభమయ్యాయి.మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఘటనాస్థలాన్ని పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆర్అండ్బీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోహన్‌కి ఆదేశాలు జారీ చేశారు. శాశ్వత పునరుద్ధరణ కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, అందులో భాగంగా సైడ్‌వాల్ నిర్మాణం, అదనపు పైపులు ఏర్పాటు చేయనున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి .మోహన్ తెలిపారు. దీనికి రూ.6 లక్షల అంచనా వ్యయం ఉండనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# సూర్యాపేటలో జేబీఎం యూనివర్సల్ ఎలక్ట్రిక్ భరోసా



లోకల్ గైడ్ సెప్టెంబర్ 16 సూర్యాపేట జిల్లా ప్రతినిధి :డ్రైవర్ల డిమాండ్లు అక్టోబర్ 30 లోగా నెరవేర్చుతాంఆపరేషన్ మేనేజర్ వెంకట సురేష్సూర్యాపేట: సూర్యాపేట జిల్లా కేంద్రంలో జేబీఎం యూనివర్సల్ ఎలక్ట్రిక్ బస్సుల యాజమాన్యం డ్రైవర్లకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పూర్తి భరోసా కల్పిస్తున్నట్లు ఆపరేషన్ మేనేజర్ వెంకట సురేష్ తెలిపారు. డ్రైవర్లు కోరిన ఐడి కార్డులు, హెల్త్ కార్డులు, పిఎఫ్, బస్సు పాస్, అపాయింట్‌మెంట్ లెటర్లు, శాలరీ పేమెంట్ డేట్ వంటి సౌకర్యాలను అక్టోబర్ 30లోగా అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు.కొంతమంది జేబీఎం యూనివర్సల్ ఎలక్ట్రిక్ యాజమాన్యంపై కావాలని అవాస్తవా, ఆరోపణలు చేస్తూ యాజమాన్యంపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు.ఇది వాస్తవం కాదు జేబీఎం యూనివర్సల్ ఎలక్ట్రిక్ ఎల్లప్పుడూ డ్రైవర్లకు అండగా ఉంటదని ఇలాంటివి నమ్మకూడదని అన్నారుడ్రైవర్లకు ఎలాంటి సమస్యలు వచ్చినా యాజమాన్యం వెంటనే స్పందించి పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. డ్రైవర్లు మా బలమైన ఆధారం, వారిని ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా చూసుకోవడం మా బాధ్యత అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తోటి డ్రైవర్ సోదరులు పాల్గొని, ఏవైతే ఆరోపణలు ఉన్నాయో ఆ ఆరోపణలు తప్పని మీడియాకు తెలియజేశారుడ్రైవర్స్ రిక్రూమెంట్ అధికారి రామారావు,పార్కింగ్ ఇన్‌చార్జ్ అడ్మిన్ సైమన్, పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులు ఎక్కువ.. టీచర్లకు జీతాలు తక్కువ

**ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు తగ్గించి పేద విద్యార్థులను ఆదుకోవాలి**

**టీచర్లకు వారి శ్రమకు తగిన వేతనాలివ్వాలిజడ్చర్లలో ఘనంగా ప్రైవేటు ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**




జడ్చర్ల/ మిడ్జిల్ సెప్టెంబర్ 16 (లోకల్ గైడ్):ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల నుంచి వసూలు చేసే ఫీజులు ఎక్కువగా ఉంటాయని, ఆ పాఠశాలల్లో పని చేసే టీచర్లకు మాత్రం జీతాలు చాలా తక్కువగా ఉంటాయని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అభిప్రాయపడ్డారు.మంగళవారం జడ్చర్ల కేంద్రంలోని చంద్ర గార్డెన్ లో నిర్వహించిన ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు జె ఆర్ ఎస్ ఎం ఎ అవార్డు ప్రదానోత్సవ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, ఈ ప్రైవేటు టీచర్ల సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని వారి సమస్యలను అసెంబ్లీలో కూడా ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు.



మార్కులు తక్కువ ఉంటే ఎవరు సిఫార్సు చేసినా ట్రిపుల్ ఐటీలో సీట్లు రావని, అందుకే విద్యార్థులు కష్టపడి చదివి మార్కులు తెచ్చుకోవడం ద్వారా ట్రిపుల్ ఐటీని సద్వినియోగం చేసుకోవాలని హితవు చెప్పారు."గురువే గోవిందుడు ఉపాధ్యాయుడే భవిష్యత్తుకు మార్గదర్శి. ఒక వైద్యుడు ఒక్క రోగిని కాపాడతాడు, ఒక ఇంజనీరు ఒక్క ప్రాజెక్టు నిర్మిస్తాడు కానీ ఉపాధ్యాయుడు ఒక తరాన్ని తీర్చిదిద్దుతాడని" కితాబిచ్చారు. టీచర్లు అందిస్తున్న జ్ఞానం వల్లే సమాజం అభివృద్ధి దిశగా సాగుతోందని చెప్పారు. నేటి పిల్లలు భావి భారత పౌరులుగా ఎదగడానికి కారణం గురువులు మాత్రమేనని పేర్కొన్నారు. టీచర్లు ఏడాదిలో 365 రోజులు కూడా పని చేస్తారన్నారు. ఉపాధ్యాయ వృత్తి అంటే కేవలం ఉద్యోగం కాదని, అది ఒక త్యాగం, ఒక సేవ అని నిస్వార్థంగా సమాజం కోసం, విద్యార్థుల కోసం టీచర్లు అందిస్తున్న సేవకు ఈ అవార్డులు ఒక గుర్తింపు అని చెప్పారు. విద్యా ప్రమాణాలు మెరుగుపడటంలో ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయుల పాత్ర కూడా అపారమైనదనీ అభిప్రాయపడ్డారు. జడ్చర్ల నియోజకవర్గంలో విద్యా ప్రమాణాలు మరింత పెంచడానికి తాను, తన వంతుగా కృషి చేస్తానని పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి చేస్తానని, డిజిటల్ ఎడ్యుకేషన్ను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడానికి కృషి చేస్తానన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని ప్రైవేటు పాఠశాలలో యజమాన్యాలు పేద విద్యార్థులకు ఫీజులను తగ్గించి అందరూ చదువుకొనేందుకు అవకాశం ఇవ్వాలని అనిరుధ్ రెడ్డి కోరారు. అధిక ఫీజులతో పేద విద్యార్థులు ఇబ్బందులకు గురికాకుండా చూడాలని సూచించారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల్లో బోధిస్తున్న ఉపాధ్యాయులకు వేతనాలను పెంచి వారిని ఆదుకోవాలని కోరారు. ప్రైవేట్ పాఠశాల అసోసియేషన్ సమస్యలకు సంబంధించి వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో అవకాశం వస్తే మాట్లాడుతానని తెలిపారు. విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధిస్తే జడ్చర్ల సమీపంలో ఉన్న ట్రిబుల్ ఐటీ పాఠశాలలో చదువుకునే అవకాశం కలుగుతుందని చెప్పారు. కటాఫ్ కంటే తక్కువ మార్కులు వచ్చినప్పుడు ఎమ్మెల్యే కాదు కదా సీఎం చెప్పినా ట్రిపుల్ ఐటీలో సీటు రాదని, అందుకే విద్యార్థులు కష్టపడి చదువుకోవడం ద్వారా ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించాలని హితవు పలికారు. రాబోయే దసరా నవరాత్రి ఉత్సవాలను అందరితో కలిసి ఘనంగా నిర్వహించుకోవడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని, దీనికి సంబంధించిన వివరాలను త్వరలోనే వెల్లడిస్తానని చెప్పారు. కాగా ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత, మార్కెట్ చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతంగా పని చేస్తేనే మంచి ఫలితాలు ప్రిన్సిపాల్ ల సమావేశంలో సూచన



కామారెడ్డి ,లోకల్ గైడ్ : నిజామాబాదు జిల్లా కలెక్టర్ టి .వినయకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ల సమీక్షా సమావేశం జరిగింది. ప్రిన్సిపాల్ లు బాధ్యతాయుతంగా పనిచేస్తూ మంచి ఫలితాలను సాధించేందుకు ఇప్పటి నుండే ఆచరణాత్మక ప్రణాళిక బద్ధంగా విద్యా బోధనపై దృష్టి సారించాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపుడి రవికుమార్ అన్నారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, సాంఘిక



సంక్షేమ, గురుకుల, మోడల్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ల సమావేశం జరిగింది. జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ తిరుమల పూడి రవికుమార్ మాట్లాడుతూ ఇంటర్ విద్య కమిషనర్ ఆదేశాల మేరకు మొదటి సంవత్సరం అడ్మిషన్లు, యుడైస్, ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం, గత సంవత్సరం ఫలితాల పై సమీక్ష నిర్వహించారు. అలాగే 2025-26 విద్యా సంవత్సరం కు గాను మంచి ఫలితాలు సాధించడానికి ప్రణాళిక బద్ధంగా పనిచేయడానికి కార్యోన్ముఖులు కావాలని అన్నారు. సమాజంలోని పేద, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ విద్యా వ్యవస్థను నమ్మి ప్రభుత్వ కళాశాలల్లో చేర్పించారని, వారి ఆశలను వమ్ము చేయకుండా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు విద్యాబోధన జరగాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి అన్నారు.ప్రతి కళాశాలలో వారము వారీగా స్లిప్ టెస్ట్ లు నిర్వహించి విద్యార్థుల ప్రతిభను గుర్తించి అందుకు అనుగుణంగా విద్య బోధన జరగాలని అన్నారు. ఆ తర్వాత నెలవారి పరీక్షలు, త్రైమాసిక పరీక్షలు, అర్ధ వార్షిక పరీక్షలు, ఫ్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించి విద్యార్థుల యొక్క ప్రతిభ ను వెలికి తీయాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు ఇంకా విద్యార్థుల ఫేసియల్ రికగ్నిషన్ సిస్టం పూర్తికాని కళాశాలలో ప్రతి ప్రిన్సిపల్ ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని అన్నారు అలాగే విద్యార్థుల యుడైస్, అపార్, పెన్ నంబర్లను పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఏవేని సమస్యలు తలెత్తినట్లయితే వెంటనే జిల్లా ఇంటర్ విద్యా అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేయడానికి తమ సిద్ధంగా ఉంటామని జిల్లా ఇంటర్ విద్యాద్యాధికారి స్పష్టం చేశారు.

# పకడ్బందీగా స్పెషల్ ఇంటెన్సివ్ సర్వే

## కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



నిజామాబాద్, లోకల్ గైడ్ : ఎస్ఐఆర్-2026 లో భాగంగా చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. మంగళవారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా. సబ్ కలెక్టర్లు, ఆర్డీఓ, తహసీల్దార్ లతో ఎస్ఐఆర్ అమలు ఏర్పాట్ల సమీక్ష జరిపారు. ఎన్నికల సంఘం ఆదేశాలు అందిన మీదట ఈ ప్రక్రియను క్షేత్రస్థాయిలో నిర్వహించాల్సి ఉంటుందన్నారు. 2002 ఓటరు జాబితా, 2025 ఓటరు జాబితాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, ఈ.సీ.ఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను చేపట్టాలన్నారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ఓటరు జాబితా పక్కాగా రూపొందేలా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, మెప్మా పీడీ రాజేందర్, డీడబ్ల్యూఓ రసూల్ బీ, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, ఏ.ఈ.ఆర్.ఓ లు, కలెక్టరేట్ లోని సంబంధిత విభాగాల పర్యవేక్షకులు, సుపర్వైజర్లు, బీఎల్ఓలు పాల్గొన్నారు

# ప్రజా పాలన దినోత్సవ వేడుకకు ముస్తాబైన కలెక్టరేట్ తుది ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, సీ.పీ



నిజామాబాద్, లోకల్ గైడ్ : రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా నిర్వహించ తలపెట్టిన ప్రజాపాలన దినోత్సవ వేడుకకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) ముస్తాబైంది. తుది ఏర్పాట్లను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్యలు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కలెక్టరేట్ లో నిర్వహించనున్న ఈ వేడుక కోసం జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, ఉదయం 10 గంటలకు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించనున్నారు. ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు విచ్చేయనున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. కలెక్టర్, సీ.పీ ప్రజాపాలన దినోత్సవ తుది ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. వేదిక, ఆహూతులకు సిటింగ్ ఏర్పాట్లు, తదితర వాటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ మేరకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ తదితరులు ఉన్నారు

# నేడు నల్లగొండ కు బృందకరత్ రాక.

**నల్లగొండ సుభాష్ సెంటర్లో వీర**

**తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభ.**

**సిపిఐఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి.**




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్).వీర. తెలంగాణ రైతాంగ సాయిధ పోరాటం వారోత్సవాల ముగింపు సందర్భంగా 17న నల్లగొండ పట్టణంలోని సుభాష్ విగ్రహం సెంటర్లో. జరగనున్న సభకు కు సిపిఐఎం పొలిట్ బ్యూరో.మాజీ సభ్యురాలు బృందా కరత్ హాజరుకానున్నట్లు సిపిఐ ఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ,తెలిపారు మంగళవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవన్లో జరిగిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 40 కేంద్రాల లో అమరవీరుల స్థూపాల వద్ద నివాళులర్పించడం అమరుల చిత్రపటాలకు పూలమాలలతో శ్రద్ధాంజలి ఘటించి ద్విచక్ర వాహన లతో ర్యాలీ లు నిర్వహించామని చెప్పారు. వీర. తెలంగాణ రైతాంగ సాయిధ పోరాటం ప్రపంచంలోనే అతిపెద్ద గొప్ప పోరాటం అని చరిత్రలో ఇలాంటి పోరాటం జరగలేదని భవిష్యత్తులో జరగదు కూడా అని చెప్పారు. ఈ పోరాటం భూమికోసం భుక్తి కోసం రైతాంగ సాయుధ పోరాటం సాగిందన్నారు. 1947 ఆగస్టు 15న భారతదేశం కు స్వాతంత్రం వస్తే 1948 సెప్టెంబర్ 17న భారతదేశంలో నైజాం నవాబు పాలిస్తున్న హైదరాబాద్ ఆస్థానమును భారత దేశంలో విలీనం చేశారని గుర్తు చేశారు. బిజెపి పార్టీ నాయకులు సిగ్గు లేకుండా భారత దేశ స్వతంత్ర పోరాటంలో కానీ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి గాని ఎలాంటి సంబంధం లేకపోయినప్పటికీ ఈ పోరాటం హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించడం హాస్యస్పదమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం సాయి ధ రైతాంగ పోరాటాన్ని గుర్తించకపోవడం బాధాకరమన్నారు. సాయిధ తెలంగాణ పోరాటం కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో ఐదు సంవత్సరాల పాటు జరిగింది. మూడువేల గ్రామాల్లో పది లక్షల ఎకరాల భూములను పంచిన ఘనత కమ్యూనిస్టులదని చెప్పారు 4500 మంది అమరులయ్యారని వివరించారు. ఈ పోరాటానికి ఎలాంటి సంబంధం లేని బిజెపి విమోచన దినంగా హిందూ ముస్లింల పోరాటంగా చిత్రీకరిస్తుందని అలనాడు నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు రాసిన జర్నలిస్టు షోయబుల్లా ఖాన్ చేతు నరికేశారని బందగి అమరుడయ్యాడని, గుర్తు చేశారు. దొడ్డి కొమరయ్య లాంటి తొలి అమరుడు , అమరవీరుల అర్పించిన రక్తాన్ని స్మరించుకుంటూ వాస్తవాలను ప్రజలకు వివరిస్తున్నామని చెప్పారు. ఈ ముగింపు వారోత్సవాలకు సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, సిపిఐఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, జిల్లా కమిటీ సభ్యులతో పాటు ఇతర నాయకులు పాల్గొంటారని చెప్పారు. ఈ సమావేశంలో సిపిఐ ఎం జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున, , చిన్నపాక లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## గాజాపై భీకర స్థాయిలో ఇజ్రాయెల్ దాడులు..

# తగలబడుతున్న భారీ భవంతులు



**న్యూఢిల్లీ,:** గాజా స్వాధీనం.. బందీలను రక్షించడం లక్ష్యంగా మంగళవారం తెల్లవారుజాము నుంచి ఇజ్రాయెల్ భీకర దాడులు చేస్తోంది. తాజా దాడుల్లో ఇప్పటి వరకు 41 మంది మృతి చెందగా.. పదుల కొద్ది గాయపడ్డారు. ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఇక గాజా కాలిపోతోందని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కాట్జ్ పేర్కొన్నారు. ఎత్తైన భవనాలు అగ్నికి ఆహుతయ్యాయి. గాజా నగరాన్ని స్వాధీనం చేసుకోబోతున్నామని.. ఇందులో భాగంగా భారీ వైమానిక దాడులు జరుగుతున్నాయని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి తెలిపారు. ప్రస్తుతం తాము బందీల విడుదలపైనే దృష్టి పెట్టినట్లు చెప్పారు. ఉగ్రవాదుల మౌళిక సదుపాయాలను కూల్చివేస్తున్నట్లు పేర్కొన్నారు. రాత్రి నుంచి భారీ దాడులు జరుగుతున్నాయని.. పాలస్తీనా భూభాగంలోని అతి పెద్ద నగరంలో ఇంటెన్సివ్ ఆపరేషన్ జరుగుతుందని పేర్కొన్నారు. హమాస్ చెరలో ఉన్న బందీల విడుదల కోసం తమ సైన్యం పని చేస్తోందని చెప్పారు. ఇక వెనక్కి వెళ్లేది లేదని.. మిషన్ పూర్తయ్యే వరకు వెనక్కి తగ్గేదేలేదని కాట్జ్ సోషల్ మీడియాలో రాసుకొచ్చారు. ప్రస్తుతం హమాస్ చెరలో ఇంకా 48 మంది బందీలు ఉన్నట్లుగా అంచనా వేస్తున్నారు. ఇందులో దాదాపు 20 మంది వరకు సజీవంగా ఉండొచ్చని భావిస్తున్నారు. అయితే గత కొంతకాలంగా హమాస్‌తో చర్చలు జరుపుతున్నా ఫలితం లేకుండా పోయింది. ఇక గత వారం ఖతార్‌లో మకాం వేసిన హమాస్ నాయకుల లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు చేసింది. ఈ ఘటనలో ఐదుగురు హమాస్ నాయకులు, ఒక ఖతార్ అధికారి చనిపోయారు. ఇది అంతర్జాతీయంగా తీవ్ర దుమారం రేపింది. ఇజ్రాయెల్ తీరును పలు దేశాలు ఖండించాయి. ఇక ఈ దాడుల వెనుక తన ప్రమేయం లేదని ట్రంప్ ప్రకటించారు. వాస్తవంగా ఖతార్‌పై దాడి చేయడానికి మొస్సాద్, ఐడీఎఫ్‌కు కూడా ఇష్టం లేనట్లు తెలుస్తోంది. నెతన్యాహు ఆదేశాలతోనే ఈ దాడులు జరిగినట్లు వార్తలు వినిపించాయి.

## అమరావతి ఐకానిక్ వంతెన నమూనా ఎంపిక..



**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో ఐకానిక్ వంతెన నమూనా ఫైనల్ అయింది. ఈ వంతెన నిర్మాణం పూర్తైతే హైదరాబాద్ - అమరావతి మధ్య దూరం సుమారు 35 కిలో మీటర్ల తగ్గనుంది. ఇక, అమరావతిని అనుసంధానించే దిశగా ఏపీ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఐకానిక్ కేబుల్ వంతెన నిర్మాణానికి సంబంధించిన డిజైన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఖరారు చేశారు. ఇటీవల నాలుగు నమూనాలను సీఆర్డీఏ వెబ్‌సైట్‌లో ఉంచి ప్రజల అభిప్రాయ తీసుకున్నారు. అందులో రెండో ఆప్షన్‌కు దాదాపుగా 14 వేల ఓట్లు రావడంతో అదే నమూనా ఎంపికైంది. అయితే, ఇప్పటికే ఈ నమూనాకు సంబంధించిన డీపీఆర్ సిద్ధమైంది. అమరావతిలోని ఎన్-19 రోడ్డును ఎన్‌హెచ్-65 (విజయవాడ-హైదరాబాద్ రహదారి)తో అనుసంధానం చేసేలా ప్రాజెక్టు రూపకల్పన చేశారు. రూ.2,500 కోట్ల వ్యయం అయ్యే ఈ ప్రాజెక్టుకు త్వరలోనే టెండర్లను ఏపీ ప్రభుత్వం పిలవనుంది. కాగా, ఎరుపు, తెలుపు రంగుల్లో జంట పైలాన్లతో రూపుదిద్దుకునే ఈ ఐకాన్ వంతెన ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఎన్టీఆర్ జిల్లా మూలపాడు వరకు 5.22 కిలో మీటర్ల పొడవున కేబుల్ బ్రిడ్జ్ ను నిర్మించనున్నారు. ఇక, ప్రస్తుతం ఎన్‌హెచ్-65 నుంచి అమరావతికి చేరుకోవాలంటే మూలపాడు, ఇబ్రహీంపట్నం, గొల్లపూడి, కనకదుర్గ వంతెన, ప్రకాశం బ్యారేజ్ మీదుగా 40 కిలోమీటర్ల మేర ప్రయాణించాల్సిన పరిస్థితి ఉంది. ఈ ఐకానిక్ వంతెన పూర్తైతే మూలపాడు నుంచి కేవలం 5 కిలో మీటర్ల దూరం ప్రయాణిస్తే అమరావతిలోకి నేరుగా ప్రవేశం లభిస్తుంది. ఈ వంతెన నిర్మాణంతో సుమారు 35 కిలో మీటర్ల దూరం తగ్గి, గంటన్నర సమయం ఆదా కానుందని అధికారులు తెలిపారు.ు

## దసరా అంటే దేశమంతా విజయవాడ వైపు చూసేలా నిర్వహిస్తాం..



**అమరావతి,:** విజయవాడ ఉత్సవ్ సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కృష్ణా జిల్లా మంత్రి సత్యకుమార్ యాదవ్ తో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కూటమి నాయకులు హాజరయ్యారు. విజయవాడ ఉత్సవ్ దిగ్విజయం చేయడంపై ప్రజాపత్రినిధులు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. 11 రోజుల పాటు ఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకుందాం.. అంతరించిపోతున్న కళలను పరిరక్షించుకుంటూ వేడుకలు నిర్వహిద్దాం అని పిలుపునిచ్చారు. ఇక, ప్రజలను ఇందులో మమేకం చేద్దామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. దసరా అంటే ప్రజలకు విజయవాడ వెళ్లాలనిపించేలా ఈ వేడుకలు నిర్వహిస్తున్నాం.. విజయవాడను పర్యాటకంగా తీర్చిదిద్దడానికి ఈ వేడుకలు దోహదపడతాయి అన్నారు. ఈ ఏడాది మొదలు పెట్టిన చిన్న ప్రయత్నం ప్రపంచానికి చాటి చెప్పేలా చేస్తామన్నారు. ఈ జిల్లాకు ఇన్చార్జి మంత్రిగా ఉన్న సమయంలో నాకు భాగస్వామ్యం కల్పించటం సంతోషంగా ఉందన్నారు. దసరా అంటే దేశం అంతా విజయవాడ వైపు చూసేలా నిర్వహిస్తాం.. మైసూర్ తరహాలో విజయవాడలో దసరా ఫెస్టివల్ నిర్వహిస్తామని సత్యకుమార్ చెప్పుకొచ్చారు.

## పాస్‌పోర్ట్ సేవలు మరింత సులభతరం : మంత్రి పొన్నం



**హైదరాబాద్, :** నగరవాసులకు పాస్‌పోర్ట్ సేవలను మరింత చేరువ చేసేందుకు అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్ మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్) మెట్రో స్టేషన్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన పాస్ పోర్ట్ సేవ కేంద్రాన్ని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లాంఛనంగా ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. కాగా అమీర్‌పేటలోని ఆదిత్య ట్రేడ్ సెంటర్‌లో కొనసాగిన పాస్‌పోర్ట్ సేవా కేంద్రాన్ని ఇప్పుడు ఎంజీబీఎస్ మెట్రో స్టేషన్‌కు పూర్తిగా తరలించారు. అదేవిధంగా టోలీచౌకీలోని షేక్‌పేట్‌లో గల ఆనంద్ సిలికాన్ చిప్ భవనంలో పనిచేస్తున్న మరో పాస్‌పోర్ట్ కేంద్రాన్ని రాయదుర్గం పాత ముంబయి రోడ్డులోని సిరి బిల్డింగ్‌లోకి మార్చారు. ఈ రెండు కేంద్రాల పూర్తిస్థాయిలో పాస్‌పోర్ట్ సేవలను అందిస్తాయని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం తో పాటు...హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ మిర్జా రియాజ్ ఉల్ హసన్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, పాస్‌పోర్ట్స్ జాయింట్ సెక్రటరీ కే.జే.శ్రీనివాసులు, హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందనతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. పాస్‌పోర్ట్‌ల జారీలో హైదరాబాద్ దేశంలోనే ఐదో స్థానంలో ఉందని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా మొత్తం ఐదు పాస్‌పోర్ట్ సేవా కేంద్రాలు ప్రజలకు సేవలు అందిస్తున్నాయని ఆయన వివరించారు. నగరవాసులకు పాస్‌పోర్ట్ సేవలను మరింత చేరువ చేసేందుకు అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్ మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్) మెట్రో స్టేషన్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన పాస్ పోర్ట్ సేవ కేంద్రాన్ని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లాంఛనంగా ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు.

# అవినీతి పాలకులకు ఇక చుక్కలే!




ఇటీవల కాలంలో శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌లో జరిగిన పరిణామాలు యావత్ ప్రపంచాన్ని హడల్ ఎత్తించాయి. ఈ సంఘటనలతో దాదాపు అన్ని దేశాల అధినేతలు, పాలకులు, ప్రభుత్వాలు చాలా గుణపాఠాలు నేర్చుకోవలసి ఉంటుంది. ముఖ్యంగా ప్రజాస్వామ్య దేశాల్లో ప్రజలు చాలా ఓపిక, సహనం కలిగి ఉంటారు. ఓటు ద్వారా, సోషల్ మీడియా ద్వారా, పత్రికలు ద్వారా, భావప్రకటన ద్వారా తమతమ అభిప్రాయాలను వెలిబుచ్చుతూ ఉంటారు. ఇవేమీ పట్టించుకోకుండా, అధికారం చేతిలో ఉంది అని మూర?ంగా ముందుకుపోయే ప్రభుత్వాలకు ప్రజలు ముఖ్యంగా యువత ఏ రకంగా బుద్ధి చెబుతుందో గతంలో శ్రీలంకలో జరిగిన పరిణామాలు, తాజాగా నేపాల్‌లో జరిగిన పరిణామాలు తేటతెల్లం చేస్తున్నాయి. శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ వంటి దేశాల్లో ప్రజలు, యువత ఇంత బాహాటంగా పాలక వర్గంపై హింసాత్మక ఘటనలతో రెచ్చిపోవడానికి ప్రధానకారణాలు పాలకుల అవినీతి, బంధుప్రీతి అని గ్రహించాలి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తర్వాత భారీ ఎత్తున అవినీతి, బంధుప్రీతికి పెద్దపీట వేసి, ప్రజల అవసరాలు పక్కనపెట్టడంతో చివరికి విసుగుచెందిన ప్రజలు, యువత ప్రత్యక్ష చర్యలకు పాల్పడి పాలకులను పారద్రోలుతున్నారు. నిజానికి రాజకీయాల్లోకి వచ్చిన ప్రజాప్రతినిధులు తమ వ్యక్తిగత స్వార్థం వదులుకుని ప్రజలకు సేవ చేయాలి. ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలి. ప్రజల అవసరాలు తీర్చాలి, వారి అభిప్రాయాలను గౌరవించి తదనుగుణంగా పాలన అందించాలి. ప్రజలకు అందుబాటులో ఉండాలి. ప్రజాదర్బార్ తరచూ నిర్వహిస్తూ ప్రజాసమస్యలు పరిష్కారానికి కృషి చేయాలి. కానీ నేటి పాలకులు ఎన్నికైన వరకూ ప్రజలే దేవుళ్ళు అంటూ పొగిడి, ఓట్లు, సీట్ల దండుకుని తదుపరి ప్రజలకు దూరం జరగడంతో ప్రజా వ్యతిరేకత మూటకట్టుకుంటున్నారు. అవినీతి, బంధుప్రీతి భారీస్థాయిలో చేయడం, అధికారం అడ్డుపెట్టుకుని అడ్డదారుల్లో నడవడంతో చివరికి దేశం విడిచి పారిపోయే పరిస్థితి, ప్రాణసంకటంతో బతికే పరిస్థితి తెచ్చుకోవడం జరుగుతున్నది. ఇకనైనా పాలకుల స్వభావం మారాలి. ప్రజలకు పారదర్శకంగా పరిపాలన అందించాలి. లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. ప్రపంచ సర్వే సంస్థలు వెలువరించిన నివేదికలు ప్రకారం ముఖ్యంగా అవినీతిలో శ్రీలంక 121వ స్థానంలో, బంగ్లాదేశ్ 151వ స్థానంలో, నేపాల్ 107వ స్థానంలో, ఇక భారతదేశం 96వ స్థానంలో ఉంది. అనగా ఈ దేశాల్లో అవినీతి, బంధుప్రీతి ఎంతగా విస్తరించి ఉందో తేటతెల్లం అవుతున్నది. 'మానవసేవే- మాధవసేవ' అని, 'ప్రజాసేవే - పరమావధి' అని నమ్మబలుకుతూ, ప్రమాణంచేసే సమయంలో ఆయాదేశాల రాజ్యాంగ ప్రకారం, వారి ఇష్టదైవాన్ని ప్రార్థిస్తూ, ప్రమాణం చేసిన పాలకులు నిజ జీవితంలో ముఖ్యంగా అధికారం చేపట్టిన తరువాత విచ్చలవిడిగా అవినీతి, బంధుప్రీతితో వేల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని లూటీ చేయడంతో, మోసపోయిన ప్రజలు పోరుబాట పడుతున్నారు. తిరుగుబాటు బావుటా ఎగుర వేస్తున్నారు. ఇక అన్ని దేశాల పాలకులు కళ్ళు తెరవాలి. తమ పాలనను సమీక్షించుకోవాలి. పారదర్శకంగా పరిపాలన అందించాలి. ప్రజల మన్ననలు పొందాలి. భారతదేశంలో కూడా ఇటీవల కాలంలో రాజకీయ అవినీతి, బంధుప్రీతి పెచ్చుమీరుతున్నది. ప్రశ్నించే గొంతులను అణగదొక్కాలని చూడటం జరుగుతుంది. ఇది ఏమాత్రం శ్రేయస్కరం కాదు. ప్రజాస్వామ్యంలో భావప్రకటనా స్వేచ్ఛను అడ్డుకోరాదు. ప్రజల అవసరాలు పాలకులు తీర్చాలి. గత ప్రభుత్వాలు ఎంతమేరకు నిధులు నిల్వలు ఉంచారో తెలిసే కదా! ఎన్నికల బరిలో నిలుస్తున్నారు. ప్రజలకు, యువతకు అనేక వాగ్దానాలు ఇచ్చి, ఓట్లు సీట్ల దండుకుని, తీరా అధికారం చేపట్టిన తరువాత వాగ్దానాలు నెరవేర్చకపోతే ప్రజలకు, యువతకు ఆగ్రహం రాక ఏమవుతుంది! ఎల్లకాలం ప్రజలు, యువత అమాయకులు కాదు అని ఇకనైనా గ్రహించండి, మారండి. ముఖ్యంగా అవినీతి, బంధుప్రీతి వదులుకోవాలి. ప్రజలకు అందుబాటులో ఉండాలి. ప్రజాధనాన్ని వేతనాలుగా తీసుకుంటూ, కనీసం శాసనసభ సమావేశాలకు, శాసనమండలి సమావేశాలకు, పార్లమెంటు సమావేశాలకు రాకుండా వేతనాలు తీసుకోవడం మంచిది కాదు. భవిష్యత్‌లో జవాబు చెప్పవలసిన పరిస్థితి ఉంటుంది. నియోజకవర్గం ప్రజల అవసరాలు ఎలా తీరుస్తారు! మీ ప్రాంతాల ప్రజల సమస్యలు ఎలా పరిష్కరించబడతాయి. ఇకనైనా ఆలోచన చేయాలి. ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనవారు ప్రజల మనిషిగా ఉండాలి. సొంత వ్యాపారాలు పెంచుకోవడం, సొంత సంపద పెంచుకోవడం కోసం రాజకీయ అవతారాలు ఎత్తడం సరికాదు. ఏదో ఒక సమయంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది అని మన ఇరుగు పొరుగు దేశాల పరిస్థితులు బట్టి తెలుస్తోంది. మన దేశంలో కూడా ముఖ్యంగా రాజకీయ వ్యవస్థ, ప్రజాప్రతినిధుల అవినీతి, బంధుప్రీతి తారస్థాయికి చేరుకుంటున్నది. ఇకనైనా చిత్తశుద్ధితో పనిచేయండి. పారదర్శక పాలన అందించాలి. భారత రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాలి. రాజ్యాంగ నిర్మాతలు, స్వాతంత్ర్యం సమరయోధుల ఆశయాలు, లక్ష్యాలు నెరవేర్చండి. దేశంలో ఉన్న అవినీతిపై ఉక్కుపాదం మోపాలి. నిరక్షరాస్యత, అనారోగ్యం, పేదరికం కూకటివేళ్లతో పెకలించాలి. రాజ్యాంగబద్ధంగా ఏర్పాటుచేసిన స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థలను రాజ్యాంగబద్ధంగా పనిచేసే విధంగా ప్రోత్సహించాలి. అదే సమయంలో ప్రభుత్వ ఉద్యోగులు, సంస్థలు అవినీతి, బంధుప్రీతి రహితంగా విధులు నిర్వహించాలి. లేకపోతే భవిష్యత్‌లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది అని గ్రహించాలి. ప్రజలందరికీ కనీసం కూడు, గూడు, గుడ్డ అందించే పని పాలకులు చేపట్టాలి. విద్య, వైద్య రంగాలు ప్రభుత్వ ఆధీనంలో నిర్వహించాలి. నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేయాలి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలి. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలి. బడ్జెట్‌ల్లో అధిక నిధులు సమకూర్చాలి. అధిక ధరలు, ప్రైవేటీకరణకు ముకుతాడు వేయాలి. సంక్షేమ పథకాలు, ఉచిత పథకాలతో సుస్థిర అభివృద్ధి అసాధ్యం అనే వాస్తవాన్ని పాలకులు గ్రహించాలి. వికసిత భారత్‌గా దేశం భవిష్యత్తులో మారాలి అంటే ముఖ్యంగా పాలకులు పారదర్శకంగా పరిపాలన అందించడంతో మాత్రమే సాధ్యం. ప్రజలకు ముఖ్యంగా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం ద్వారా తలసరి ఆదాయం పెరుగుతుంది. జీవన ప్రమాణాలు కలిగి ఫిన్లాండ్, స్వీడన్, నార్వే వంటి దేశాలు సరసన మన భారత్ చేరుతుంది. అవినీతి, బంధుప్రీతి రహిత దేశంగా, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన దేశంగా పాలకులు మన దేశాన్ని తీర్చిదిద్దుతారు అని ఆశిద్దాం. ఇరుగు పొరుగు దేశాల్లో జరుగుతున్న పరిణామాలు అన్ని దేశాలకు కనువిప్పు కావాలి.

# ఓజోన్ రక్షతి రక్షితః

ఓజోన్ అనేది ఆక్సిజన్ ప్రత్యేక రూపం. ఇది మూడు ఆక్సిజన్ పరమాణువులతో ఏర్పడిన ప్రత్యేకమైన వాసన కలిగిన రంగులేని వాయువు. భూవాతావరణంలో స్ట్రాటోస్పియర్ పొరలో ఉండే ఓజోన్ వాయువు పొర అతినీల లోహిత కిరణాలను శోషించుకొని భూమిపైగల సమస్త జీవరాశిని కాపాడుతుంది. అందుకే ఓజోన్ పొరను భూమి కవచం లేదా భూమి గొడుగు అంటారు. ఇది నీటిలోని సూక్ష్మక్రిములను చంపడానికి, గాలిని శుభ్రపరచడానికి, ఆహార పదార్థాల రంగును పోగొట్టడానికి, ఆహార నిల్వలలో బ్యాక్టీరియా పెరుగకుండా కూడా ఉపయోగపడుతుంది. ఈ పొర కనుక లేకుంటే అతినీల లోహిత కిరణాలు నేరుగా భూమిపై పడి సమస్త జీవులు నశించిపోతాయి. మొక్కలలో పలు రకాల తెగుళ్ళు కలుగుతాయి. మానవునిలో చర్మరోగాలు, కంటి సమస్యలు, ఆస్తమా కాన్సర్ , శ్వాసకోశ వ్యాధులు, సంతాన సాఫల్యత తగ్గటంతోపాటు జీవవైవిధ్య నష్టం కలుగుతాయి.నానాటికీ పెరుగుతున్న మానవుడి పర్యావరణ విధ్వంసక చర్యలవల్ల కలిగే భూతాపంతో భూమి అగ్నిగోళంగా మారి ఓజోన్ పొర దెబ్బతింటున్నది. ఈ సమస్యలకు తోడు అంతరిక్ష ముప్పులు కూడా ఓజోన్ సంరక్షణకు కొత్త సవాలుగా మారుతున్నాయి. ఈ క్రమంలో భూమిపై సకల జీవుల సంరక్షణకు ఓజోన్ పొర పరిరక్షణకు తీసుకోవలసిన చర్యలగురించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి కెనడాలో 16 సెప్టెంబర్ 1987న జరిగిన మాంట్రియల్ ప్రోటోకాల్ ఒప్పందం జ్ఞాపకార్థం ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం (వరల్డ్ ఓజోన్ డే) ప్రతి సంవత్సరం 16 సెప్టెంబర్‌లో జరుపుకోవాలని 1994లో జరిగిన యుయన్‌ఒ సాధారణ అసెంబ్లీ సమావేశంలో నిర్ణయించబడింది. అడ్వాన్సింగ్ క్లైమేట్ యాక్షన్ అనే నినాదంతో ఓజోన్ దినోత్సవాన్ని జరుపుకొన్నాము. 2025లో జీవానికి ఓజోన్ (ఓజోన్ ఫర్ లైఫ్) అనే ఇతివృత్తంతో జరుపుకుంటున్నాము. నలభై సంవత్సరాలుగా కొనసాగుతున్న ఓజోన్ పొర సంరక్షణ, నిబద్ధత చర్యలను ఈ థీమ్ నొక్కి చెబుతుంది. ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా సైన్స్ నుండి గ్లోబల్ యాక్షన్ నినాదం ద్వారా శాస్త్రీయ ఆవిష్కరణలను ప్రపంచవ్యాప్త కార్యాచరణగా మార్చడం వాతావరణమార్పులు ఓజోన్ క్షీణత-పర్యవసానాలు చెట్ల పెంపకం గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతాయి. పారిశ్రామిక విప్లవం కారణంగా మానవుని స్వార్థపూరిత వికృత చర్యల వలన ఆధునిక జీవనశైలితో ప్రకృతి పర్యావరణం దెబ్బతినడం తీవ్రతరమైంది. ఎయిర్ కండిషన్స్, రిఫ్రిజిరేటర్ ప్లాస్టిక్ ఫోమ్స్ దోమలను నాశనం చేసే కాయిల్స్, జెట్ బిళ్ళల అపరిమిత వినియోగం, డిటర్జెంట్ల ఉత్పత్తుల వల్ల ఏర్పడే క్లోరోఫ్లోరో కార్బన్లు, క్లోరోఫ్లోరో మిథేన్, ఒలటైల్ ఆర్గానిక్ సమ్మేళనాలు, హాలోకార్బన్లు, హైడ్రోకార్బన్లు ఏరోసాల్స్ పెస్టిసైడ్స్ ఓజోన్ పొరను ధ్వంసం చేస్తున్నాయి. అడవుల తగ్గింపు



భూవినియోగంలో మార్పులు గ్రీన్ హౌస్ వాయువుల ఉద్గారాలు ఇ - వేస్టేజ్, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం రేడియేషన్ కాలుష్యం తదితరాలు భూమిని కలుషితం చేస్తున్నాయి. దీని కారణంగా ఓజోన్ దెబ్బతిని పలుచబడుతున్నది. 1975లో మొట్టమొదటి సారిగా అంటార్టికా ప్రాంతంలో ఓజోన్ పొర క్షీణించినట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ సమస్యలకు తోడుగా అంతరిక్ష రాకెట్లలో ఉపయోగించే క్లోరిన్ అల్యూమినియం ఆక్సైడ్‌లు ఓజోన్ అణువులను విచ్ఛిన్నం చేస్తున్నాయి. వేల సంఖ్యలో తిరుగుతున్న ఉపగ్రహాలు రాకెట్ భాగాలు చివరికి అంతరిక్ష వ్యర్థాలుగా దహనం చెంది నైట్రస్ ఆక్సైడ్‌లు, క్లోరిన్‌లు విడుదలై ఓజోన్‌ను తగ్గిస్తున్నాయి. సూర్యుడి నుండి వచ్చే సోలార్ ఫ్లేర్స్ కాస్మిక్ కిరణాలు ఓజోన్ క్షీణతకు కారణమవుతున్నాయి. అంతరిక్ష పరిశోధనలో రాకెట్ల ఇంధనాల వల్ల ఉత్పత్తి అయ్యే గ్రీన్ హౌస్ వాయువులు ఓజోన్ పొరను బలహీన పరుస్తున్నట్లు పలు పర్యావరణ పరిశోధనలు తెలియజేస్తున్నాయి. కోపర్నికస్ అట్మాస్ఫియర్ మానిటరింగ్ సర్వీస్ నివేదిక -21 ప్రకారం అంటార్టికా ప్రాంతంలో 1974 నుండి 2021 వరకు 75% ఓజోన్ పొర దెబ్బ తింటున్నట్లు అంచనా. ఓజోన్ పొరను దెబ్బ తీసే పదార్థాలతో పాటు ఫర్ ఎవర్ కెమికల్స్ వంటి పదార్థాలను నియంత్రించాలని తాజాగా 2024 జులై 8 12 తేదీలలో కెనడాలోని మాంట్రియల్‌లో జరిగిన 46వ పార్టిస్ టు ది మాంట్రియల్ ప్రోటోకాల్ ఓపెన్ ఎండెడ్ వర్కింగ్ గ్రూప్ సమావేశం పేర్కొనడం గమనార్హం. ఓజోన్ పొర రక్షణలో భారతదేశంతో పాటు ప్రపంచ దేశాలు కూడా ఎంతగానో కృషి చేస్తున్నాయి. 2030 నాటికి అభివృద్ధి చెందిన దేశాలు, 2040 నాటికి అభివృద్ధి చెందుతున్న దేశాలు వియన్నా కన్వెన్షన్ తీర్మానం -1985 అంశాలు అమలు పరచాలని నిర్ణయించాయి. క్లోరోఫ్లోరో కార్బన్లను తగ్గించేందుకు 197 దేశాలు కుదుర్చుకొన్న మాంట్రియాల్ ప్రోటోకాల్- 1987 ఒప్పందం ప్రపంచంలో ఒక విజయవంతమైన పర్యావరణ ఒప్పందంగా గుర్తింపు పొందింది. కిగాలీ- 2016 సవరణ ఒప్పందంలో హైడ్రోఫ్లోరో కార్బన్లను తగ్గించాలని నిర్ణయించడం పర్యావరణ పరిరక్షణలో ఒక మైలురాయిగా నిలిచింది. ప్రపంచ దేశాలు అమలు పరుస్తున్న పర్యావరణ హిత కార్యక్రమాల వల్ల 2045 నాటికి ఆర్కిటిక్ ప్రాంతంలో, 2066 నాటికి అంటార్టికా ప్రాంతంలో ఓజోన్ పొర పూర్తిగా కోలుకునే అవకాశం ఉందని యుఎన్‌ఒ పర్యావరణ కార్యక్రమం తాజా నివేదికలు తెలియజేస్తున్నాయి. ఓజోన్ సంరక్షణలో అంతర్జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా మన దేశం 2047 నాటికి వికసిత్ భారత్ కలను సాకారం చేసుకోవడానికి అనేక పర్యావరణ హిత కార్యక్రమాలను చేపట్టి అమలు పరుస్తున్నది. భారత ప్రభుత్వం ఓజోన్ డిప్లెషన్ నిరోధక ప్రోగ్రాంను అమలు చేస్తున్నది. అనేక ఎకో ఫ్రెండ్లీ టెక్నాలజీ పథకాలను ప్రోత్సహిస్తున్నది. క్లోరో ఫ్లోరో కార్బన్‌లు, హాలోన్స్ హెచ్‌సిఎఫ్ సి-14 బి, కార్బన్ టెట్రాక్లోరైడ్ వంటి పదార్థాల వియోగం నిలిపివేసింది. 2030 నాటికి హెచ్‌సిఎఫ్‌సి పూర్తిగా నిర్మూలన జరుగుతుందని అంచనా వేయబడింది. 2021లో మన దేశం కిగాలి సవరణకు ఆమోదం తెలిపింది. 2045 నాటికి హెచ్‌ఎఫ్‌సిల వినియోగాన్ని 85% తగ్గించాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా తక్కువ శితలీకరణ అవసరాలు పర్యావరణ హిత సాంకేతికాలు సహజ రిఫ్రిజిరేటర్లను ప్రోత్సహించే దిశగా ఇండియా కూలింగ్ యాక్షన్ ప్లాన్‌ను ప్రారంభించింది. సౌరశక్తితో నడిచే శీతలీకరణ పరికరాలపై పరిశోధనలు ముమ్మరం చేసి గ్రీన్ కూలింగ్ విప్లవాన్ని సృష్టించింది.శక్తిసామర్థ్యం ఎలెక్ట్రిక్ వాహనాలు గ్రీన్ హైడ్రోజన్ నెట్ జీరో- 2070లక్ష్యాలతో ఓజోన్ సంరక్షణను సమన్వయం చేసి వికసిత్ భారత్ దిశగా ముందుకు పయనిస్తుంది. ఓజోన్ సంరక్షణలో ప్రభుత్వాలతో పాటుగా పౌరసమాజం మరింత చిత్తశుద్ధితో కృషి చేయవలసిన అవసరం ఉంది. ఓజోన్ పొరను మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుంది అనే తాత్విక చింతనతో సకల జీవరాశుల ప్రకాశవంతమైన భవిష్యత్ కోసం పర్యావరణ హిత హరిత జీవనం (గ్రీన్ లివింగ్) గడపటానికి మానవుడి ప్రవర్తనలో సానుకూల మార్పులు రావాలి. అప్పుడే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన సురక్షితమైన భూమిని అందించగలం.

# జిఎస్‌టి కొత్త శ్లాబులు.. కమలానికి కలిసొచ్చేనా!




జిఎస్‌టి శ్లాబుల మార్పు అంశాన్ని బలమైన రాజకీయ అస్త్రంగా మల్చుకొనేందుకు బిజెపి సిద్ధమవుతోంది. ఇప్పటికే అమలులోనున్న జిఎస్‌టి విధానంతో ప్రధాని నరేంద్ర మోడీ కేవలం కార్పొరేట్ శక్తులకే మేలు చేశారని ఆయన రాజకీయ ప్రత్యర్థులు విమర్శిస్తూ వచ్చారు. వాటిని ఎదుర్కొనేందుకు తాజాగా జిఎస్‌టి శ్లాబుల మార్పుతో తాము పేద, సామాన్య, మధ్య తరగతి పక్షమని చెప్పుకొనే ప్రయత్నం చేస్తోంది. చరిత్రలో ఏ ప్రభుత్వం చేయనంతగా మిడిల్ క్లాస్‌కు ప్రధాని మేలు చేశారని బిజెపి అంటోంది. మోడీ వల్లనే ఈ రోజున మధ్యతరగతి పేదవర్గాలు అనూహ్యంగా లబ్ధి పొందుతున్నాయని జనంలోకి వెళ్లి గట్టిగా చెప్పుకొనేందుకు బిజెపి ప్రయత్నాలు సాగిస్తోంది. వాస్తవానికి జిఎస్‌టి శ్లాబుల వల్ల సామాన్య, మధ్యతరగతికి ఊరట లభిస్తున్నది. కానీ మోడీ సర్కార్ ఈవర్గాలకు దీపావళి, దసరా కానుక ఇచ్చింది అనడం ఎంతవరకు సమంజసమన్నది ఆలోచించాలి. అదేసందర్భంలో జిఎస్‌టి శ్లాబుల మార్పు కారణంగా 12%, 28% శ్లాబులను ఎత్తివేసి కేవలం 5%, 18% శ్లాబులు మాత్రమే కొనసాగించనున్నారని, వీటి వల్ల కేంద్రం రూ. 48,000 కోట్ల ఆదాయం కోల్పోతుందని రెవెన్యూ శాఖ కార్యదర్శి అరవింద్ శ్రీవాస్తవ వెల్లడించారు. నల్లచట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతన్నలు ఉద్యమమే నడిపితే గానీ వాటి రద్దుకు దిగిరాని మోడీ సర్కార్ ఎవరూ కోరకుండానే జిఎస్‌టి శ్లాబులను మార్చి పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలకు మేలు చేసేందుకు సిద్ధమైందంటే కాస్త ఆలోచించాల్సిన విషయమే. అందుకే మోడీ సర్కార్ అమలు చేయనున్న జిఎస్‌టి శ్లాబుల మార్పు నిర్ణయం వెనుకఉన్న మర్మమేమిటీ అన్నది ఇక్కడ ఆలోచన చేయాలి. ఈ జిఎస్‌టి శ్లాబుల మార్పు వల్ల ప్రజలకు అవసరమయ్యే నిత్యావసర వస్తువులు చాలా వరకు జీరో శాతం జిఎస్‌టి లేదా 5% జిఎస్‌టి పరిధిలోకి రానున్నాయన్నది అందరికీ తెలిసిందే. ఇప్పటికే అమలులోనున్న జిఎస్‌టి విధానంతో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశనంటాయన్నది కూడా వాస్తవం. దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశనంటినా పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజల నెలసరి సంపాదనలో మాత్రం ఆ మేర పెరుగుదల కనిపించలేదు. అంటే అరకొర ఆదాయంతో ఈ వర్గాల కొనుగోలుశక్తి తగ్గింది. పేద, సామాన్య, మధ్య తరగతి వర్గాలు నిత్యావసర వస్తువుల కొనుగోలుకోసం తీర్చగలిగినంత మేరకే అప్పులు చేస్తారు. తాహత్తుకు మించి అప్పులు చేయరు. అవసరమైతే సర్దుబాటు ధోరణిని అవలంబిస్తారు. అంటే నిత్యావసర వస్తువులలో కూడా కచ్చితంగా అవసరమైన వాటినే కొనుగోలు చేస్తారు. అది కూడా తమ ఆదాయం మేర వాటికి అనుగుణమైన పరిమితిలో కొనుగోలు చేస్తారు. ఇది సామాన్య, మధ్య తరగతి ప్రజల స్వభావం. అంటే ఎక్కువ మోతాదులో జిఎస్‌టిని నిత్యావసర వస్తువుల మీద విధిస్తే వాటి కొనుగోలు కూడా తగ్గుతుంది. అంటే ప్రజల కొనుగోలుశక్తి తగ్గితే వ్యాపార లావాదేవీలపై వాటి ప్రభావంపడి కేంద్రానికి జిఎస్‌టి రూపంలో వచ్చే ఆదాయం కూడా తగ్గుతుంది. అంటే మోడీ సర్కార్ ఇప్పటికే అమలు చేస్తున్న జిఎస్‌టి విధానంతో సామాన్య, మధ్యతరగతి వర్గాల కొనుగోలుశక్తి తగ్గి ఆ మేర జిఎస్‌టి రూపంలో కేంద్రానికి వచ్చే ఆదాయం కూడా తగ్గి వుండే అవకాశాలు ఉన్నాయి. అంటే ఇక్కడ జిఎస్‌టి ఆదాయం తగ్గివుంటే అది మోడీ సర్కార్‌కు నష్టం వచ్చేంతగా కాదని గుర్తించాలి. సామాన్య, మధ్యతరగతి వర్గాల నుంచి అధిక పన్నుతో పీడించి వసూలు చేయాలనుకొనే ఆదాయ అంచనాల్లో కాస్త తగ్గుదల కనిపించవచ్చు. అదే జిఎస్‌టి పన్ను తగ్గిస్తే నిత్యావసర వస్తువుల ధరలు తగ్గి సామాన్య, మధ్యతరగతి వర్గాల కొనుగోలుశక్తి పెరిగి పన్ను రూపంలో కేంద్రానికి వచ్చే ఆదాయం పెరిగే అవకాశముంటుంది. ఇదే లాజిక్ ను ఇపుడు మోడీ సర్కార్ జిఎస్‌టి శ్లాబ్నుల సవరణలో ప్రదర్శించింది. మరోవైపు ఈ జిఎస్‌టి సంస్కరణలు దేశ ఆర్థిక వ్యవస్థను బలపరుస్తాయని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. ప్రస్తుతం భారతదేశ జిఎస్‌టి సుమారు రూ. 330 లక్షల కోట్లుగా ఉంది. ఇందులో వినియోగం వాటా రూ. 202 లక్షల కోట్లు. జిఎస్‌టి రేట్లు తగ్గడం వల్ల ధరలు తగ్గి, ప్రజలు ఎక్కువ వస్తువులు కొనుగోలు చేస్తారు. జిఎస్‌టి తగ్గింపు వల్ల ప్రజల వినియోగం కనీసం 10 శాతం పెరిగినా, దేశ ఆర్థిక వ్యవస్థకు అదనంగా రూ. 20 లక్షల కోట్లు జత అవుతుందని అంచనా వేశారు. వాస్తవానికి జిఎస్‌టి శ్లాబుల మార్పుతో కేంద్రానికి రూ.48,000 కోట్ల నష్టం తాత్కాలికంగా జరిగినా, ధరల తగ్గుదలతో ప్రజలు కొనుగోలుశక్తి పెరిగితే ప్రభుత్వ ఖజానాకు అదనంగా రూ. 20 లక్షల కోట్లు జత అవుతుందన్నది మోడీ సర్కార్ లెక్క. దీనిని బట్టి చూస్తే మోడీ సర్కార్ ఈ జిఎస్‌టి శ్లాబుల మార్పుతో పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజలకు దసరా, దీపావళి కానుక ఇచ్చిందా లేక తాను ఈ కానుక పొందుతుందా అన్నది ఇక్కడ స్పష్టమవుతోంది. వచ్చే ఏడాది చూస్తే తమిళనాడు, పశ్చిమబెంగాల్ ఎన్నికలు ఉన్నాయి. ఇక 2027లో ఉత్తరప్రదేశ్, గుజరాత్ వంటి రాష్ట్రాల ఎన్నికలు ఉన్నాయి. వీటిలో పాటు మరికొన్ని కీలక రాష్ట్రాలున్నాయి. వివిధ రాష్ట్రాల ఎన్నికలు ముందుంటే మరోవైపు ఇండియా కూటమి తరఫున ప్రారంభమైన ఓట్ చోర్ గద్దీ ఛోడ్ ఉద్యమం మరోవైపు బిజెపికి పెనుసవాళ్లు విసురుతోంది. దీంతో తాజాగా కేంద్రంలోని మోడీ సర్కార్ జిఎస్‌టిలో మార్పులు తీసుకొచ్చి తమది సామాన్యుడి, మధ్యతరగతి ప్రభుత్వమని చెప్పుకొనే ప్రయత్నం చేస్తోంది. దాదాపు పదకొండేళ్ల మోడీ పాలనలో జిఎస్‌టి నిర్ణయాలతో పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలు నష్టపోయింది ఎంతో ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. ప్రజల కడుపు మాడ్చి ఎన్నికలకు ముందు బిర్యానీ ఫ్రీ అని ప్రకటించి పబ్బం గడుపుకోవడం రాజకీయ పార్టీల నైజం. ఈ విషయంలో బిజెపి అన్ని పార్టీల కంటే పదిఆకులు ఎక్కువే చదివింది. ఈ కోవలోనిదే తాజాగా చేసిన జిఎస్‌టి శ్లాబు మార్పుల నిర్ణయం. ఓట్ చోర్ గద్దీ ఛోడ్ ఉద్యమంనుంచి ప్రజల దృష్టిన మళ్ళించడం, జిఎస్‌టి తగ్గింపుతో సామాన్య, మధ్యతరగతికి పెద్ద ఎత్తున్న మేలు చేశామని చెప్పుకోవడం, మరోవైపు ప్రజలు కొనుగోలుశక్తిని పెంచి తన ఖజానాకు ఆదాయం పెంచుకోవడం వంటి లాజిక్ నిర్ణయమే ఈ జిఎస్‌టి శ్లాబుల మార్పు అంశాన్ని చూడాలి.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

బుధవారం - 17 - సెప్టెంబర్ - 2025

## 'విజయవాడ ఉత్సవ్'కు హైకోర్టు షాక్..!




**అమరావతి,:** ఈ నెల 22వ తేదీ నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు 11 రోజుల పాటు విజయవాడ ఉత్సవ్ పేరుతో కృష్ణానది తీరంలో భారీ ఈవెంట్స్, ఎగ్జిబిషన్ నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతుండగా.. నిర్వహకులకు షాక్ ఇచ్చింది ఏపీ హైకోర్టు.. విజయవాడ సమీపంలోని గొల్లపూడిలో గొడుగుపేట వెంకటేశ్వర స్వామి దేవస్థానికి సంబంధించిన దేవాదాయ భూముల్లో విజయవాడ ఉత్సవ్ నిర్వహించడంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది.. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. దేవాదాయ భూములను వాణిజ్య అవసరాలకు ఉపయోగించవద్దని ఆదేశాలు జారీ చేసింది.. వ్యవసాయ భూములను వ్యవసాయేతర అవసరాలకు ఎలా ఉపయోగిస్తారని ప్రశ్నించింది.. అందులో తోలిన గ్రావెల్, మట్టి, కంకరలను వెంటనే తొలగించాలని ఆదేశాలు ఇచ్చింది.. అంతేకాదు, ఆ భూములను యథాస్థితికి తీసుకు రావాలని ఆదేశించింది.. అయితే, ఈ భూములను ఇప్పటికే 56 రోజుల పాటు లీజుకు ఇచ్చింది దేవాదాయశాఖ.. ఇక, లీజు మొత్తాన్ని కూడా గొడుగుపేట దేవస్థానానికి ఎగ్జిబిషన్ నిర్వాహకులు చెల్లించారు.. కానీ, దీనిపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ హైకోర్టు.. తదుపరి విచారణ 2 వారాలకు వాయిదా వేసింది.. కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు ఆదేశాలు జారీ చేసింది ఏపీ హైకోర్టు.. కాగా, సోసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ సారథ్యంలో ఈ నెల 22వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు 11 రోజుల పాటు 'విజయవాడ ఉత్సవ్' పేరుతో కృష్ణా నది తీరంతో పాటుగా నగరంలోని మైదానాల్లో సంగీత, సినీ, సాంస్కృతిక వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు సాగుతున్నాయి.. మరోవైపు, కృష్ణానదిలో పడవల పోటీలు, డ్రోన్ షో, ఎగ్జిబిషన్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా ఏర్పాట్లు సాగుతున్నాయి.. దేవీ నవరాత్రుల సందర్భంగా బెజవాడ కనకదుర్గమ్మను దర్శించుకోవడానికి పెద్ద సంఖ్యలు భక్తులు తరలిరానుంగా.. వారిని దృష్టిలో ఉంచుకుని విజయవాడ ఉత్సవ్‌కు ఏర్పాట్లు చేస్తుండగా.. ఇప్పుడు హైకోర్టు వారికి షాక్ ఇచ్చినట్టు అయ్యింది..

## వివేకా కేసు విచారణలో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు..




**అమరావతి,:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు విచారణ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది సుప్రీంకోర్టు.. ఈ కేసులో సుప్రీంకోర్టును ఆశ్రయించారు వైఎస్ వివేకా కూతురు డాక్టర్ సునీతా రెడ్డి.. కేసులో మరింత విచారణ జరపాలి, కేసుతో సంబంధం ఉన్న కొందరి బెయిల్‌లను కూడా రద్దు చేయాలని వైఎస్ వివేకా కూతురు తరపున న్యాయవాదులు వాదనలు వినిపించారు.. అయితే, ఇప్పటికే సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) ఫైనల్ ఛార్జిషీట్ ఫైల్ చేసింది నిందితుల బెయిల్ రద్దు విషయంలో ఇప్పుడు జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది సుప్రీంకోర్టు.. అయితే, తదుపరి దర్యాప్తు కోసం ట్రయల్ కోర్టులో పిటిషన్ వేయాలని పిటిషనర్‌కు సూచించింది సుప్రీంకోర్టు. ఇక, వివేకా హత్య కేసులో సీబీఐ దర్యాప్తు ముగిసిందని కోర్టుకు తెలిపారు అడిషనల్ సొలిసిటర్ జనరల్ రాజు.. తదుపరి దర్యాప్తు అంశంపై కోర్టుదే నిర్ణయం అన్నారు. వివేకా హత్య కేసు విచారణ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసిన సుప్రీంకోర్టు.. తదుపరి దర్యాప్తు చేయాలన్న పిటిషనర్ వాదనలపై స్పందిస్తూ. మీరు బస్ మిస్సయ్యారు.. ఛార్జిషీట్ ఇప్పటికే దాఖలైంది.. దర్యాప్తు జరుగుతున్న సమయంలో ఈ అంశాలను ట్రయల్ కోర్టులో ఎందుకు చెప్పలేదు? అని ప్రశ్నించింది.. కోర్టులో ఇలాగే అప్లికేషన్స్ వేస్తూ వెళ్తే.. ట్రయల్ పూర్తి కావడానికి దశాబ్ద సమయం పడుతుందన్నారు.. ఈ దశలో మేం చేసేది ఏముంది ?.. నిందితులపై ఇప్పటికే హత్యా నేరారోపణలు నమోదు చేశారు కదా? అని ప్రశ్నించింది సుప్రీంకోర్టు.

## టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయాలు..



**అమరావతి,:** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలకమండలి కీలక నిర్ణయాలు తీసుకుంది.. 24వ తేదీ నుంచి ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాలు సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు.. 23వ తేదీన బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరగనుండగా.. ఈ నెల 24వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని.. 24న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పిస్తారని వెల్లడించారు.. ఇక, ఇస్రో సహకారంతో క్రౌడ్ మేనేజ్మెంట్ మానిటరింగ్ చేస్తాం.. బ్రహ్మోత్సవాల సమయంలో 10 రోజుల పాటు సిఫార్సు లేఖల స్వీకరణ రద్దు చేశాం.. భక్తుల సౌకర్యార్థం అదనంగా 8 లక్షల లడ్డూలు తయారు చేస్తున్నామని తెలిపారు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు.. కర్నాటక రాష్ట్రం బెల్గాంలో ఏడు ఏకరాల స్థలంలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి ఆమోదం లభించింది.. గుంటూరు జిల్లా తుల్లురు మండలం అనంతవరం గ్రామంలో ఆలయ అభివృద్ధి పనులకు 7.2 కోట్ల రూపాయలు కేటాయించింది టీటీడీ.. గుంటూరు జిల్లా ఖాజా గ్రామంలో దాతలు ఇచ్చిన 89 లక్షల విలువైన స్థలం స్వీకరణకు ఆమోదం తెలిపింది పాలకమండలి.. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు దళితవాడలో వెయ్యి ఆలయాల నిర్మాణం చేపట్టనున్నట్టు పేర్కొన్నారు.. మరోవైపు, టీటీడీపై అసత్య ప్రచారం చేసే వారిపై క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు.. ఇక, శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్షలు నిరంతరాయంగా జరుగుతున్నాయన్నారు టీటీడీ ఈవో సింఘాల్.. 19వ తేదీన జిల్లా యంత్రాంగంతో కలసి సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నాం అన్నారు అనిల్ కుమార్ సింఘాల్.. అయితే, టీటీడీ ఈవోగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన అనిల్ కుమార్ సింఘాల్ కు టీటీడీ పాలక మండలి చైర్మన్ బీ.ఆర్.నాయుడు, పాలకమండలి సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈవోగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి బోర్డు సమావేశానికి హాజరైన సింఘాల్‌ను చైర్మన్, సభ్యులు స్వాగతించి, అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గతంలో ఈవోగా పనిచేసిన అనిల్ కుమార్ సింఘాల్ కు ఉన్న అనుభవం భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించడంలో, టీటీడీని అభివృద్ధి దిశగా నడిపించడంలో ఉపయోగపడుతుందని పాలకమండలి సభ్యులు ఆకాంక్షించారు.

## ఎంతో మేలు చేశారు.. మోడీకి చప్పట్లు కొట్టరా?



**న్యూఢిల్లీ,:** ప్రధాని మోడీ సోమవారం బీహార్‌లోని పూర్ణియాలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి నితీష్ కుమార్ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి మోడీ ఎంతో మేలు చేశారు.. కృతజ్ఞతలు చెప్పరా? కూర్చున్నారేంటి? అందరూ లేచి నిలబడి.. ప్రధాని మోడీకి చప్పట్లు కొట్టాలని విజ్ఞప్తి చేశారు. దీంతో సభకు వచ్చిన వారంతా లేచి నిలబడి చప్పట్లు కొట్టారు. దీంతో ప్రధాని మోడీ కూడా నిలబడి అందరికీ నమస్కరించారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సందర్భంగా నితీష్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎవరో మాట విని ఇంతక ముందు వేరేవారితో కలిశానని.. ఇప్పుడు తిరిగి వచ్చేశానన్నారు. ఇకపై ఎక్కడికీ వెళ్లనని మోడీకి హామీ ఇస్తున్నట్లు ప్రకటించారు. 2005లో జేడీయూ-బీజేపీ కలయికతో తొలిసారి నవంబర్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. ఈ మధ్య కాలంలో ప్రధాని మోడీ రాష్ట్రానికి ఎన్నో మేలులు చేశారని జ్ఞాపకం చేశారు. అక్టోబర్-నవంబర్‌లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ రానుంది. ఈ మేరకు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. ఇక అన్ని పార్టీలు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నాయి. రెండు ప్రధాన కూటమిల మధ్య నువ్వానేనా?

# 'కిమ్ కా హుకూం..' నార్త్ కొరియా మరో సంచలన నిర్ణయం

సంచలనాలకు నెలవైన ఉత్తర కొరియా నియంతాధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ మరో నిర్ణయం తీసుకున్నారు. ఐస్ క్రీం అనేది ఇక ఆ దేశంలో వినిపించకూడదని నిర్ణయించారు. ఈ తరహా నిర్ణయాలు కిమ్ గతంలోనూ తీసుకున్నాడని చదివే ఉంటారు. వాటిని ఉల్లంఘిస్తే ఎంతటి భయంకరమైన శిక్షలు ఉంటాయో కూడా తెలిసే ఉండొచ్చు. మరి ఐస్ క్రీంపై కిమ్‌కు ఎందుకు కోపమొచ్చింది? ఆ వివరాల్లోకి వెళ్తే.. ప్రపంచవ్యాప్తంగా ఐస్‌క్రీం అనేది ప్రపంచవ్యాప్తంగా సాధారణంగా వినిపించే పదమే. కానీ, ఇప్పుడది కొరియా రాజకీయాల్లో కీలకంగా మారింది. ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్‌కు ఆ పదం కోపం తెప్పించింది. దీంతో ఆ పదమే ఇక దేశంలో ఏమూల కూడా వినిపించకూడదని ఆయన నిర్ణయించారు. బదులుగా.. ఎసుకిమో లేదంటే ఒరుంబోసూంగీ అని పిలవాలని ఆదేశాలు జారీ చేశారు. నార్త్ కొరియన్ భాషలో ఈ పదాలకు అర్థం మంచు లాలీపాప్ లేదంటే మంచు ఐస్ బార్. డెయిలీ నార్త్ కొరియా కథనం ప్రకారం.. ఉత్తర కొరియాలో.. మరీ ముఖ్యంగా పర్యాటక రంగంలో పాశ్చాత్య పదాల వాడకం ఎక్కువగా ఉంటోంది. వాటిని కట్టడి చేసే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మరీ ముఖ్యంగా దక్షిణ కొరియాలా.. తమ దేశమూ కట్టుదాటి ఆ తరహా భాషకు బానిస అవ్వకూడదనే కిమ్ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారట. ఈ మేరకు టూర్ గైడ్లకు స్థానిక పదాలను ఉపయోగించేలా శిక్షణ ఇస్తున్నట్లు ఆ కథనం పేర్కొంది. సాధారణంగా.. ఏ దేశంలో అయినా టూర్ గైడ్లు పర్యాటకులకు దగ్గరయ్యేందుకు 'భాష'ను ఉపయోగిస్తుంటారు. అయితే కిమ్ నిర్ణయాలను బహిరంగంగా విమర్శిస్తే ఏం జరుగుతుందో అక్కడి ప్రజలకు తెలుసు. అందుకే ఈ నిర్ణయంపై అసహనం వ్యక్తం చేస్తూనే.. టూర్ గైడ్లు శిక్షణ పొందుతున్నారు. మూడు నెలల కాలపరిమితో కొనసాగే ఈ ట్రైనింగ్ ప్రొగ్రాం ఆగస్టు 21వ తేదీనే ప్రారంభమైంది. అయితే ఈ విధంగా భాషను నియంత్రించడం ద్వారా తన ప్రజలను, పర్యాటకులను విదేశీ ప్రభావాల నుండి దూరంగా కిమ్ భావిస్తున్నట్లు స్పష్టమవుతోంది. అయితే ఈ నిర్ణయం కేవలం ఐస్ క్రీమ్‌కు మాత్రమే పరిమితం కాలేదు. హ్యామ్‌బర్గ్ ఇలా మరికొన్ని పదాలను కూడా లోకల్ భాషలోనే పిలవాలనే హుకుం జారీ అయ్యింది. పూర్తిగా ఉత్తర కొరియా సంస్కృతితో కొనసాగుతూ.. విదేశీ పదాలను, మరీ ముఖ్యంగా దక్షిణ కొరియా కల్చర్ ప్రభావం ఇక్కడి పర్యాటకంలో ఉండకూడదనే కిమ్ ఈ నిర్ణయం తీసుకున్నారని అక్కడి పర్యాటక కంపెనీలు చెబుతున్నాయి.



### ఉల్లంఘిస్తే..

ఉత్తర కొరియాలో పాశ్చాత్య.. దక్షిణ కొరియా పదజాలాలంపై నిషేధం కొనసాగుతోంది. ఒకవేళ దీనిని గనుక ఉల్లంఘిస్తే శిక్షలు చాలా తీవ్రంగా ఉంటాయి. మూడు నుంచి ఐదేళ్లపాటు నిర్బంధ కూలీగా కిమ్ ప్రభుత్వం కోసం పని చేయాలనే శిక్ష విధిస్తారు. ఆ సమయంలో సరైన భోజనం, వైద్య వసతులు అందవు. లేదంటే కుటుంబాలను వెలివేస్తారు. భారీగా జరిమానాలతో పాటు ఆస్తులనూ జప్తు చేస్తారు. కొన్ని సందర్భాల్లో ఇది కేవలం భాష ఉల్లంఘన మాత్రమే కాదు.. ఆన్టీ-సోషలిస్టు చర్యగా పరిగణించే అవకాశం లేకపోలేదు. అలాంటి సందర్భాల్లో.. మరణశిక్ష కూడా విధించొచ్చు.

### కొసమెరుపు..

ఎస్కిమోలు.. ఈ పదం ఎక్కడైనా విన్నట్లు ఉందా?.. అలస్కా, కెనడా, గ్రీన్‌లాండ్, సైబీరియా.. అర్కిటిక్ రీజియన్‌లోని మంచు ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలు. అయితే.. ఇప్పుడా పదం అవుట్‌డేటెడ్ అయ్యింది. కొన్ని తెగలు ఆ పదాన్ని అభ్యంతరకరంగా కూడా భావిస్తున్నాయి. అందుకే ఈ పదం పెద్దగా వినియోగంలో కనిపించడం లేదు. అలాంటిది ఈ పదం ఇప్పుడు నార్త్ కొరియాలో ప్రముఖంగా వినిపిస్తుండడం ఆసక్తికరమైన చర్చకు దారి తీసింది. ఇంగ్లీష్ నుంచి నేరుగా పదాన్ని తీసుకోవద్దనే ప్రయత్నంగా కనిపిస్తోంది.

### కిమ్.. కొన్ని సంచలన నిర్ణయాలు

విదేశీ వినోదం.. మీడియాపై నిషేధం: ఉత్తర కొరియాలో విదేశీ సినిమాలు, సంగీతం, టీవీ షోలు చూడటం నేరంగా ప్రకటించారు. దీన్ని "ఆన్టీ-సోషలిస్టు" చర్యగా పరిగణించి కఠిన శిక్షలు విధించారు. మొబైల్ ఫోన్లపై నియంత్రణ: విదేశీ నెట్‌వర్క్‌లను ఉపయోగించే మొబైల్ ఫోన్లు కలిగి ఉండటం నేరం. ప్రజలు గోప్యంగా మాట్లాడటం, సమాచారం పంచుకోవడం నిషేధం హాట్‌డాగ్‌లపై నిషేధం: పాశ్చాత్య సంస్కృతిని ప్రతిబింబించే హాట్‌డాగ్ వంటి ఆహారాలను తినడం, తయారు చేయడం నిషేధించారు. ఇది "దేశద్రోహం"గా పరిగణించబడుతోంది. బుదాయ్-జిగే నిషేధం: దక్షిణ కొరియా నుండి వచ్చిన మాంసం, బీన్స్, సాసేజ్‌లతో తయారయ్యే ఈ వంటకం మార్కెట్లలో అమ్మకాన్ని నిలిపివేశారు.

వివాహ విభజనపై శిక్షలు: విడాకులు తీసుకునే దంపతులను కారాగార శిక్షలకు గురిచేశారు. ఇది "ఆన్టీ-సోషలిస్టు" చర్యగా పరిగణించబడుతోంది. ఆధ్యాత్మిక స్వేచ్ఛపై.. మత స్వేచ్ఛ, కార్యక్రమాలు, సంఘాలు ఏర్పరచడం వంటి పౌర హక్కులను పూర్తిగా నిషేధించారు. జూలై 8, డిసెంబర్ 17 తేదీల్లో పుట్టినరోజులపై నిషేధం: ఈ తేదీలు కిమ్ గత పాలకులు కిమ్ ఇల్-సంగ్ , కిమ్ జోంగ్-ఇల్ చనిపోయిన తేదీలు. దీంతో.. ఆరోజుల్లో ఉ.కొ. పౌరులు పుట్టినరోజు చేసుకోకూడదు హెయిర్‌స్టైల్, లెదర్‌జాకెట్లపై నిషేధం: కిమ్ ప్రభుత్వానికి నచ్చని హెయిర్‌స్టైల్‌లు వేసుకోవడం నేరంగా మారింది. ప్రత్యేకంగా నిర్దేశించిన స్టైల్‌లే అనుమతించబడ్డాయి. అలాగే కిమ్ వేసుకునే జాకెట్లు, డ్రెస్సింగ్ స్టయిల్‌ను ఫాలో అయినా సరే అది నేరమే. అలాగే.. యువత ఆలోచనా స్వేచ్ఛను కట్టడి చేసేందుకు, విదేశీ సమాచారం పొందకుండా ఉండేందుకు ప్రత్యేక నిబంధనలు తీసుకొచ్చారు. పైనే చెప్పుకున్న నేరాలన్నీ శిక్షార్హమైన నేరాలే. వీటికి పాల్పడినవారిని శ్రమ శిబిరాలకు పంపించడం సాధారణంగా మారింది. అక్కడ వారు జీతం లేకుండా, భద్రత లేకుండా పనిచేయాల్సి ఉంటుంది. ఒకవేళ అదే నేరాన్ని కిమ్ తీవ్రంగా భావిస్తే మాత్రం.. అక్కడి ప్రజలు ప్రాణాలు వదులుకోవాల్సిందే!.

# మణిపూర్‌కు సాంత్వన!



మానవీయ స్పర్శ లేశమాత్రం లేని మానవాకార మృగాలు రోజుల తరబడి సృష్టించిన బీభత్సం పర్యవసానంగా అయినవారినీ, ఆవాసాలనూ మాత్రమే కాదు... జీవిక కోల్పోయి చెట్టుకొకరు పుట్టకొకరై 28 నెలల నుంచి అనాథలుగా బతుకీడుస్తున్న మణిపూర్ పౌరులకు ఆలస్యంగానైనా సాంత్వన లభించింది. ప్రధాని నరేంద్ర మోదీ శనివారం తొలుత చురాచాంద్‌పూర్ బహిరంగ సభలో బాధితులనుద్దేశించి మాట్లాడాక, రాజధాని ఇంఫాల్‌లో ఉన్న కాంగ్లా ఫోర్ట్ వద్ద జరిగిన సభలో పాల్గొన్నారు. సాధారణ పరిస్థితుల్ని పునరుద్ధరించటానికి చేయాల్సిందంతా చేస్తామని ఆయన హామీ ఇవ్వటంతో పాటు వేలాది కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్ని ప్రారంభించటం, మరికొన్నిటికి శంకుస్థాపన చేయటం హర్షించదగ్గవి. ఇవన్నీ రాగల కాలంలో సామరస్య వాతావరణానికి దోహదపడే అవకాశం ఉన్న మాట నిజమే అయినా, చేయాల్సింది ఇంకా చాలా ఉంది. మెజారిటీగా ఉన్న మెయితీలకూ, కుకీ-జో తెగలకూ మధ్య తలెత్తిన ఘర్షణల పర్యవసానంగా మొత్తం 260 మంది ప్రాణాలు కోల్పోగా, 60,000 మంది నిరాశ్రయులయ్యారు. ఆ తెగల మధ్య పరస్పర అవిశ్వాసం, ఘర్షణలు ఈనాటివి కాదు. వీటిని చక్కదిద్దటానికి ఏ ప్రభుత్వమూ పెద్దగా ప్రయత్నించింది లేదు. బీరేన్‌సింగ్ నేతృత్వంలోని బీజేపీ కూటమి ప్రభుత్వమైతే మెయితీల అనుకూలమన్న ముద్ర పడేలా వ్యవహరించి ఆ ఘర్షణ వాతావరణాన్ని పెంచింది. 2023 మే 3 మొదలుకొని సాగిన దారుణాలు సిగ్గు చేటైనవి. రాష్ట్రంలో మెజారిటీగా ఉన్న మెయితీలకూ, కుకీ-జో తెగలకూ తలెత్తిన ఘర్షణల్లో మహిళలపై గుంపులు దాడిచేసి వారిని వివస్త్రలను చేయటం, నగ్నంగా ఊరేగించి అత్యాచారాలకు తెగబడటం వంటివి చోటుచేసుకున్నాయి. చురాచాంద్‌పూర్‌లో కుకీ-జో తెగలవారికి సహాయక శిబిరాలు నెలకొల్పగా, మెయితీ బాధితులు ఇంఫాల్ రక్షణ శిబిరాల్లో ఉంటున్నారు. దురదృష్టమేమంటే కుకీ-జో తెగలవారు ఇంఫాల్‌లో అడుగుపెట్టలేరు. మెయితీలు కొండప్రాంత జిల్లాలకు పోలేరు. ఇదంతా ఇప్పట్లో చక్కబడే అవకాశం లేదు. కుకీ-జో తెగల మండలి ప్రధానికి సమర్పించిన వినతిపత్రంలో తమకు ప్రత్యేక పాలనాధికార వ్యవస్థ కావాలని కోరింది. అటు మెయితీలకు ప్రాతినిధ్యం వహించే మణిపూర్ సమగ్రతా సమన్వయ కమిటీ (కొకొమీ) అందుకు ససేమిరా అంటున్నది. ఆ వ్యవస్థ ఏర్పాటైతే రాష్ట్ర ప్రతిపత్తి దెబ్బతింటుందనీ, పౌరసత్వాన్ని తెగల వారీగా గుర్తించి, రాష్ట్రాన్ని విభజించినట్టవుతుందనీ దాని వాదన. 'చట్ట విరుద్ధ' వలసలను అరికట్టాలని డిమాండ్ చేస్తోంది. పైగా మెయితీలు ఏనాటి నుంచో ఎస్టీ ప్రతిపత్తి కోరుతున్నారు. ఇదే జరిగితే భూహక్కులు కోల్పోతామని కుకీ-జో తెగల భయం. ఈ వాదనలూ, భయాందోళనలూ వర్తమాన సంక్లిష్టతకు అద్దం పడతాయి. రాష్ట్రాన్ని ఆవరించిన కల్లోలం 'మన పూర్వీకుల స్మృతికి కళంకం మాత్రమే కాదు... భవిష్యత్ తరాలకు అన్యాయం చేయటం కూడా' అని మోదీ సరిగానే అన్నారు. దీన్ని చక్కదిద్దటానికి ఇంఫాల్ లోయకూ, కొండ ప్రాంత జిల్లాలకూ మధ్య పటిష్ఠమైన వారధులు నిర్మించాల్సి ఉందన్న ఆయన అభిప్రాయం కూడా సబబైనదే. ఇది జరగాలంటే వైషమ్యాలను పెంచి పోషిస్తున్న వారిపట్ల కఠినంగా వ్యవహరించాలి. వదంతుల వ్యాప్తిని సహించకూడదు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వార్తలను ప్రచారంలో పెట్టడంతోనే సమస్య మొదలైందనీ, ప్రధాన స్రవంతి మీడియా 'మెయితీ మీడియా'గా మారి వీటిని పెంచిపోషిందనీ ఎడిటర్స్ గిల్డ్ నిజనిర్ధారణ కమిటీ గతంలో ఆరోపించింది. ఇందుకు నాటి మణిపూర్ ప్రభుత్వం ఆగ్రహించి కేసులు కూడా పెట్టింది. మణిపూర్ తూర్పు, దక్షిణ ప్రాంతాల్లో మయన్మార్‌తో 352 కిలోమీటర్ల సరిహద్దు ఉంది. నిరవధిక ఉద్రిక్త వాతావరణం ఎంతమాత్రమూ మంచిది కాదు. బీరేన్‌సింగ్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయటంతో సహా చాలా విషయాల్లో ఎంతో జాప్యం జరిగింది. ఇప్పటికైనా నిర్దిష్ట కాల వ్యవధిలో అమలయ్యేలా చర్యలుండాలి. అభివృద్ధి జరిగేలా, ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా, జన జీవనం మళ్లీ పట్టాలెక్కేలా చూడాలి. ఒక వర్గానికి కొమ్ము కాస్తున్నారన్న అపవాదు కలగని రీతిలో పాలనను చక్కదిద్దాలి.

# ఉడ్తా తెలంగాణ కారాదు..



ఒకటా రెండా! ఎన్నో కేసులు!! ఇంటర్, డిగ్రీ చదువుతున్న యువతీ యువకులే కాదు.. రాష్ట్రంలో బడి పిల్లలు సైతం గంజాయికి బానిసలవుతుండడం ఆందోళన కలిగిస్తోంది. రానురానూ తెలంగాణ రాష్ట్రం డ్రగ్స్ అడ్డాగా మారుతోంది. బడిపిల్లల నుండి వర్సిటీ స్టూడెంట్ల దాకా.. రోజు కూలీ నుంచి సాఫ్ట్వేర్ ఉద్యోగుల వరకు వైద్యులు, వ్యాపారవేత్తలతోపాటు సినీ ప్రముఖులు ఇలా వాళ్లు వీళ్లు అన్న తేడా లేకుండా ఎందరో ఈ మత్తు మహమ్మారికి బలైపోతున్నారు. నిన్నటికి నిన్న రాష్ట్ర రాజధాని నడిబోడ్డున ఓ పాఠశాలలోనే అల్ప్రాజోలం తయారు చేస్తున్న ముఠా ఉదంతం బయటపడింది. పోలీసులు ఎన్నో చర్యలు తీసుకుంటున్నామంటున్నా, ఎంత నిర్బంధం విధిస్తున్నా.. వాళ్ల ఎత్తులను చిత్తుచేస్తూ.. డ్రగ్ పెడ్లర్స్ మరింత రెచ్చిపోతున్నారు. తెలంగాణలో మత్తులో జోగుతున్న వారు 29 లక్షల మంది అని 'సామాజిక న్యాయం, సాధికారిత' పై ఏర్పాటైన పార్లమెంటరీ స్థాయీ సంఘం నివేదిక చెబుతోంది. అప్పుడెప్పుడో 2016లో పంజాబ్‌లో మాదకద్రవ్యాల వినియో గం పెరిగిపోతోందన్న కథాంశంతో వచ్చిన 'ఉడ్తా పంజాబ్' సినిమా నేటి మన రాష్ట్ర పరిస్థితికి అద్దం పడుతోందంటే అతిశయోక్తి కాదేమో! ఓల్డ్ బోయినపల్లిలోని మేధా హైస్కూల్‌లో విద్యార్థుల తరగతి గదుల పక్కనే.. ఎవరికీ అనుమానం రాకుండా ఈ డ్రగ్స్ తయారు చేస్తున్నట్టు ఈగల్ టీమ్ గుర్తించింది. అదే స్కూల్‌లో మత్తు మాత్రలు, ఇతర హానికారక రసాయనాలు దొరకడం విస్తుగోల్పుతోంది. విద్యాశాఖ ఆ పాఠశాల గుర్తింపును రద్దు చేసింది. మరి ఆ విద్యార్థుల పరిస్థితేంటి? ఇప్పటికే హైస్కూలులో చదువుకునే అన్నెం పున్నెం ఎరుగని అమాయక ఆడపిల్లలకు గంజాయి అలవాటు చేసి, తర్వాత వారిని డ్రగ్స్‌కు బానిసలుగా చేసి, వారితో సెక్స్ రాకెట్ నిర్వహిస్తున్న ఘోరాలు..దారుణాలు బయటపడుతుంటే తాజాగా ఏకంగా బడిలోనే డ్రగ్స్ తయారుచేస్తున్న ఘటన తల్లిదండ్రుల్లో భయందోళనలను రెట్టింపు చేస్తుంది. ఎవరిని నమ్మాలో? ఎవరిని నమ్మకూడదో తెలియని ఆయోమయ స్థితిలోకి నెట్టివేయబడుతున్నారు. మొన్నటికి మొన్న "కల్తీ కల్లు" ఘటన ఎందరో ప్రా ణాలు బలితీసుకుంది. ఆ కల్తీ కల్లులో వాడే " అల్ప్రాజోలం" అనే మత్తు ఈ బడిలోనే బయటపడింది. కల్తీకల్లు ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిగి ఉంటే ఆరోజే ఈ ఉదంతం బయటపడి ఉండేది. మరి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నియమించిన ఈగల్, నార్కొటిక్ సంస్థలు ఏంచేస్తున్నాయి. మధ్యతరగతి ప్రజానీకమే లక్ష్యంగా పోలీసుల కన్నుగప్పి, అంతరపంటగా గంజాయిని సాగు చేయడం, దాన్ని యువతరానికి అలవాటు చేసి, ఆ తర్వాత ఖరీదైన మత్తు మందులకు బానిసలను చేస్తున్నారు. పక్కాప్లాన్ ప్రకారం యువకులకు, చిన్నారులకు నిదానంగా ఈ మత్తుకు అలవాటు చేస్తున్నారు. ఆ ప్రణాళికలో భాగంగా.. తొలుత నిఘా తక్కువగా ఉండే ప్రాంతాల్లోని పాఠశాల విద్యార్థులకు గంజాయితో చేసిన చాక్లెట్లను, కాలేజీ, యూనివర్సిటీ విద్యార్థులకు.. సిగరెట్లను తక్కువ ధరకు అందుబాటులో ఉంచుతున్నారు. హైదరాబాద్ శివార్లలో ఏకంగా రసాయనాల తయారీ ముసుగులో మాదకద్రవ్యాల తయారీయే గుట్టుగా సాగిపోతోందన్నది వాస్తవం. కేంద్రంలో బీజేపీ పెద్దలు అధికారంలోకి వచ్చిన తర్వాత పోర్టులను, ఎయిర్ పోర్టులను ప్రయివేటుకు ధారాదత్తం చేశాక.. అందులో పనిచేసే అధికారులు వారి తొత్తులయ్యాక ఇలాంటి పరిస్థితులను అడ్డుకునేదెవరు? ఆదానీకి చెందిన ముంద్రాపోర్టులో రూ.3వేల కోట్ల డ్రగ్స్ పట్టుబడ్డ తీరే నిదర్శనం. విద్యావ్యవస్థలో లోపాలు, విద్యార్థులపై ఒత్తిడి, క్షీణిస్తున్న సామాజిక విలువల ఫలితంగానే భావితరం దారి తప్పుతున్నది. చెడు లక్షణాలేవి ఒక్కసారితో అబ్బవు. కుటుంబ సమస్యలు, విద్యా ఉద్యోగ సమస్యలు, పేదరికం పరిష్కరించుకోలేక వీటికి బానిసలవుతున్నారు. కేవలం సంఘటనలు జరిగినప్పుడే ప్రభుత్వాలు, అధికార యంత్రాంగం మేల్కొంటున్న తీరు సమాజానికి సిగ్గుచేటు. ముందస్తు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? యువతకు ఎదురౌతున్న సమస్యలను పరిష్కరించడంలో విఫలమవు తున్న ప్రభుత్వాలు వారు "మత్తు"లో తూలడమే మేలనుకుం టున్నాయా? దీనికి తోడు మతోన్మాదం, కులోన్మాదమూ మత్తును మరింత దట్టిస్తోంది. అప్రజాస్వామిక విధానాలను, వైఫల్యాలను ప్రశ్నించకుండా "మత్తు"లో జోకొడుతోంది. డ్రగ్స్‌ను అరికట్టే విషయంలో రాజకీయాలను, స్వప్రయోజనాలను పక్కనబెట్టి కార్యాచరణకు నడుం బిగించినప్పుడే ఫలితం సిద్ధిస్తుంది. తెలంగాణలో కొత్తగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం యాంటీ నార్కోటిక్స్ బ్యూరోను బలోపేతం చేసి, మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రం గా తీర్చిదిద్దే దిశగా చర్యలు చేపడతామనడం మంచిదే. కానీ, ఇవి కేవలం మాటలకే పరిమితమయితే మత్తులో చిత్తు అయిన 'యువత'తో రాష్ట్రం నిర్వీర్యమైపోయే ప్రమాదం పొంచి ఉంది తస్మాత్ జాగ్రత్త!

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499